
" వాస్తవాల నుండి సత్యాన్ని కనుగొనే పద్ధతి శాస్త్రీయమైనది. సత్యం ఒక్కటే వుంటుంది. ఎవరైనా దాన్ని తెలుసుకోవడం, వారు స్వయంగా గొప్పలు చెప్పుకోవడంపై కాక వారి వాస్తవిక ఆచరణపై మాత్రమే ఆధారపడి వుంటుంది. లక్షలాది ప్రజల విప్లవ కార్యాచరణే సత్యానికి కొలబద్ద " - మావో

# న్యూడెమోక్రసీ

బులెటిన్

2020 సెప్టెంబర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంపాదకుడు : వై.సాంబశివరావు



## సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకులు, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతాంగ ఉద్యమ నాయకులు

# కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు గారికి విప్లవ జోహార్లు!

సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకులు, రైతాంగ ఉద్యమ నాయకులు, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు గారు తేది.26-08-2020 మధ్యాహ్నం 12 గంటలకు కృష్ణా జిల్లా కోడూరు మండలంలోని దింటిమెరక గ్రామంలో అమరులయ్యారు. శ్రీనివాసరావుగారి వయస్సు 94 సంవత్సరాలు. కామ్రేడ్ శ్రీనివాసరావు గారికి సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ అరుణారుణ జోహార్లర్పిస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

కా॥ శ్రీనివాసరావు గారి స్వగ్రామం గుంటూరు జిల్లాలో తెనాలి తాలూకాలోని అనంతవరం. అక్కడే చల్లపల్లి వెంకటసుబ్బయ్య, చెంచమ్మ దంపతులకు ఆయన జన్మించారు. ఆయన తండ్రిగారు అభ్యుదయవాది, జాతీయవాది. జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ భావాల ప్రభావం చిన్ననాటి నుండి శ్రీనివాసరావుగారిపై వుండేది. 1937లో దివిసీమకి వీరి కుటుంబం వలస వచ్చింది. వీరి తండ్రి గారు దింటిమెరకలో కొంత భూమి కొనుగోలు చేసి వ్యవసాయం చేసి కుటుంబాన్ని పోషించేవారు.

దివిసీమలో కమ్యూనిస్టు ఉద్యమానికి 1934లో సనకా బుచ్చికోటయ్య, మోదుమూడి శ్రీహరి, గోగినేని తాతయ్యల నాయకత్వంలో పునాదులు పడ్డాయి. శ్రీనివాసరావుగారి అన్నయ్య కోటిసూర్యప్రకాశరావు ఈ ఉద్యమంలో చురుగ్గా వుండేవారు. ఆయనతోపాటు శ్రీనివాసరావుగారు కూడా పాల్గొనేవారు. చల్లపల్లి నారాయణరావు, జగన్నాధరావు తదితర అమరుల సాన్నిహిత్యము, ప్రేమలతో తన ఉద్యమ ప్రస్థానానికి మెరుగులు దిద్దుకున్నారు. 1944లో విజయవాడలో జరిగిన చారిత్రాత్మకమైన అఖిల భారత రైతుమహాసభలో పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీ నాయకత్వం శ్రీనివాసరావు గారికి పార్టీ సభ్యత్వం ఇచ్చింది. 1947 ఏప్రిల్‌లో రైతాంగం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అధిక శిస్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. దీనితో పోలీసులు గ్రామాల మీద దాడి చేసి అనేకమంది యువకుల్ని అరెస్టు చేసారు. అలా శ్రీనివాసరావుగారిని కూడా అరెస్టు చేసి ఆయనతోపాటు 11 మందిని రాయవెల్లూరు సెంట్రల్ జైలులో నిర్బంధంచారు. 1949 మే/జూన్ లో మరోసారి పోలీసులు అరెస్టు చేసి బళ్ళారి జైలుకి పంపారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట కాలంలో 1948-50 మధ్య సాగిన క్రూర నిర్బంధకాలంలో ఆయన రహస్యంగా 'స్థానిక దళాల్లో 'పార్టీ డైరెక్షన్‌లో చురుగ్గా పనిచేసారు. ఈ క్రమంలోనే అత్యంత కిరాతకుడైన పళణియప్పన్ నిర్బంధ శిబిరంలో డిటెన్యూగా వున్నారు. కా॥ చండ్ర రాజేశ్వరరావు లాంటి అగ్రనాయకుల నాయకత్వంలో సాగిన చల్లపల్లి జమిందార్ వ్యతిరేక పోరాటంలో చురుకైన పాత్ర నిర్వహించారు.

స్వాతంత్ర్యం పేరుతో 1947లో అధికార మార్పిడి జరిగిన తర్వాత 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో అత్యధికంగా కమ్యూనిస్టు అభ్యర్థులు గెలిపొందారు. ఈ విజయపరంపర ప్రభావం 1953లో జరిగిన పంచాయితీ ఎన్నికలపై పడింది. పార్టీ నిర్ణయం ప్రకారం శ్రీనివాసరావుగారు కోడూరు మేజర్ పంచాయితీకి పోటీ చేసి 330 ఓట్ల ఆధిక్యంతో గెలిపొందారు. పంచాయితీ అధ్యక్షులుగా అప్పటికే పాతకుపోయిన అధికారుల అవినీతిని అరికట్టి నిజాయతీ, క్రమశిక్షణలతో పదవిని ఉపయోగించి ప్రజా సంక్షేమం కోసం అనేక ప్రజోపయోగ పనులు చేసారు. తర్వాత కాలంలో కూడా మరో రెండుసార్లు (1959, 1964) పంచాయితీ అధ్యక్షుడుగా గెలిపొందారు. 1959లో జరిగిన మేజర్ పంచాయితీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ గూండాలు శ్రీనివాసరావుగారిని హత్యచేయడానికి పథకం వేసారు. ఆ సందర్భంగా శ్రీనివాసరావుగారితోసహా వారి సహచర కామ్రేడ్స్ 40 మంది మీద మూకుమ్మడిగా 400 మందితో కాంగ్రెస్‌వాళ్ళు దాడిచేసారు. ఈ దాడిని తమ కర్రసాముతో శ్రీనివాసరావుగారు, ఆయన సహచరులు చాలా వీరోచితంగా ఎదుర్కొని త్రిప్పికొట్టారు. 1961లో కూడా మరోసారి శ్రీనివాసరావుగారిపై హత్యయత్నం జరిగింది. దీన్ని కూడా పార్టీ అండదండలతో ఎదుర్కొన్నారు.

1959 జనవరి 13వ తేదీన శ్రీనివాసరావుగారి తండ్రిగారు

( తరువాయి 2వ పేజీలో )



(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్యంతో చనిపోయారు. తండ్రి వెంకట సుబ్బయ్యగారు నాటి కమ్యూనిస్టు కార్యకర్తలకి, పార్టీకి ఎన్నో విధాల సహాయ సహకారాలందించారు. వారి ఇంటిని ప్రేమాభిమానాలు పంచేదిగా ఆయన తీర్చిదిద్దారు. శ్రీనివాసరావుగారు కమ్యూనిస్టు రాజకీయాలని ఎంచుకున్నపుడు వారి తండ్రిగారు *"పార్టీలో చాలా కష్టాలుంటాయి. పోలీసులు కొడతారు. జైళ్ళలో పెడతారు. కావాలనుకుంటే కాల్చిపారేస్తారు. అన్నింటికి సిద్ధపడితేనే పార్టీలోకి వెళ్ళమని చిన్నతనంలోనే చెప్పారు. "* నాటి తండ్రిగారి మాటే శిరోధార్యంగా శ్రీనివాసరావుగారు చివరి వరకు కొనసాగారు. తండ్రి చనిపోయిన తర్వాత శ్రీనివాసరావుగారే వ్యవసాయం చూసుకుంటూ తండ్రి సాంప్రదాయాన్ని నిలబెడుతూ ఆ ప్రాంత కమ్యూనిస్టులకి ఒకే ముఖ్య కేంద్రంగా వారి ఇంటిని కొనసాగించారు. ఎన్నోసార్లు పార్టీ, ప్రజా సంఘాల సమావేశాలకి ఆ ఇల్లు, ఆ వూరు, అక్కడి ప్రజలు ఆతిథ్యమిచ్చారు.

తర్వాత కాలంలో కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటరీ పంథాని చేపట్టి వర్గసంకర రాజకీయాలకి పాల్పడినపుడు జరిగిన అంతరంగిక పోరాటంలో విప్లవ పంథాని నమ్మి పార్టీ చీలికతో 1964లో ఏర్పడిన సి.పి.ఐ (ఎం) వైపు వచ్చారు. 1964లో నాటి పార్టీ (మార్క్సిస్టు) తాలూకా కార్యదర్శిగా శ్రీనివాసరావుగారికి బాధ్యతలు అప్పగించింది. ఆ కాలంలోనే పంచాయితీ అధ్యక్షుడుగానూ, సమితి ఉపాధ్యక్షుడుగానూ గెలిపొందారు. భారత - చైనా సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో నాడు కమ్యూనిస్టుపార్టీలోని చైనా అనుకూల శక్తులనే పేరుతో అనేక మంది కమ్యూనిస్టు నాయకులను అరెస్టులు చేసారు. ఈ అరెస్టుల పర్వం కొనసాగి దివి తాలూకాలో గుంటూరు బాపనయ్య, శేషగిరిరావు, చంద్ర రామలింగయ్య తదితరులను కూడా అరెస్టులు చేసారు. శ్రీనివాసరావు గురించి అరెస్టు వారెంటుతో గాలింపు ముమ్మరం చేసారు. చివరికి 1965 సెప్టెంబర్ 23న నంగేగడ్డ అనే గ్రామంలో పోలీసులు అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. ఆ జైలులోనే సుందరయ్య, నాగిరెడ్డి, పుల్లారెడ్డిలతోపాటు అనేక మంది నాయకులు వుంచబడ్డారు. జైలులో సుందరయ్యగారి ఆరోగ్యం పాడవడంతో ప్రభుత్వ అంగీకారంతో మెరుగైన వైద్యం కోసం రష్యాకి పంపబడ్డారు. రష్యా నాయకత్వం తనతో చర్చించినట్లు సుందరయ్యగారు పొలిట్ బ్యూరోకి రాసిన లేఖ పార్టీ నిర్మాణంలో తీవ్ర అసంతృప్తిని, వ్యతిరేకతను కలిగించింది. రష్యా నుండి వచ్చిన తర్వాత సుందరయ్యగారి రాజకీయ వైఖరులలో మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం దీన్ని గుర్తించింది. 1966 ఏప్రిల్‌లో అరెస్టు చేసిన నాయకులందరిని శ్రీనివాసరావుగారితో సహా విడుదల చేసింది.

సిపిఎం నాయకత్వం కూడా విప్లవ పంథాని ప్రక్కనపెట్టి వర్గపోరాటాలకి తిలోదకాలు ఇచ్చిందిజ ఈ స్థితిలో పార్టీలో కామ్రేడ్స్ దేవులపల్లి వెంకటేశ్వరావు (డి.వి), తరిమెల నాగిరెడ్డి (టి.ఎన్), చంద్ర పుల్లారెడ్డి (సి.పి), కొల్లా వెంకయ్య తదితరుల నాయకత్వంలో సాగిన అంతర్గత పోరాటంలో శ్రీనివాసరావుగారు చురుగ్గా పాల్గొని వారి నాయకత్వంలో ఏర్పడిన విప్లవ కమ్యూనిస్టు పార్టీ వైపు నిలబడ్డారు. ఈ సందర్భంగా ఒక అంతరంగిక సమావేశం రహస్యంగా ఏర్పాటు చేసి పరిణామాలను చర్చించాలని తాలూకా నాయకత్వం నిర్ణయించింది. దీనికి శ్రీనివాసరావుగారు సనకా బుచ్చికోటయ్యతో కలిసి కృష్ణా నది కలిసే సాగర సంగమం దగ్గర ఒక ప్రదేశంలో సమావేశ ఏర్పాట్లు చేసారు. 50 మందికి పైగా హాజరయిన ఈ సమావేశంలో రాజకీయ, సైద్ధాంతిక సమస్యలపై చర్చించి విప్లవ శిబిరం వైపు తాము నిలబడాలని తీర్మానించుకున్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీ వసంత మేఘగర్జన ప్రభావం దేశవ్యాపితంగా విప్లవశక్తులపై ప్రగాఢంగా పడింది. ఆంధ్రలో విప్లవకారుల సమీకరణ వేగం పుంజుకుంది. కామ్రేడ్స్ టి.ఎన్, డి.వి, సి.పిల నాయకత్వంలో ఆంధ్రాలోని విప్లవకారులు కృష్ణా జిల్లా తిరువూరు తాలూకా ' అట్లప్రగడ ' లో సమావేశమయ్యారు. 1969 ఏప్రిల్ 10, 11, 12 తేదీలలో జరిగిన ఈ రహస్య సమావేశానికి శ్రీనివాసరావుగారితో సహా 44 మంది హాజరయ్యారు. ఈ సమావేశం ప్రధానంగా భారత విప్లవ పంథా గురించి లోతుగా చర్చించింది. ఆంధ్ర విప్లవకారుల సమన్వయ కమిటీకి అప్పటి వరకూ నాగిరెడ్డి కన్వీనర్‌గా వున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఏర్పడి డి.విగారు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పార్టీ నిర్ణయంలో భాగంగా టి.ఎన్‌గారు తన అసెంబ్లీ సభ్యత్వానికి 1969 మార్చి 31 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాజీనామా చేసి చారిత్రాత్మమైన రాజకీయ ప్రసంగం చేసారు. శ్రీనివాసరావుగారు కూడా పార్టీ నిర్ణయాన్ని పాటించి కోడూరు పంచాయితీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసారు.

అట్లప్రగడలో జరిగిన ' పోరాట ఉద్యమానికి పునాదులు వేయండి! ' అనే డాక్యుమెంటును ఆమోదించారు. దీని ఆచరణలో పెట్టడానికి ఒక్కో పోరాట ప్రాంతానికి ఒక్కో బృందం వెళ్ళి రావాలని పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంలో భాగంగా శ్రీనివాసరావుగారు, ఆయనతోపాటు మరికొంతమంది కామ్రేడ్స్ ఖమ్మం జిల్లా పగిడేరు ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ కామ్రేడ్స్ పుల్లారెడ్డి, రామనర్సయ్య, ఆదినారాయణస్వామిలతో కలిసి ఏజెన్సీలో పర్యటించారు.

తర్వాత శ్రీనివాసరావుగారు నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాల ప్రభావంతో కృష్ణా జిల్లాలో ముఖ్యంగా దివిసీమలో దివిసీమ ప్రాంతంలో ఎన్నో రైతాంగ, ప్రజా ఉద్యమాలకి నాయకత్వం వహించారు. నిరంతరం అనేక సమస్యలపై ప్రజలని కదిలిస్తూ ఆ ప్రాంత ప్రజల ప్రేమాభిమానాలను పొందారు. గ్రామాలని, ప్రజలని అంటిపెట్టుకొని వారి యోగక్షేమాల గురించి నిత్యం పరితపించేవారు. అత్యంత క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ నిర్ణయాలని అమలు చేసేవారు. శ్రీనివాసరావుగారు ప్రజలపై, వారి పోరాటాలపై దాడులు సాగించే భూస్వామ్యశక్తులను, గుండాలను ప్రజాబలంతో ఎదుర్కొని తగిన బుద్ధిచెప్పేవారు.

విప్లవకారులలో విప్లవ పంథాపై వచ్చిన విభేదాలలో తాను వర్గశత్రు నిర్మూలనా పంథాని తిరస్కరించి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాని నమ్మి కా॥ డి.వి, టి.ఎన్‌ల ముఖ్య అనుచరులలో ఒకరిగా విప్లవోద్యమ నిర్మాణానికి కృషిచేసారు. 1969 డిసెంబర్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం కోసం మద్రాసు వెళ్ళిన నాయకులని సమావేశపు ఇంటిపై దాడి చేసి మద్రాసు పోలీసులు అరెస్టు చేసారు. దీనికి అప్పటికే పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారిన చాగంటి శంకరరావు కారణం. అరెస్టయిన నాయకులతోపాటు శ్రీనివాసరావుగారు కూడా వున్నారు. నాడు రాష్ట్ర కమిటీలో శ్రీనివాసరావుగారు లేనప్పటికే ముఖ్యమైన ఎజెండాలు వుండటం వల్ల ఆయనని సమావేశానికి ఆహ్వానితుడిగా పిలిచారు. మద్రాసులో అరెస్టు అయినవారితో అట్లప్రగడ సమావేశపు మినిట్స్ ఆధారంగా దానికి హాజరయిన 44 మందిని, మరికొంత మందిని కలిపి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కుట్రకేసు పెట్టింది. ఇదే నాగిరెడ్డి కుట్రకేసుగా ప్రసిద్ధిగాంచింది. ఈ కేసు విచారణ సందర్భంగా పార్టీ తరపున పార్టీ పంథా, కార్యక్రమాలను వివరిస్తూ ఒక డాక్యుమెంటుని కోర్టులో చదివారు. ఈ డాక్యుమెంట్‌పై సంతకాలు చేసిన ఏడుగురిలో శ్రీనివాసరావుగారు ఒకరు.

పార్వతీపురం కుట్రకేసులో మొత్తం 148 మందిని ముద్దాయిలుగా పేర్కొంటూ ప్రభుత్వం కుట్రకేసు పెట్టింది. ఈ కుట్రకేసులో ముద్దాయిలు కొంతమంది ఎన్‌కౌంటర్లలోనూ, పోలీసుల చిత్రహింసలకి చనిపోగా, మిగిలిన ముద్దాయిల లీగల్ డిఫెన్సు కోసం పార్టీ ప్రయత్నాలు చేసింది. ఈ కుట్రకేసులో కొంతమంది ముద్దాయిలు చారు పంథాని అనుసరించేవారు డిఫెన్సు చేసుకోవడానికి నిరాకరించి కోర్టుల బహిష్కరణ వైఖరిని తీసుకున్నారు. హైద్రాబాద్ కుట్ర కేసులో ముద్దాయిలుగా బెయిల్‌పై వున్న కామ్రేడ్స్ డి.వి, టి.ఎన్‌లతోపాటు శ్రీనివాసరావుగారు కూడా కోర్టు అనుమతి తీసుకొని వారి వెంట పార్వతీపురం కుట్రకేసు ముద్దాయిలను కలవడానికి వెళ్ళారు. నాగిరెడ్డిగారి కృషి ఫలితంగా చారు అనుచరులు డిఫెన్సు

(మిగతాది 3వ పేజీలో )

( రెండవ పేజీ తరువాయి)

పెట్టుకోవడానికి అంగీకరించారు. వెంటనే నాగిరెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక డిఫెన్సు కమిటీ ఏర్పడింది. ఈ డిఫెన్సు కమిటీకి నిధుల సమీకరణకు శ్రీనివాసరావుగారు కీలక కృషిచేసారు. నాగిరెడ్డిగారిని వెంటబెట్టుకొని కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే రూ.96 వేలు విరాళాల రూపంలో సేకరించారు.

కామ్రేడ్స్ డి.వి, టి.ఎన్‌ల నాయకత్వంలో ఏర్పడిన యు.సి.సి.ఆర్.ఐ (ఎం.ఎల్) పార్టీలో వుంటూ చురుకైన పాత్ర నిర్వహించారు. ఈ పార్టీఆలిండియా కాన్ఫరెన్సు నిర్వహించాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించి, సమావేశ స్థలం ఎంపిక, నిర్వహణ బాధ్యతలను శ్రీనివాసరావుగారికి అప్పగించారు. దీనికోసం శ్రీనివాసరావుగారి రెండో చెల్లెలు వాళ్ళు వుంటున్న కాటూరులో స్థలం చూసారు. ఏ ఆటంకాలూ లేకుండా కాన్ఫరెన్సు దిగ్విజయంగా ముగిసింది. యు.సి.సి.ఆర్.ఐ (ఎం.ఎల్) ఆవిర్భావించిన అనతి కాలంలోనే దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించింది. దీనితో పార్టీ నాయకత్వం, కేడర్‌తో సహా శ్రీనివాసరావుగారు కూడా రహస్య జీవితంలోకి వెళ్ళిపోయారు.

1977లో వచ్చిన దివిసీమ ఉప్పెనలో స్వయంగా తాను సహాయ చర్యలలో పాల్గొనడమేగాక, పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులను కదిలించి ప్రజలకి పెద్దఎత్తున అండగా నిలబడ్డారు. ప్రభుత్వం సహాయ కార్యక్రమాలను మొక్కుబడిగా సాగించింది. అవి కూడా 15 రోజుల తర్వాత విరమించింది. దీనితో రహస్యంలో వున్న శ్రీనివాసరావుగారి మార్గదర్శకంలో ఆ ప్రాంత పార్టీ కామ్రేడ్స్ ముఖ్యంగా కోనేరు రాజగోపాలరావు, జనార్ధన్, పీతా శివన్నాధం, కొక్కిలగడ్డ శివయ్య తదితరుల నాయకత్వంలో ప్రజలు ఆందోళన సాగించారు. నాలుగు రోజులపాటు బంద్ జరిగింది. చివరకి నాయకులతో కలెక్టర్ చర్చలు జరిపి సహాయాన్ని పొడిగించడానికి అంగీకరించాడు. శ్రీనివాసరావుగారు పార్టీ సానుభూతిపరులైన డాక్టర్లను సమీకరించి ప్రజలకి వైద్య సహాయం అందేలా చేసారు. ఉప్పెన సందర్భంలో శ్రీనివాసరావుగారు చేసిన కృషి, సేవ అద్వితీయం.

1976లో నాగిరెడ్డిగారు చనిపోయిన కొద్దిరోజుల్లోనే కేంద్రస్థాయిలో పార్టీలో చీలిక వచ్చింది. ఆ తర్వాత కొన్ని విలీనాలు, కొన్ని చీలికలుగా పార్టీ ప్రయాణం నడిచింది. 1980 ప్రాంతంలో పార్టీలో వచ్చిన రాజకీయ, సైద్ధాంతిక విభేదాల వల్ల చీలిక ఏర్పడింది. ఈ సందర్భంగా ఏర్పడిన యు.సి.సి.ఆర్.ఐ (ఎం.ఎల్-టి.ఎన్) పార్టీ వైపు శ్రీనివాసరావుగారు నిలబడి రాష్ట్ర కమిటీ సభ్యులుగా వుంటూ పార్టీ నాయకత్వంలో నిర్మించబడ్డ అనేక పోరాటాలకి అండగా నిలబడ్డారు. అనేక సభలలో ప్రజల సమస్యలపై గొంతెత్తి నినదించారు. స్వయంగా ప్రజలని కలిసి మద్దతునందించేవారు. పలుమార్లు ప్రజా శత్రువులని ఎదుర్కోడానికి పార్టీ కేడర్‌కి, ప్రజలలో మిలిటెంట్లకి మిలటరీ శిక్షణ కూడా ఇచ్చేవారు. విప్లవోద్యమ నిర్మాణంలో భాగంగా ఆయన తన విప్లవ జీవితంలో సుదీర్ఘకాలం రహస్య జీవితంలో వున్నారు. అజ్ఞాతంలో వున్న శ్రీనివాసరావుని నిర్బంధించడానికి ప్రభుత్వం ఎన్నోసార్లు దాడులు చేసింది. భారీ స్థాయిలో పోలీసులు జిల్లా స్థాయి అధికారులతో కలిసి వారిని ఊరుని, ఇంటిని చుట్టుముట్టిన సంఘటనలు అనేకం సంభవించాయి. కానీ ఆయన పోలీసులకి దొరక్కుండా చాకచక్యంగా తప్పించుకునేవారు. చివరికి జనశక్తి పార్టీలో వున్నప్పుడు 2002 డిసెంబర్ 21న శ్రీనివాసరావుగారు కారులో హైద్రాబాద్ వెళ్ళుతున్నప్పుడు పథకం ప్రకారం కంకిపాడు వద్ద పోలీసులు ఆపి అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళారు. స్టేషన్‌కి జిల్లా ఎస్.పి వచ్చి విప్లవ రాజకీయాల నుండి విరమించుకుంటున్నట్లు ప్రకటన ఇస్తే విడిచిపెడతానని లేకపోతే ఎన్‌కౌంటర్‌లో కాల్చివేస్తానని బెదిరించాడు. కానీ శ్రీనివాసరావు లొంగలేదు. ఆ సందర్భంగా తన తండ్రి తాను రాజకీయ నిర్ణయం తీసుకున్నప్పుడు చెప్పిన మాటలు గుర్తుచేసుకున్నారు. తర్వాత రాత్రి నుండి తెల్లారే వరకు వేనులో శ్రీనివాసరావుని తీసుకొని అనేకచోట్లకి త్రిప్పారు. భయపెట్టాలని చూసారు. ఎంతకీ లొంగకపోవడంతో పోలీసులు శ్రీనివాసరావుగారిని కోడూరులో జరిగిన బడే అర్జునరావు హత్యకేసులో ఇరికించి రాజమండ్రి సెంట్రల్ జైలుకి పంపారు. ఈ ఘటనతో శ్రీనివాసరావుగారి అజ్ఞాత జీవితానికి తెరపడింది.

కా॥ శ్రీనివాసరావుగారు విప్లవకారుల ఐక్యత కోసం ఎంతో పరితపించేవారు. పార్టీల చీలికలు వారిని చాలా బాధించేవి. 1992లో 7 విప్లవ పార్టీల ఐక్యతతో ఏర్పడిన సి.పి.ఐ (ఎం.ఎల్) జనశక్తి పార్టీ పట్ల ఆయన ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ 1995లో జనశక్తిలో వచ్చిన చీలికని చూసి చాలా మనస్తాపానికి గురయ్యారు. చీలికలో ఆయన రాజన్న నాయకత్వంలోని జనశక్తి పార్టీని అనుసరించారు. తర్వాత కాలంలో ఆ పార్టీలో కూడా రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు తలెత్తి పార్టీ పలు చీలికలకి గురైంది. ఆ తర్వాత శ్రీనివాసరావు జనశక్తి పార్టీలో ఇమడలేక బయటకి వచ్చి కొంతకాలం తన అనుచరులతో నిర్మాణం ఏర్పాటు చేసి దివిసీమలో అనేక సమస్యలపై కార్యక్రమాలు పోరాటాలు నిర్వహించారు. వయస్సురీత్యా ఏర్పడిన అనారోగ్యం ఆయన్ని నిత్యం వెంటాడుతుండేది. రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్.ఆర్.శంకరన్ లాంటి ప్రజాస్వామికవాదుల చొరవతో ప్రభుత్వానికి, నక్సలైట్లకి మధ్య 2004 అక్టోబర్‌లో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో పీపుల్స్‌వార్, జనశక్తి పార్టీలు పాల్గొన్నాయి. చర్చలలో పాల్గోవడానికి నక్సలైట్ నాయకులను బయటకు తీసుకువచ్చే బాధ్యతను రెండు పార్టీలూ శ్రీనివాసరావుగారికి అప్పగించాయి. శ్రీనివాసరావుగారు నల్లమల ఫారెస్టు ప్రాంతానికి వెళ్ళి శాఖమూరి అప్పారావు తదితర చర్చల ప్రతినిధులను తీసుకొని హైద్రాబాద్ చేరారు. కానీ జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం నక్సలైట్లను పూర్తిగా అణచివేయాలనే దుర్మార్గమైన కుట్రతో ఈ చర్చల ప్రహసనాన్ని నిర్వహించింది గానీ దానికి ఏ మాత్రం చర్చలు సఫలం కావాలనే చిత్తశుద్ధి లేదని తేటతెల్లమయింది.

కా॥ శ్రీనివాసరావుగారు, ఆయన అనుచరులు తే.30-09-2017న మా పార్టీలో విలీనమవుతామని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఏ.పి రాష్ట్ర కమిటీకి లేఖ రాసారు. వారి లేఖపై 2017 డిసెంబర్ 20, 21 తేదీలలో పార్టీ ప్రత్యేక రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిపి చర్చించింది. 2017 డిసెంబర్ 27, 28 తేదీలలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో విలీనాన్ని ఆమోదిస్తూ మరియు కా॥ చల్లపల్లి శ్రీనివాసరావుగారిని రాష్ట్ర కమిటీ సభ్యునిగా తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయంలో భాగంగా 2017 డిసెంబర్‌లో కా॥ చల్లపల్లి శ్రీనివాసరావుగారు మరియు వారి కార్యకర్తలు, అనుచరులు మొత్తంగా సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీలో విలీనమయ్యారు. ఆనాటి నుండి శ్రీనివాసరావుగారు మా రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీ దివిసీమ డివిజనల్ కమిటీ ఏర్పడి కార్యకలాపాలు సాగుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన అనారోగ్యంతో ఇంటివద్దనే వుంటూ వైద్యం తీసుకుంటున్నారు.

కా॥ శ్రీనివాసరావుగారి జీవిత సహచరి వసుమతిదేవిగారు తే.27-08-2015న మృతి చెందారు. సరిగ్గా ఈ ఆగస్టు 27కి ఐదేళ్ళు నిండాయి. సరిగ్గా ఐదవ వర్ధంతి రోజునే చల్లపల్లి శ్రీనివాసరావుగారి అంతిమయాత్రను నిర్వహించడం కాకతాళీయ సంఘటనే కావచ్చు కానీ ఆ విప్లవ దంపతుల అన్యోన్యతకు ఇది ఒక ప్రతీక (సింబాలిక్)గా నిలుస్తుంది. కా॥ వసుమతిగారి గురించి శ్రీనివాసరావుగారి మాటల్లోనే చెప్పాలంటే "*పార్టీ కార్యకర్తల పట్ల ఎంతో వాత్సల్యంతో వ్యవహరించేది. ఏ సమయంలో నయినా, ఎంతమంది వచ్చినా విసుగు, విరామం లేకుండా వండి పెట్టేది. కార్యకర్తల కష్టసుఖాలను ఓపికగా వినటమేగాదు, శ్రద్ధగా పట్టించుకుంటుంది. రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి లేకపోయినప్పటికీ ఇంటికి వచ్చిన అతిధుల పట్ల మర్యాదగా వ్యవహరించడమన్నది ఆమె సంస్కారం. మా ఇంట్లో అంతకు ముందు మా అమ్మగారు నిర్వర్తించిన పాత్రను అనంతర కాలంలో వసుమతి పోషించింది.* "

( మిగతాది 4వ పేజీలో )

# సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకులు, సి. పి. ఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు
# కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు గారికి విప్లవ జోహార్లు!

కా॥ చల్లపల్లి శ్రీనివాసరావు గారు 94 సంవత్సరాల వయస్సులో అమరులయ్యారు. 60 సం॥లకు పైగా విప్లవోద్యమంలో అవిశ్రాంతంగా పనిచేసారు. మరణం అనివార్యమైనప్పటికీ, ఆయన లేకపోవడం సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీకీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా కృష్ణా జిల్లా దివిసీమ ప్రజలకు తీరని లోటుగా భావిస్తున్నాం. జీవితాంతం విప్లవోద్యమ సహచరిణిగా జీవించిన కా॥ వసుమతి గారి మరణం ఆయనలో కొంత ఒంటరితనాన్ని మిగిల్చినప్పటికీ, ఆయన నిరంతరం ప్రజలను ప్రేమిస్తూ వారి కొరకే ఆఖరి శ్వాస వరకు విప్లవాశయాలతో జీవించారు. వారికి మా సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, తెలంగాణా రాష్ట్ర కమిటీ ఈ సందేశం ద్వారా విప్లవ జోహార్లర్పిస్తూ, వారి కుటుంబానికి, ఉద్యమ సహచరులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

కామ్రేడ్ శ్రీనివాసరావు గారు ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమానికి వారసులుగా రివిజనిజం, నయా రివిజనిజాలతో పోరాడి కామ్రేడ్స్ తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డిలను అనుసరించారు. రాజకీయాలకు చంద్ర రాజేశ్వరరావు గారి అనుచరుడుగా పరిచమయినా అక్కడే ఆగిపోలేదు. తెలంగాణా సాయుధ పోరాటస్పూర్తితో నడిపిన చల్లపల్లి జమిందారీ వ్యతిరేక పోరాటం, రైతాంగ సమస్యలపై, పేదల సమస్యలపై సాగించిన అనేక ఉద్యమాలు, పోరాటాలు ఆయనని విప్లవోద్యమ చరిత్రలో ప్రముఖ స్థానంలో నిలబెట్టాయి. దివిసీమ ఉప్పెనలో వేలాది మంది మృతి చెందిన సందర్భంలో ఆయన ప్రదర్శించిన గొప్ప మానవతా దృక్పధం చిరస్మరణీయమైనది. పేదలను, పల్లెకారులను కాపాడి వారిని గుండెల్లో పెట్టుకొన్నారు.

నక్సల్బరీ గర్జనతో ఆంధ్ర విప్లవకారులు నయా రివిజనిజంతో చేసిన పోరాటంలో కా॥ శ్రీనివాసరావు గారు ముందు భాగాన నిలబడ్డారు. " పోరాటానికి పునాదులు వేయండి! " అనే డాక్యుమెంటు అమలుకు గోదావరిలోయకు వెళ్ళిన కామ్రేడ్స్‌లో ఆయన ఒకరు. కుటుంబంపై వున్న జాతీయ ఉద్యమ ప్రభావం, తెలంగాణా సాయుధపోరాటం, చల్లపల్లి జమిందారీ వ్యతిరేక పోరాటాల ప్రభావాలు ఆయనను ముందుకు నడిపించాయి.

విప్లవోద్యమ ప్రయాణంలో చీలికలతో మనోవేదన చెందిన కా॥ శ్రీనివాసరావుగారు 3 విప్లవ సంస్థల ఐక్యతను మనసారా కోరుకున్నారు. తరువాత 7 సంస్థల ఐక్యత ఏర్పడినందుకు ఆయనలో ఉత్సాహం అత్యంత ఉరకలు వేసింది. కానీ తర్వాత సంభవించిన చీలికలు ఆయనలో మరల మనోవేదనను కలిగించాయి. తాత్కాలికంగా కొంతకాలం మనో సంఘర్షణకు గురైనా, తర్వాత వారి సహచరులతో ప్రతిఘటనాపోరాట అవగాహన కలిగిన సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీలో చేరారు.

విప్లవోద్యమ ఐక్యతను ఎల్లప్పుడూ కోరుకున్న కామ్రేడ్ - శ్రీనివాసరావుగారు. ఆయన భౌతికంగా 9 పదులు దాటినా, ఆలోచనల పరంగా 20 సం॥ల యువకుడుగా వుండేవారు. విప్లవ కారుల ఐక్యతకు నిజమైన కృషి సాగించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అవుతుంది. ఆ కర్తవ్య నిర్వహణకు బాధ్యతతో ముందుకు వెళదాం. కా॥ శ్రీనివాసరావుగారికి విప్లవ నివాళులర్పిస్తూ, సంతాపం తెలుపుతున్నాం.

***విప్లవాభివందనాలతో,***

**తెలంగాణా రాష్ట్ర కమిటీ, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

( 3వ పేజీ తరువాయి)

*" ఏ దేశ విప్లవ విజయానికైనా ముఖ్యమైన అంశాలు మూడు. విప్లవ రాజకీయాల్లో పనిచేసే వారందరికీ తెలిసిన వాస్తవం ఇది. బలమైన విప్లవ పార్టీ, ఐక్య సంఘటన, విప్లవ సైన్యం. ఈ అంశాలలో భారత కమ్యూనిస్టు విప్లవకారులలు సాధించిన జయాపజయాలను కూడా లోతుగా అధ్యయనం చేయాలి "* అని శ్రీనివాసరావుగారు భావించేవారు.

చివరగా ఆయన రాజకీయ జీవిత ప్రస్థానం గురించి ఆయన చెప్పిన మాటల్లోనే చెప్పుకుంటే ..., *" కొన్ని దశాబ్దాలు నా కళ్ళముందే కరిగిపోయాయి. కనీసం ఒక అర్ధశతాబ్దాన్ని అతి సమీపంగా పరిశీలించే అవకాశం నాకు లభించింది. ప్రజా రాజకీయాలే ఎంతో అమూల్యమయిన ఈ అవకాశాన్ని నాకు ప్రసాదించాయి. ప్రజలే నిజమయిన చరిత్ర నిర్మాతలనే వాస్తవాన్ని నేను అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. నిరంతరం ప్రజల మధ్య జీవిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే జీవిత పరమావధి అని భావించాను. అందుకోసమే నా జీవితాన్ని వెచ్చించాను. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకించి నేనేదో సాధించానని కాదు. విప్లవోద్యమంలో సుదీర్ఘ కాలం పాటు కొనసాగినందుకు నాకు చాలా సంతృప్తిగా వుంది. అంతే కాదు, విప్లవోద్యమం కోసం తమ జీవితాలను ధారబోసిన మహనీయులకు అత్యంత సన్నిహితంగా వుండే అవకాశం కల్పించిన విప్లవోద్యమానికి నేను ఎంతో రుణపడి వున్నాను. "*

94 ఏళ్ళ వయస్సులో ఆయన సుధీర్ఘ కాలం కమ్యూనిస్టు విప్లవకారుడుగా అనేక ఆటుపోటులు ఎదుర్కొన్నారు. చనిపోయేవరకు నమ్మిన సిద్ధాంతం, లక్ష్యం కోసం ఆయన నిరంతరం శ్రమించారు. నిరంతరం పీడిత ప్రజల పక్షాన నిలబడి దేశంలో సమసమాజ స్థాపనకు జరుగుతున్న విప్లవోద్యమ కృషిలో తన శేష జీవితాన్ని అంకితం చేసారు.

***కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు గారికి విప్లవ జోహార్లు!***

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ**

28వ పేజీ తరువాయి

ప్రజలపై ఆర్ధిక ఉగ్రదాడులకు కేంద్రం పాల్పడుతున్నది. హిందుత్వం పేరుతో సాధారణ హిందువులను రెచ్చగొట్టి అధికారాన్ని నిలుపుకుంటూ అదే హిందువులపై పెట్రో, డీజిల్ ధరల భారాన్ని వేస్తున్నది. ఇతర వర్గాల ప్రజలతో పాటు హిందూ వర్గాల ప్రజలకు కూడా కరోనా సహాయం అందించలేదు. కరోనా కారణంగా దేశంలో కొత్తగా నిరుద్యోగ సైన్యంలో చేరిన 12.5 కోట్ల మందిలో ఇతర మతాల వారితోపాటు 80 శాతం మంది హిందువులేనన్న సంగతి గుర్తించుకోవాలి. హిందు జపం చేసే పాలకులు మతాలకు అతీతంగా కార్పొరేట్ వర్గాలకు సేవ చేస్తున్నారు. దేశ సంపదను, ప్రజల కష్టాన్ని వారికి దోచిపెడుతున్నారు. 20 లక్షల కోట్ల ప్యాకేజిలో 90 శాతం కార్పొరేట్ల బొక్కసాలకే వెళ్ళాయి.

కరోనా కారణంగా బయటపడ్డ వలస కార్మికుల బాధలు, ఉపాధికి భద్రతలేని వారి బ్రతుకులను బాగు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాలు ఏ చర్యలు తీసుకోలేదు. ఇంకా ప్రక్క జి.డి.పి దారుణంగా పడిపోయింది. చిన్న, సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డున పడ్డారు. వీరందరికి ఉపాధి కల్పించాలంటే ఒకటే శాస్త్రీయ మార్గం అదే 6 గంటలు పనిదినం. పరిశ్రమలలో 4 షిఫ్టుల విధానం. కాని ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా 12 గంటల పనిదినాన్ని ముందుకు తెస్తున్నది. కార్పొరేట్ కంపెనీలను, పారిశ్రామికాధిపతులను రక్షించడమే మా ధ్యేయం అంటున్నది. ఇది రక్షించడం కాదు. కార్మికుల రక్తమాంసాలను భక్షించేందుకు వారికి బలివ్వడమే.

కరోనా మన నెత్తిపై కరాళనృత్యం చేస్తున్నది. ఆ భాధను తొలగించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోడదెబ్బ, చెంప దెబ్బలా చెరో వైపు మనల్ని వాయిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ఈ ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలను ఓడించడానికి కార్మికవర్గం, రైతాంగం, ఇతర పీడిత వర్గాలు ఐక్యంగా సమరశీల పోరాటాలు సాగించడమే కర్తవ్యం కావాలి.

కె.పోలారి, ఇఫ్టూ

# విప్లవమే ఆశయంగా ఆచరించి, జీవించిన పెద్దాయనకు జోహార్లు!

– జె.వి. చలపతిరావు, కార్యదర్శివర్గ సభ్యులు
తెలంగాణా రాష్ట్ర కమిటీ, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావుగారు ఇకలేరు. వారి సంస్మరణ సభ సెప్టెంబర్ 6న జరుగుతోంది. పార్టీ నాయకత్వం సంస్మరణ సభకు హాజరుకమ్మని కోరినా, నేడున్న కోవిడ్ పరిస్థితులలో హాజరు కాలేకపోతున్నందుకు చాలా బాధగా వుంది. ఆయనను నేను మొదటిసారి 1992లో చూసాను. జనశక్తి ఐక్యతాక్రమంలో ఐక్యతా సదస్సులో, అనేక సమావేశాల్లో కలిసిన సందర్భాలున్నాయి. 1993, 1994, 1995 సంవత్సరాలలో అతి దగ్గరగా కలిసిన సందర్భాలున్నాయి. ఆనాడు మా జనశక్తి పార్టీకానీ, ఇతర వేదికల సమావేశాలన్నీ కృష్ణా జిల్లా కేంద్రంగా ఎక్కువగా సాగాయి. కానీ మా ఐక్యత మున్నాళ్ళ ముచ్చటైంది. ఆ ముచ్చట్లలో అనేక విషయాలున్నాయి. ముఖ్యంగా సాయుధ పోరాటపంథా, కులము, మహిళ, గిరిజన, జాతి, మతం విషయాలలో పెద్ద చర్చ సాగింది. విషయాలు గొప్పవి. కీలకమైనవి. చరిత్రను మార్చేవి. కానీ బాధ్యతలలో వున్నవారిలో చాదాస్తాలు, పిల్లచేష్టలు, పంతాలు, పట్టింపులు ఎక్కువగా పొడసూపాయి. వాటితో మాలాంటి వాళ్ళము ఇబ్బంది పడ్డాము. సంతోషపడిన కాలం, వేదనకు గురైన కాలం రెండిటినీ ఎదుర్కొన్నాం. ఆ సందర్భంలో వేరు వేరు మార్గాలను ఎంచుకోవాల్సి వచ్చింది.

చంద్ర రాజేశ్వరరావును రాజకీయ గురువుగా భావించినను, తర్వాత కాలంలో గుతపల సంఘంలో సంపాదించిన మిలిటెన్సీ, అనుభవం కా॥ చల్లపల్లి శ్రీనివాసరావుగారిని రివిజనిజాన్ని, నయా రివిజనిజాన్ని వ్యతిరేకించేటట్లు చేసాయి. తెలంగాణా సాయుధ పోరాటం, చల్లపల్లి జమిందార్ల వ్యతిరేక పోరాట స్ఫూర్తి, నక్జల్బరీ మేఘగర్జన రణధ్వనులు పోరాటరంగంలోకి దుమికేటట్లు చేసాయి. కామ్రేడ్స్ డి.వి, టి.ఎన్, సి.పిలను అనుసరించేటట్లు చేసాయి. ఆయన విశాలమైన ప్రజా సంబంధాలున్న నాయకుడు. ఎక్కడికి వెళ్ళినా, ఏ వూరు వెళ్ళినా, దివిసీమ అంతటా గుర్తింపు చూస్తే ఎవరికైనా ఇంత గుర్తింపా అనే ఆలోచన కలుగుతుంది. కొత్తవారు ఎవరైనా అనుభుతి చెందాల్సిందే. ఆయన కుటుంబం, ప్రజలు అనే విషయాలను ఎప్పుడూ వేరుగా చూడలేదు. ఆ ప్రాంత పేద ప్రజల సమస్యల తరువాతనే తన కుటుంబం గురించి ఆలోచించేవారు. పైవర్గాల సామాజిక పునాదిగా వున్న దోపిడీదారులను చూసినప్పుడు వర్గకసిని ప్రదర్శించడంలో ముందుండేవారు.

న్యూడెమోక్రసీ పార్టీలో చేరడానికి ముందు నాతో కలిసి ఆయన భావాలను ఎక్జేంజ్ చేసుకొని పార్టీలోకి రావడానికి ప్రయత్నం చేసారు. ఆయన తదనంతరం ఆ ఏరియాలో కమ్యూనిస్టు సిద్దాంత రాజకీయ ఆలోచనలను ముందుకు తీసుకుపోయే నూతన తరం గురించి ఆలోచించేవారు. వృద్ధాప్యం, వయోభారంలో కూడా కొత్తవారి అన్వేషణ నిత్యకృత్యమై పనిచేసారు. ఆయన మరణం విప్లవోద్యమానికి తీరని లోటు. మంచి సీనియర్ సహచరుడు, స్నేహశీలి, ఆలోచనలలో నిత్యయవ్వనుడు అయిన శ్రీనివాసరావుగారు ఇకలేరని బాధపడుతూ, వారి ఆశయాన్ని సాధించేందుకు ముందుకు వెళతామని ప్రతినబూనుతున్నాను. కామ్రేడ్స్‌కి లాల్ సలాం! సెలవ్!

**తే. 06-09-2020, హైద్రాబాద్**

## కామ్రేడ్ ముక్తార్ పాషాకు విప్లవ జోహార్లు!



సి.పి.ఐ (ఎంఎల్) రైజింగ్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు షేక్ ముక్తార్ పాషా (58) గుంటూరులో కరోనాకు చికిత్స పొందుతూ తే.24-9-2020న రాత్రి 9 గం.లకు మృతి చెందారు. ఆయన మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

తెలంగాణాలోని కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన ముక్తార్ పాషా 1982-84లో ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్లో చదివారు. ఆ సమయంలో పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం పట్ల ఆకర్షితుడై ఆ సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. చదువుకు స్వస్తి చెప్పి సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పూర్తికాలం కార్యకర్తగా మారారు. తర్వాత కార్మికరంగం బాధ్యతలు చేపట్టి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడు. ఏరియాలోని టైల్స్ కార్మికులు, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఇతర ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఈక్రమంలోనే అనేక నిర్భంధాలను ఎదుర్కొని రాజ్యం చేత చిత్రహింసలకు గురయ్యాడు. కార్మిక నాయకుడిగానే కాకుండా రైతు సమస్యలతోపాటు ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల సమస్యలపై కూడా పోరాడాడు.

2014లో న్యూడెమోక్రసీ చీలిన క్రమంలో పాషా చంద్రన్న వర్గం వైపు వెళ్లారు. నాటి నుంచి ఇప్టూ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఆయన మరణం విప్లవ కార్మికోద్యమానికి తీరని లోటు. జోహార్ ముక్తార్ పాషా!

**25.9.20 సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ**

## తొలి తరం మేలిశిఖరం చల్లపల్లి

*– ఉప్పెన*

తొలి తరం మేలి మేటి విప్లవ శిఖరం....
వాలిపోయింది పడమర........
వెలుగుల కిరణాలను ప్రసరిస్తు....
ఉదయించునులే తూర్పున పొద్దు పొడుపుల....

ఉద్యమాల సూర్యుడా! పోరాటాల ధీరుడా!
అమరత్వం పొందావా! అరుణ తార వైనావా!
చల్లపల్లి శ్రీనివాస జోహారులు విప్లవ జోహారులు
చల్లపల్లి శ్రీనివాస నివాళులు అక్షర నివాళులు “ ఉద్య ”

వాలిపోయే వరకు నిటారుగ నిలబడి
నమ్మిన మార్గంలో నడిచావు కడదాక
ఎర్ర జెండ ఒడిలోన నీవు కన్ను మూశావు
పీడిత జన గుండెల్లొ నిల్చావు చల్లపల్లి “ చల్లపల్లి ”

దోపిడిని చూసి నీ ఉడుకు రక్తం ఉడ్కింది
పీడనను చూసి నీవు పోరు పరుగు పట్టావు
అరెస్టులకు ఆగలేదు కేసులకు జంకలేదు
జైలులోన పెట్టినా రణం బాట వీడలేదు “ చల్లపల్లి ”

నిర్బంధం వెంటాడిన జనం పోరు వీడలేదు
భూస్వాముల బెదురుకు బెదిరి పోనివాడ
ధనవంతుల అదురుకు అదిరి పోనివాడ
పీడిత జన పక్షపాత పోరు నేతగా నిలిచిన “ చల్లపల్లి ”

రాజ్యానికి వంగి బ్రతికె లొంగుబాట్ల గేలి చేసి
జన జీవన స్రవంతుల జీవితాల గుట్టు విప్పి
తలలకు వెల కట్టే పాలకుల తీరు చెప్పి
ఎర్ర జెండ ఒడిలోన ఎర్ర మల్లెవై రాలిన “ చల్లపల్లి ”

# విప్లవ కారుల ఐక్యతకోసం నిరంతరం తపించిన చల్లపల్లి శ్రీనివాస రావు గారు!

- రేకా చంద్ర శేఖర రావు.

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, విప్లవ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాస రావు గారు - 94 సం వత్సరాలు - అమరులు అయిన సందర్భంలో అనేక జ్ఞాపకాలు తరుముతున్నాయి.

1977 నాటి దివిసీమ ఉప్పెనలో 30,000 మంది ప్రజలు చనిపోయారు, అంతకు అనేక రెట్లు ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆ సమయంలో ప్రజల ప్రాణ రక్షణకై సాహసంతో శ్రీనివాస రావు గారు రంగంలోకి దూకారు. అనేక మంది యువ కార్యకర్తలను వుత్సాహ పరస్తూ ప్రజలకు సహాయ చర్యల కోసం నడుము బిగించి రాత్రి - పగలు శ్రమించేలా కృషి చేశారు. ఆ తర్వాత నిర్వాశితుల పునరావాసం కోసం పెద్ద ఎత్తున " పునరావాస కార్యాచరణ కమిటీల " ద్వారా నిరంతరం పెద్ద ఎత్తున కృషి చేశారు. ఆ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో చేసిన కార్యక్రమాల రిపోర్టులే పార్టీ ప్రధాన కార్యక్రమ వార్తలు అయిన పరిస్తితి వుంది. ఆ సందర్భంగా మన రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాపితంగా పత్రికలలో వార్తలు వచ్చాయి. అందులో శ్రీనివాసరావు గారి పేరు ప్రముఖంగా వచ్చింది. ఆ వార్తలు ఎంతో వుత్తేజాన్ని కలిగించేవి. ఆనాడు శ్రీనివాసరావు గారు చేసిన కృషి, ఆయన పట్ల ప్రజలు ఆరాధించే స్థాయికి చేరింది. ప్రజల కష్టాల పట్ల మావో చెప్పిన " ప్రజల కోసం పనిచేయండి, ప్రజలకు సేవ చేయండి " అనే నినాదాన్ని బాగా వంటబట్టించుకున్న నాయకుడు శ్రీనివాసరావుగారు.

తాను పనిచేసిన విప్లవ కమ్యూనిష్టు సంస్థలో తరిమెల నాగిరెడ్డిగారి తర్వాత ప్రజలలో అత్యంత పలుకుబడి కలిగిన నాయకుడు శ్రీనివాస రావు గారు. విప్లవ కమ్యూనిష్టు పార్టీకి నాగిరెడ్డిగారి తర్వాత అత్యంత వనరు (Resource) శ్రీనివాస రావు గారు. పార్టీకి ఎప్పుడు అవసరమయితే అప్పుడు ప్రజల దగ్గర, వుద్యమాభిమానులు, మిత్రులు అందరి దగ్గర నుండి అత్యంత చొరవతో కృషిచేసి పార్టీని ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడవేసేవారు. అలాగే వసూలు చేసిన ఆ ప్రాంత కార్యకర్తలతోనే ఫండు వసూలు జమ, ఖర్చులు రాయించి ఆ మిగులు డబ్బులను పార్టీ కేంద్రానికి అప్పజెప్పేవారు. ఇది నాకు ప్రత్యక్ష అనుభవమే! ఆర్థిక విషయాలలో ఆయన పాటించే క్రమ శిక్షణ అందరికీ శిరోధార్యం కాగలదు.

పార్టీ సమావేశాల, విస్తృత సమావేశాల నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లు, తగిన జాగ్రత్తలు దానికి సంబంధించిన ఆయన పర్యవేక్షణ అద్భుతమైనది. ఈ విషయంలో ఆయన నైపుణ్యాలు ఇతరులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ప్రజా సమస్యలు వినడం, వాటిని తేలికగా, సూక్ష్మ గ్రాహ్యశక్తితో అర్థం చేసుకుని తగిన విధంగా పరిష్కరించడం చేసేవారు. ఎక్కడ ప్రజా సమస్యలు వున్నా వాటి పట్ల శ్రద్ధ చూపేవారు. ముఖ్యంగా శ్రీకాకుళ వుద్యమం అంటే ఆయనకు విపరీతమైన ప్రేమతో వుండేవారు, ఆ ప్రాంతపు కార్యకర్తల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేవారు.

శ్రీనివాసరావుగారి ఇల్లు నిత్యం వచ్చే అతిథులు, పార్టీ కార్యకర్తలు దగ్గర వున్నవారు, దూరపు వూళ్ళువాళ్ళు, ఇతర ప్రాంత నాయకులతో నిత్యం వంటలతో - నిత్యాన్నదానం లాగా వుండేది. వసుమతమ్మగారు- శ్రీనివాసరావు గారి భార్య విసుగూ విరామం లేకుండా భూదేవి అంత ఓర్పుతో అన్నీ సవ్యంగా, సమర్థంగా నిర్వహించే వారు. పార్టీ నాయకులే కాదు, రాష్ట్రంలోని ఆ పార్టీ కార్యకర్తలందరూ వసుమతమ్మ గారి చేతి భోజనం తిన్నవారే!

విషయాల పట్ల వాస్తవాల ఆధారంగా నిష్పాక్షికంగా వ్యవహరించడంలో ఆయన చాలా నిబద్ధుడు. ఒక సందర్భంలో నాకు గురుతుల్యుడు అయిన వసంతాడ రామలింగాచారిగారు- (నాకు రాజకీయ శిక్షణ ఇచ్చిన సింహాద్రి సుబ్బారెడ్డి గారు, వసంతాడ రామలింగాచారి గారు ఇద్దరు) - నాకు రాజకీయ శిక్షణ ఇచ్చిన ఆచారి గారికి నాకు మధ్య ఒక వివాదం రాగా, రాష్ట్ర కమిటీ పర్యవేక్షకుడిగా వచ్చిన శ్రీనివాస రావు గారు తన రిపోర్టులో " చంద్రా మాట్లాడిన దాంట్లో తప్పు ఏమీ లేదు, ఆచారి గారే పొరబడ్డారని " రిపోర్ట్‌లో చెప్పారని తెలిసి నాకు ఆశ్చర్యం, సంతోషం కలిగింది. ఆచారిగారు గొప్ప నిర్మాణ దక్షుడు, శ్రీకాకుళ వుద్యమ నిర్మాత కూడా అయినప్పటికీ, మిత్రుడు అయినప్పటికీ శ్రీనివాసరావు గారి నిష్పాక్షికత - నిబద్ధత ఎంతో ఆదర్శ నీయమైనది. ఎందుకంటే అప్పటి వరకు నేను శ్రీనివాసరావు గారి గురించి వినడమే గానీ నాకు ప్రత్యక్ష పరిచయం లేదు, పైగా ఆచారి గారు, శ్రీనివాసరావు గారు ఇద్దరూ పార్టీలో అత్యంత ఆత్మీయ మిత్రులు.

ఇక్కడ చెప్పవచ్చిన విషయం ఏమంటే తన చిరకాల పరిచయం, స్నేహాల కంటే వాస్తవ నిర్ధారణపైన ఆయన చూపిన శ్రద్ధ, నిబద్ధత నన్ను శ్రీనివాసరావు గారి అభిమానిగా మార్చి వేసింది, నాతో అత్యంత ఆత్మీయంగా ఆయన ఎప్పుడూ మాట్లాడేవారు. వసంతాడ రామలింగాచారి గారు పార్టీకి దూరమైన కాలంలో అవకాశం కుదిరినప్పుడల్లా ఆచారిగారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు తాను చేయగలిగిన సాయం చేసేవారు శ్రీనివాస రావు గారు. రాజకీయ విభేదాలు వున్న మిత్రులతో కూడా మైత్రీ సంబంధాలు కొనసాగించడంలో ఆయన నుండి మనమందరము నేర్చుకోవలసిన విషయాలు చాలా వున్నాయి.

ఆయన సాహసి. కర్రసాము తదితర శిక్షణలలో ఆయన శిక్షకుడు (Coach). ఈత కొట్టడం, స్కూటర్ డ్రయివింగ్ తదితర విద్యలలో ప్రవీణుడు. 75 సంవత్సరాల వయసులో కూడా అత్యంత వేగంగా స్కూటర్ నడపగలిగిన దిట్ట శ్రీనివాస రావు గారు. అనేకమైన శక్తి సామర్థ్యాలు సహజంగా కలిగివుండి పార్టీ ద్వారా వాటిని ఇనుమడింప చేసుకున్న గొప్ప నాయకుడు శ్రీనివాసరావు గారు. చంద్ర నిప్పుల చంద్ర రాజేశ్వరరావు గారి అనుచరులలో ఒకడిగా వుద్యమ మెళుకువలు అనేకం నేర్చుకున్నారు.

శ్రీనివాసరావు గారిని 2003 డిసెంబరులో బొబ్బిలిలో జరిగిన " వసంతాడ రామలింగాచారి గారి సంస్మరణ సభలోనే " చివరిసారి నేను కలిశాను. నన్ను ఎంతో ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. ఆ సభలో అనేక విప్లవ గ్రూపుల నుండి వచ్చిన అందరితో చాలా చొరవగా శ్రీనివాసరావు గారు మాట్లాడారు. ఆ రకంగా కలివిడిగా అందరితో వ్యవహరించే ఆయన మంచి లక్షణం ఆయనకు పార్టీలతో సంబంధం లేకుండా అశేషమైన మిత్రులను సంపాదించి పెట్టింది.

ఆయన ఎప్పుడూ విప్లవ కారుల ఐక్యత గురించి తపించే వారు, మాట్లాడేవారు. 1984 - 1987 కాలంలో ప్రజా పంథా - పైలా వాసుదేవరావు గారి నాయకత్వంలోని సంస్థతో తన సంస్థ - నాగిరెడ్డి విప్లవ సంస్థ ఐక్యం కావాలని ఆయన కోరుకునే వారు, నేను నాతో పాటు అనేక మంది మిత్రులము కూడా అలా కోరుకున్నాము. అలా ఆనాడు జరిగివుంటే అనేక దురదృష్టకర పరిస్థితులు నివారించబడేవి. గతము తలచి వగచిన ఫలము ఏమి లేదు. వర్తమానంలో ప్రధాన సమస్యలలో అంగీకారం వున్న విప్లవ కారులు అందరూ - అల్ప భేదాలను పక్కన బెట్టి - ఐక్యం కావాలి, అలా ఐక్యం కావడం శ్రీనివాసరావు గారు మరియు ఇతర అమరుల ఆశయాల సాధన కోసం తప్పనిసరి అవసరం. అలా జరగాలని కోరుకుందాము. రాజకీయ సిద్ధాంత విభేదాల కారణంగా అనేకమంది పెద్దలతోను, మిత్రులతోను, అనుచరులతోను విభేదాలు ఏర్పడినా శ్రీనివాసరావుగారు తన వైపునుండి వ్యక్తిగత శతృత్వాలకు దూరంగా వుండేవాడు, స్నేహాన్ని చిరకాలం కొనసాగించడంలో ఆయన నుండి మనం నేర్చుకోవలసినది చాలా వుంది.

సాహసి, క్రమశిక్షణ, నిబద్ధత , ప్రజల పట్ల అవ్యాజమైన ప్రేమ, పార్టీ పట్ల, దేశ విముక్తి పట్ల ఎంతో ప్రేమ కలిగిన వాడు. ప్రతి క్షణం విప్లవ కారుల ఐక్యత కోసం తపించిన వాడు చల్లపల్లి శ్రీనివాస రావు గారు. జోహార్! చల్లపల్లి శ్రీనివాసరావు గారు! జోహార్!

తేది : 27.08.2020.

# కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావుకు నివాళులర్పిస్తూ జిల్లాల్లో జరిగిన సంస్మరణ సభలు

చల్లపల్లి భూపోరాటంలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విప్లవ కమ్యూనిస్టు నాయకునిగా పేరుగాంచిన న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు చల్లపల్లి శ్రీనివాసరావు గారు ఆగస్టు 26 న మరణించారు. ఆయనకి నివాళులర్పిస్తూ రాష్ట్ర వ్యాపితంగా సంస్మరణ సభలు నిర్వహించమని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలుచోట్ల సంస్మరణ సభలు జరిగాయి.

గుంతకల్ : గుంతకల్ పట్టణంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ, గుంతకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తేదీ. 6-9-2020న పార్టీ కార్యాలయంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు చల్లపల్లి శ్రీనివాసరావు సంస్మరణ సభను జరిపి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో న్యూడెమోక్రసీ పార్టీ కమిటీ సభ్యులు చిన్నా, గుంతకల్ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ పార్టీ సభ్యులు గోపాల్, షేక్షావలి, రామాంజనేయులు, రమణారెడ్డి, గోపి, ఇప్పా గుంతకల్ డివిజన్ అధ్యక్షులు హనుమంతు తదితరులు పాల్గొని మాట్లాడారు.

పార్వతీపురం : సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకులు, సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కా. చల్లపల్లి శ్రీనివాసరావు మరియు సి.పి.ఐ (ఎం.ఎల్) కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు కా. పి.జస్వంతరావుల సంస్మరణ సభ తే. 29-8-2020న సీపీఐ (యం.యల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ అధ్వర్యంలో పార్వతిపురంలోని కళాసీ సెంటర్లో నిర్వహించారు. ముందుగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. సభలో న్యూడెమోక్రసీ సీనియర్ కామ్రేడ్స్ మరియు ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు పి.రమణి, అరుణోదయ నాయకులు ఎస్.జయలక్ష్మి, ఐ.ఎఫ్.టి.యు నాయకులు జి.సర్వేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

శ్రీకాకుళం : సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ అధ్వర్యంలో తే.27-8-2020న శ్రీకాకుళంలోని అంబేద్కర్ భవన్ లో కా॥ చల్లపల్లి శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది. ఏరియా కమిటీ అధికార ప్రతినిధి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యదర్శి ఎన్.నీలంరాజు, అరుణోదయ రాష్ట్ర నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, జిల్లా అధక్షులు ఎం.మల్లేశ్వరరావు, పి.ఓ.డబ్ల్యు జిల్లా నాయకురాలు ఎస్.కృష్ణవేణి, మార్పు సత్యవతి ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు బగ్గు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ విశాఖ నగర కమిటీ కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు సంస్మరణ సభను తే. 6-9-2020న విశాఖలోని భరత్ నగర్ వద్ద నిర్వహించింది. నగర కార్యదర్శి కామ్రేడ్ కొండయ్య, ఐ యఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ యం. వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ యస్. వెంకట లక్ష్మి, ఎ పి ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పాపి నాయుడు మాట్లాడగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నిర్మల అధ్యక్షత వహించారు.

విజయవాడ : కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు మృతికి జోహార్లు అర్పిస్తూ సి.పి.ఐ(ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న విజయవాడ లో గల పార్టీ ఆఫీసులో చల్లపల్లి సంస్మరణ సభ జరిపారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి కె.పోలారి ప్రసంగించారు. ముని శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నగర నాయకులు పి.ప్రసాదరావు, నాయకులు దాది శ్రీను, పద్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు : కా॥ చల్లపల్లి శ్రీనివాసరావుగారి సంస్మరణ సభ ఏలూరులో తే. 2-9-2020న ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో జరిగింది. ఈ సభలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అధికార ప్రతినిధి కా॥ యు.వెంకటేశ్వరరావు మాట్లాడారు. పార్టీ నగర కార్యదర్శి బుద్దా వెంకటరావు, ఐ.ఎఫ్.టి.యు నగర నాయకులు కె.చిట్టెయ్య, శ్రీను, వీరినాయుడు, జి.రాంబాబు, జి.వెంకటరమణ, కోరాడ అప్పారావు, భూపతి నూకరాజు, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కె.నాని, క్రాంతి కుమార్ మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

























# చల్లపల్లి శ్రీనివాసరావు గారి విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగుదాం!

## సంస్మరణ సభలో న్యూడెమోక్రసీ నేత పి.ప్రసాద్ పిలుపు

దివిసీమ ప్రాంత ముద్దుబిడ్డ, విప్లవోద్యమ నాయకుడు చల్లపల్లి శ్రీనివాసరావు సంస్మరణ సభ సి.పి.ఐ (ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో కోడూరు మండలం దింటిమెరక గ్రామంలో తే.6-9-2020న జరిగింది. ఈ సభకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.పోలారి, శ్రీనివాసరావు గారి పెద్ద కుమార్తె డాక్టర్ శాంతి అధ్యక్షత వహించారు.

ఈ సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాద్ మాట్లాడుతూ.. " విప్లవానికి అంకితమై పనిచేసిన చల్లపల్లి శ్రీనివాసరావు జీవితం పోరాట ప్రజలకు ఆదర్శనీయమని కొనియాడారు. మూడు తరాల ఉద్యమ చరిత్రకు గుర్తుగా ఉన్న కా॥ చల్లపల్లి శ్రీనివాసరావు నేటితరం కార్యకర్తలకు స్ఫూర్తి దాయకమన్నారు. అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, పేద ప్రజలకు భూములు పంచడంలో కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. చల్లపల్లి జమిందారు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి చల్లపల్లి శ్రీనివాసరావు నాయకత్వం వహించారని వివరించారు. ఉద్యమంలో మొదటి నుంచి చివరి వరకూ నిలబడటం గొప్ప విషయమని, 94 సంవత్సరాల జీవితంలో 75 సంవత్సరాలు ఉద్యమ జీవితమే గడపటం అరుదైన విషయమని పేర్కొన్నారు. అదే విధంగా భూస్వాముల గుండాల దాడులను ఎదుర్కోవడంలో చూపిన తెగువ, ధైర్యం, సాహసాలు గొప్పవని చెప్పారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న దశలో విప్లవ శక్తులు మరింత పట్టుదలగా పోరాడాలని పిలుపునిచ్చారు. చల్లపల్లి కోరుకున్న విధంగా భవిష్యత్తులో విప్లవశక్తులు ఐక్యం కావాల్సిన అవసరముందని స్పష్టంచేశారు. ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు ధైర్యసాహసాలను అందిస్తూ ముందు నిలబడి అందరికీ అందుబాటులో ఉంటూ సరైన నడక, నడత నేర్పించిన చల్లపల్లి శ్రీనివాసరావు ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్ విప్లవోద్యమానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో పాల్గొన్న సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు ఎం.భార్గవశ్రీ గారు మాట్లాడుతూ శ్రీనివాసరావు ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, చల్లపల్లి గారితో పాటు ప్రభుత్వంతో చర్చల ప్రతినిధిగా పాల్గొన్న అమరుడు కామ్రేడ్ రియాజ్ సహచరి దేవి, ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర కోశాధికారి యు.వెంకటేశ్వరరావు, చల్లపల్లి శ్రీనివాసరావు ఉద్యమ సహచరుడు రామలింగయ్య, దివిసీమ డివిజన్ న్యూడెమోక్రసీ నాయకులు పరుచూరి జనార్ధన్, చల్లపల్లి శ్రీనివాసరావు గారి పెద్ద కుమారుడు నారాయణ ప్రసాద్ (పెదబాబు), మానం మాసియాంగ్, ఒకనాటి చల్లపల్లి గారి ఉద్యమ సహచరుడు మాజీ ఎమ్మెల్యే (తెలంగాణ) వీరేశం, తమ్మ రత్తయ్య, వంగల సుబ్బారావు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, తదితరులు సందేశాలు ఇచ్చారు. న్యూడెమోక్రసీ కార్యకర్తలు ఈశ్వరరావు, చైతన్య, శివాజీ, సోమేశ్వరరావు, ప్రభాకర్ రావు, తదితరులు సభ ప్రారంభానికి ముందు చల్లపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు తెలియజేశారు ఈ సభకు చల్లపల్లి అభిమానులు శ్రేయోభిలాషులు ఏడు వందల మందికి పైగా హాజరై ఘనంగా జోహార్లర్పిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణ అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ బృందం, ఆంధ్రప్రదేశ్ అరుణోదయ కళాకారుడు ఎల్.లక్షణ చల్లపల్లి గారిపై పాటలు గానం చేసారు.





## " భూస్వామ్య వ్యతిరేక పోరాట యోధుడు, విప్లవ కమ్యూనిస్టు కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు జీవితం ఆదర్శప్రాయం "

### - సంతాప సభలో వక్తల ఉద్ఘాటన

చల్లపల్లి భూపోరాటంలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విప్లవ కమ్యూనిస్టు నాయకునిగా పేరుగాంచిన న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు చల్లపల్లి శ్రీనివాసరావు (సీఎస్) గారు ఆగస్టు 26న తన స్వగ్రామం కృష్ణా జిల్లా కోడూరు మండలం దింటిమెరకలో మృతిచెందారు. ఆయన మరణ వార్త తెలుసుకొన్న దివిసీమ ప్రాంత గ్రామాల ప్రజలు వందలాదిగా తరలివచ్చి ఆయన భౌతికకాయాన్ని సందర్శిచారు. వారికి విప్లవ జోహార్లు అర్పించారు. రెండవరోజు ఆగస్టు 27న ఆయన భౌతిక కాయాన్ని వందలాది ప్రజలు ప్రదర్శనగా దింటిమెరక, కోడూరు గ్రామాలలో ఉరేగించి దింటిమెరకలో అంతిమ క్రియలు నిర్వహించారు. ఆయన సహచరి వసుమతి గారి చేసునిపోయిన రోజు ఆగస్టు 27 కావడం యాదృచ్ఛికమే అయినా అందరిని ఈ సందర్భంగా వసుమతి గారిని గుర్తు చేశాయి. అంతిమ యాత్రకు ముందు ఆయన ఇంటి వద్ద సంతాప సభ జరిగింది.

ఆ సభలో సి.పి.ఐ (ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాద్, సి.పి.ఐ (ఎమ్ఎల్) రాష్ట్ర నాయకులు భార్గవశ్రీ, సిపిఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజాక్షి, యూసీసీఆర్ఐ (ఎమ్.ఎల్) నాయకులు పీతా వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగాల సుబ్బారావు, పాలకవర్గాల ప్రజాప్రతినిధులు మాజీ ఉప సభాపతి బుద్ధప్రసాద్, రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, కడవకోట్ల నర్సింహారావు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మరియు విప్లవ ప్రజా సంఘాల నుండి ఇఫ్టూ తరపున కె.పోలారి, జనసాహితి దివి కుమార్, పిఓడబ్ల్యూ రాగి గంగాభవాని, పిడిఎస్‌యు రవిచంద్రలు మాట్లాడి నివాళులు అర్పించారు. తెలంగాణా అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ అరుణోదయ కళాకారుడు ఎల్.లక్ష్మణ్ చల్లపల్లి శ్రీనివాసరావు గారిపై పాటలు పాడి నివాళులు అర్పించారు. చల్లపల్లి శ్రీనివాసరావుగారి నాయకత్వంలో పనిచేసిన తమ్మా రత్తయ్య ఆయనతో తనకుగల అనుబంధాలు వివరించారు. సి.పి.ఐ (ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు జనార్ధన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కుటుంబ సభ్యులు, ప్రజలు అందరూ అమర్ హై కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావు, జోహార్లు అమర వీరులకు అంటూ నినాదాలతో ఆయనకు అంతిమ వీడ్కోలు ఇచ్చారు.

# సి.పి.ఐ (ఎం.ఎల్) కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు, జనశక్తి పత్రికా సంపాదకుడు

# కామ్రేడ్ పోలవరపు జస్వంతరావుకి విప్లవ జోహార్లు!



సి.పి.ఐ (ఎం.ఎల్) పార్టీ కేంద్ర కార్యదర్శివర్గసభ్యుడు, జనశక్తి పత్రిక సంపాదకుడు కా॥ పోలవరపు జస్వంతరావు గారు తే.27-8-2020న కరోనా వ్యాధికి చికిత్స పొందుతూ హైద్రాబాద్‌లో మృతిచెందారు. ఆయనకి విప్లవ జోహార్లు తెలుపుతూ, వారి పార్టీకి, కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

కా॥ జస్వంతరావుగారు తే.29-5-1947లో గుంటూరు పట్టణంలో జగన్మోహనరావు, విమల దంపతులకు జన్మించారు. ప్రాథమిక, మాధ్యమిక విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన వైద్యకోర్సును అభ్యసించేందుకు కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజిలో చేరారు. ఆ కాలేజీలో ప్రిన్సిపల్ కులతత్వ అహంభావ ధోరణులకు వ్యతిరేకంగా నిలబడ్డారు. అక్కడే విద్యార్థి ఉద్యమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యార్థుల సమస్యలపై పోరాడారు. ఈ క్రమంలోనే కాలేజీ యాజమాన్య నిరంకుశ వైఖరి వల్ల మెడిసిన్ చదువు మధ్యలోనే ఆగిపోయినా చలించలేదు. అప్పటికే విప్లవ కమ్యూనిస్టు నిర్మాణంలో చేరి తన రాజకీయ జీవితానికి మార్గనిర్దేశం చేసుకున్నారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వం అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి, 18 నెలలకు పైగా జైల్లో నిర్బంధించింది. 1978లో జస్వంత్‌గారు ప్రజా రచయిత కా॥ సుంకర సత్యనారాయణగారి మూడవ కుమార్తె శేషమ్మను వివాహం చేసుకున్నారు.

మధ్యలో వదిలివేసిన మెడిసిన్ చదువును పూర్తిచేసినప్పటికీ, తను దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై అధ్యయనం చేయడం మీద దృష్టి పెట్టారు. నిరంతర అధ్యయనం ద్వారా సైద్ధాంతికంగా, రాజకీయంగా నిపుణత సాధించారు. రాజకీయ అర్థశాస్త్రం మీద పట్టు సాధించారు. జాతీయ - అంతర్జాతీయ పరిస్థితులను, పరిణామాలను నిత్యం పరిశీలిస్తూ వాటిని మార్క్సిస్టు - లెనినిస్టు కోణంలో విశ్లేషణ చేసి అనేక వ్యాసాలు వ్రాసారు. పార్టీ నిర్ణయం మేరకు జనశక్తి, వేన్‌గార్డు, ముక్తిగామి, క్లాస్ స్ట్రగుల్ పత్రికల సంపాదక బాధ్యతను తీసుకొని వాటిని ఒక రాజకీయ బోధకులుగా తీర్చిదిద్దారు. 57 ఏళ్ళుగా నడుస్తోన్న 'జనశక్తి' పత్రికకు దాదాపు 40 ఏళ్ళపాటు సంపాదకత్వం వహించారు.

అధ్యయనమేగాక ఆచరణలో అనేక భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, ప్రజా పోరాటాలకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అండదండలు అందించారు. రైల్వే కార్మికుల సమ్మె, చత్తీస్‌ఘడ్ ఇనుప గనుల కార్మికుల పోరాటాలు, బెంగాల్ జూట్ కార్మికుల పోరాటాలు నుండి కొండమొదలు, దుగ్గేరు తదితర భూపోరాటాల వరకు అన్ని పోరాటాలను నిశితంగా పరిశీలించి ఆ పోరాటాలకు రాజకీయ ప్రచారంతో మద్దతు సాధించడానికి కృషిచేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వ విధ్వంసం తప్ప రైతాంగానికి ఏ మేలు జరగదని, అది సామ్రాజ్యవాద, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం నిర్మించబడుతున్నదని తన అధ్యయనం ద్వారా అందరికంటే ముందు గుర్తించి సోదాహరణలతో వాస్తవాలను వెల్లడి చేసారు.

కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టుకి సుదీర్ఘకాలం కార్యదర్శిగా వున్న కామ్రేడ్ జస్వంత్, కా॥ టి.ఎన్ ప్రసిద్ధ రచన 'తాకట్టులో భారతదేశం' మొదలు అనేక రాజకీయ, సైద్ధాంతిక పుస్తకాలను, అనేక అనువాద గ్రంథాలను ముద్రించారు.

కా॥ జస్వంత్ అకాల మరణం విప్లవోద్యమానికి తీరని లోటు. కామ్రేడ్ జస్వంతరావుకి విప్లవ జోహార్లు.

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ,**
**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

## కందాల నర్సింహారెడ్డికి విప్లవ జోహార్లు!



కామ్రేడ్ కందాల నరసింహారెడ్డి తే......, మృతి చెందారు. తెలంగాణాలోని తిరుమలాయపాలెం మండలంలో రాజారం గ్రామస్తుడు. పి.యు.సీ తర్వాత నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసారు. ఆయన వయస్సు 75 సం॥లు. వారు తొలితరం విప్లవ కమ్యూనిస్టు. 1969 నాటికే నల్లగొండ జిల్లాలో వున్న కామ్రేడ్ యానాల మల్లారెడ్డి, యలమంద రెడ్డి గోపాలరెడ్డి ముఖ్యంగా పోట్ల రామనర్సయ్య సహచర్యం, పరిచయంతో విప్లవ రాజకీయాల బాటని ఎంచుకున్నారు. ఆయన తన వూరిని షెల్టర్‌జోన్‌గా, కో-ఆర్డినేషన్‌కు సెంటర్‌గా మలిచారు. తన వూరు తెలంగాణా సాయుధ పోరాటంలో అనేకమంది పాల్గొన్న వూరు. ఆ ప్రభావం గ్రామం మీద ఎంతో వుంది.

కమ్యూనిస్టు విప్లవోద్యమంలోకి కా॥ కందరాల గారితోపాటు మద్ది వెంకటరెడ్డి, తరువాత విద్యార్థి ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన శ్రీపాద శ్రీహరి, అరుణోదయ నాగన్న, మధుసూధన్ రెడ్డి వీరంతా ఈ గ్రామస్తులే. కా॥ కందాల గారు పి.డి.ఎస్.యు విద్యార్థిగా ఉన్నపుడు తాలూకా కమిటీ సభ్యుడు. ఆనాటికి గొల్లపల్లిలో దొరతనానికి, బచ్చోడు దొరకు, దమ్మాయిగూడెం ఉన్నం నాగేశ్వరరావుకు వ్యతిరేకంగా పోరాటాలలో కీలకపాత్ర నిర్వహించారు. రైతు-కూలీ సంఘానికి అధ్యక్షుడిగా పనిచేసారు. 1984లో ఒకసారి పార్లమెంట్ పోటీ చేసారు. కొంతకాలం తిరుమలరావు పాలెం ఎస్.డి.ఎల్.సీ కార్యదర్శిగా పనిచేసారు. చివరి వరకు పార్టీ కోసం శ్రమించారు.

## కా॥ కె.కొండలరావుకి విప్లవ జోహార్లు!



కామ్రేడ్ కె.కొండలరావు ఆగస్టు 30న గుండెపోటుతో మృతి చెందారు. ఆయనది ఖమ్మం జిల్లా చింతకాని మండలం, రామకృష్ణాపురం గ్రామం. పాఠశాల విద్యను పూర్తిచేసిన తర్వాత కొండలరావు కుటుంబ పోషణ కోసం పార్టీ ఖమ్మం ఆఫీస్‌లో బాయ్‌గా విధులలో చేరాడు. ఈ క్రమంలో ఆఫీస్ కంప్యూటర్, జిరాక్స్ మిషన్ ఆపరేటింగ్ చేయడంతోపాటు తెలుగు డిటిపి నేర్చుకున్నాడు. ఆనాటి నుండి సాంకేతిక విప్లవ కార్యక్రమంలో చాలా చురుగ్గా వుండేవాడు. రాజకీయ విశ్వాసపాత్రుడైన కార్యకర్తగా ఎదిగాడు. పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని ఏళ్ళ తరబడి ఖమ్మం కేంద్రంగా పనిచేయడం వల్ల దేశ, రాష్ట్ర నాయకులందరికీ సుపరిచయస్తుడైనాడు. నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసి అందరి ప్రేమాభిమానాలను పొందాడు. పార్టీకి చెందిన సాహిత్యం - కరపత్రాలు, వినతి పత్రాలు, పుస్తకాలు ఎన్నో తన చేతిలోనే అక్షర రూపాం పొందాయి. చనిపోయే వరకు పార్టీ పనిలో అత్యంత శ్రద్ధతో పనిచేసి తన వంతు విప్లవ బాధ్యతను నిర్వర్తించాడు.

# ప్రజా ఉద్యమాల శ్రేయోభిలాషి, సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్‌కి విప్లవ జోహార్లు!



సామాజిక కార్యకర్త, గొప్ప ప్రజాస్వామికవాది, ప్రజా ఉద్యమాల శ్రేయోభిలాషి స్వామి అగ్నివేశ్ తే.11-9-2020న ఢిల్లీలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బైలియరీ సైన్సెస్ లో కాలేయ వ్యాధికి చికిత్స పొందుతూ మరణించారు. ఆయన వయసు 80.

స్వామి అగ్నివేశ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో ఒక సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఛత్తీస్ ఘర్ లో తన తాతగారి దగ్గర పెరిగారు. న్యాయవిద్యను, కామర్స్ ను చదివి కలకత్తా సెయింట్ జేవియర్స్ కాలేజీలో అధ్యాపకుడిగా చేరారు. కొంతకాలం న్యాయవాద వృత్తిని కూడా చేశారు.

1970లో ఆర్య సమాజ సూత్రాల ప్రకారం ఆర్యసభ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ పార్టీతో పోటీ చేసి 1977లో హర్యానా అసెంబ్లీ నుండి గెలిశారు. 1979 వరకు హర్యానా విద్యాశాఖా మంత్రిగా ఉన్నారు.

అప్పుడే ఆయన వెట్టిచాకిరీ విముక్తి సంస్థను స్థాపించారు. ఆ సంస్థ భారతదేశంలో, ముఖ్యంగా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని గనుల్లో అమలులో ఉన్న వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పని చేసింది. వెట్టి చాకిరి మీద జరుగుతున్న నిరసన కార్యక్రమంపై కాల్పులు జరిపిన పోలీసుల మీద హర్యానా ప్రభుత్వం చర్య తీసుకోలేదని ఆగ్రహించి ఆయన తన మంత్రిపదవికి రాజీనామా చేశారు. హర్యానా ప్రభుత్వం ఆయన మీద కక్ష కట్టి, ఒక హత్యానేరంలో ఇరికించి 14 నెలలు జైలుపాలు చేసింది.

సమకాలీన వెట్టిచాకిరీ రూపం గురించి స్వామి అగ్నివేశ్ జెనీవా ఐక్యరాజ్య సమితి మానవహక్కుల సంస్థకు నివేదించారు. మహిళా విముక్తిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేసి, 1987 సతి చట్టం రావటానికి కారకులయ్యారు. 2005లో భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ దేశమంతా తిరిగారు. కశ్మీర్‌లో మోహరించిన లక్షలాది సైన్యానికి వ్యతిరేకంగా ఆయన ప్రకటనలు చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజా జీవన విధ్వంసర పరిశ్రమలను, ప్రాజెక్టులను వ్యతిరేకించారు. ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేసే పాలకుల విధానాలను వ్యతిరేకించారు. దళిత, ఆదివాసీ బహుజనుల హక్కుల కోసం ఆయన గొంతెత్తి నినదించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తరువాత రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు ఆయన హాజరయ్యి మద్దతు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట, కాకరపల్లి ప్రాంతాలను పర్యటించి థర్మల్ విద్యుత్ వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రజలకు సంఘీభావాన్నందించారు. కుల వివక్ష, మతోన్మాదాలకు వ్యతిరేకంగా ఆయన సామాజిక న్యాయం కోసం పాటుపడటం ఆర్.ఎస్.ఎస్ ఆధిపత్య భావజాలానికి ఆగ్రహం కలిగించింది. మత మైనారిటీలకు అండగా నిలుస్తున్నారని అనేక సార్లు ఆయన మనువాద హిందుత్వ శక్తుల దాడులకు గురయ్యారు. ఈ మతోన్మాద శక్తులు ఆయనపై పలుసార్లు భౌతిక దాడులు చేసి తీవ్రంగా అవమానించాయి. అయినా ఆయన వారి బెదిరింపులకు లొంగకుండా తాను ఎంచుకున్న దారిలో చివరి వరకు పయనించారు. ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు గొప్ప వెన్నుదన్నుగా నిలబడ్డారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. స్వామి అగ్నివేశ్ గారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ నివాళులర్పిస్తున్నాం.

**ఆం.ప్ర. రాష్ట్ర కమిటీ - సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ**

# కాకినాడలో నిప్పర్తి రామన్న, వంగపండు ప్రసాద్‌ల సంతాపసభ




సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సి.పి.ఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ రామన్న, ప్రజాకవి కామ్రేడ్ వంగపండు ప్రసాదరావుల సంతాప సభను తే.5.8.2020న కాకినాడ పాత బస్టాండ్ వద్ద గల ఐ.ఎఫ్.టి.యు ఆఫీసు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు పాల్గొని వంగపండు, రామన్నల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి. రాజుబాబు, బసవయ్య, పి డి ఎం జిల్లా నాయకులు కె.గంగరాజు, గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, అంజి , హాకర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు రాంబాబు , ఇంకా పెంకే కృష్ణ, బి.ఎస్.ఎన్.మూర్తి, మక్దూమ్, తదితరులు వంగపండు, రామన్నల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కా॥ జె.డి.రాజుకి విప్లవ జోహార్లు!



జల్లూరి డేనియల్ రాజు (జె.డి.రాజు) 9 సెప్టెంబర్ 2020 రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్-19 చికిత్స పొందుతూ మృతి చెందారు. తూర్పు గోదావరి జిల్లాలో 1991లో నక్కా రాఘవా, పూసం వీర్రాజులు భూస్వాములచే హత్యచేయబడిన తర్వాత దేవీపట్నం మండల కార్యకర్తలుగా రాజుని, మరో కామ్రేడ్‌ని పార్టీ కేటాయించింది. వీరిద్దరూ దేవిపట్నం మండలంలో భూపోరాటాలను నిర్వహించి వందలాది ఎకరాల భూములను గిరిజనేతర భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకొని, పార్టీ నాయకత్వంలో గిరిజనులకు పంపిణీ చేశారు. గిరిజనుల పండించిన పంటలను భూస్వాములకు అప్పగించడానికి పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున కదలడంతో రాజు నాయకత్వంలో గిరిజనులు ప్రతిఘటించి త్రిప్పికొట్టారు. రాజును కొంతకాలం పాటు గంగవరం మండలానికి పార్టీ మార్చింది. ఈ మార్పుతో జేడీ రాజ్ నిరాశ చెంది సి.పి.ఎం పార్టీలో చేరాడు. సిపిఎంలో ఇమడలేక తిరిగి న్యూడెమోక్రసీలో చేరి రాజానగరం కేంద్రంగా కొంతకాలం పనిచేసాడు. తర్వాత ఇనాక్టివ్ అయ్యి కొంతకాలం ఆధ్యాత్మికతలో కొనసాగాడు.

తిరిగి మరల 2013సంలో పార్టీకి దగ్గరై పెద్దాపురం డివిజన్లో, జగ్గంపేటలో 2017 వరకు పనిచేసాడు. తర్వాత మరల ఆధ్యాత్మికతతో వైపు వెళ్ళిపోయాడు. రాజకీయ భావాలలో ఊగిసలాటకు గురైనప్పటికీ ఎల్లప్పుడూ విప్లవ రాజకీయాలను ఆకాంక్షించే వాడు. తను కొంతకాలం పార్టీ కార్యకర్తగా, సానుభూతిపరుడుగా వుండి విప్లవోద్యమం కోసం చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని తన మృతికి సంతాపం తెలుపుతూ జోహార్లు తెలియజేస్తున్నాం. -సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, తూ॥గో॥జిల్లా కమిటీ

**గమనిక** : మొదటి పేజీలో కా॥ చల్లపల్లి గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నవారు :

పి.ప్రసాద్ (సి.పి.ఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, కె.పోలారి (ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి), ఆర్.గంగభవాని (పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు.) కె.రవిచంద్ర (పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు), ఆర్.శ్రీధర్, సి.ఎల్.సి రాష్ట్ర నాయకులు

# జీవితం, జీవనోపాధి, ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాడుదాం! - జాతీయ మహిళా సంఘాల దేశవ్యాపిత పిలుపు

మహిళలపై పెరిగిన హింసకు వ్యతిరేకంగా, ఆరోగ్య, ఆహార భద్రతకై ఉద్యమిద్దాం! అనే నినాదాలతో జీవనోపాధి కల్పించాలని, గృహ హింసను అరికట్టాలని, అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 28న దేశ వ్యాపితంగా ఆందోళనా కార్యక్రమాలు జరపమని జాతీయ మహిళా సంఘాలు పిలుపునిచ్చాయి.

ఈ పిలుపులో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా – రామనర్సాపురం, కన్నాపురం, అలివేరు, వేపులపాడు, కొవ్వూరు లలో ప్లేకార్డ్స్ లతో ప్రదర్శణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్సం లత, జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్ల నాగలక్ష్మి, ఈమని మల్లిక సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఏలూరులో మహిళా సంఘాల పిలుపులో భాగంగా మహిళా కార్మికులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు యు.లక్ష్మి, సన్యాసమ్మ, అనిత, పద్మ, రూపా, సంధ్య పి.డి.ఎస్.యు –యు.వెన్నెల తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నంలోని జి.వి.ఎం.సీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఆందోళనా కార్యక్రమంలో పీ.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, సి.ఎం.ఎస్ నాయకురాలు లలిత, ఐద్వా నాయకురాలు బి.ఈశ్వరమ్మ, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎ.విమల మరియు సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. చినముషిడివాడ ధర్నాలో పి.ఓ.డబ్ల్యూ నాయకురాళ్ళు ఇందిర, గీత, సన్యాసమ్మ, ఎరుకలమ్మ, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నాయకురాలు వాణి, ఐద్వా నాయకురాలు అనంతలక్ష్మి పాల్గొన్నారు. శ్రీకాకుళంలో డే & నైట్ సెంటర్‌లో జరిగిన ర్యాలీలో పీ.ఓ.డబ్ల్యూ జిల్లా నాయకురాలు ఎస్.కృష్ణవేణి, పి.డి.ఎస్.యు నాయకురాలు వై.పద్మ, ఐద్వా, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. విజయవాడలో పీ.ఓ.డబ్ల్యూ, సి.ఎం.ఎస్, ఐద్వా, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పీ.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాని, రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ మరియు ఇతర మహిళా బాధ్యులు పాల్గొన్నారు. సుందరయ్యనగర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమం జరిగింది. తిరుపతిలో పీ.ఓ.డబ్ల్యూ, ఐద్వా, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో పీ.ఓ.డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, సహాయ కార్యదర్శి టి.మునిరత్నమ్మ, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, నదియా, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో కూడా ఆందోళనా కార్యక్రమం జరిగింది.

అన్ని కేంద్రాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




























## ఆశ, అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై ఆందోళనలు

ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకాలను ప్రైవేటీకరణ చేయరాదని కనీస వేతనం స్కీం వర్కర్లకు ఇరవై ఒక్క వేలు జీతం ఇవ్వాలని, కరోనా బాధ్యతలు నిర్వహిస్తున్న స్కీం వర్కర్లకు 50 లక్షల రూపాయల భీమా కల్పించాలని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో తిరుపతి, పలమనేరు, శ్రీకాళహస్తిలలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ నాయకులు పి.సత్తార్, వై..యస్. మణి, గంగాదేవి, కుడుం విజయ్ కుమార్, సాదిక్, బాబు నాయక్, జిల్లా అంగన్వాడీ కార్యదర్శి వి.ఆర్.జ్యోతి, నాయకులు డివిజన్ కార్యదర్శి యోగేష్ బాబు, అంగన్వాడీ సెక్టార్ లీడర్స్ పరిడా లక్ష్మి, తిప్పక్క, శుభ తదితరులు పాల్గొన్నారు.




## మెటర్నిటీ హౌస్‌కీపింగ్ వర్కర్స్ సమస్యలపై

తిరుపతి మెటర్నిటీ హాస్పిటల్ హౌస్ కీపింగ్ వర్కర్స్ సమస్యలపై సూపరింటెండెంట్‌గారికి యూనియన్ గౌరవ అధ్యక్షులు. ఆర్ హరికృష్ణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఇఫ్టూ నగర కార్యదర్శి వై.యస్.మణి, సాదిక్, వరలక్ష్మి, లోకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



ఛైర్మన్ మావో 44వ వర్ధంతి సందర్భంగా

# ఉదారవాదాన్ని ఖండించండి!

(సెప్టెంబర్ 7, 1937)

- మావో

చురుకైన సైద్ధాంతిక పోరాటానికై మనం నిలబడతాం, ఎందుకంటే, మన పోరాటావసరాల రీత్యా, పార్టీలోను, విప్లవ సంస్థలలోను సమైక్యతను సాధించటానికి అదే ఆయుధం కాబట్టి. ప్రతి కమ్యూనిస్టు, విప్లవకారుడు ఈ ఆయుధాన్ని చేపట్టాలి.

అయితే ఉదారవాదం 'సైద్ధాంతిక పోరాటాన్ని నిరాకరించి సూత్రబద్ధం కాని శాంతికై నిలబడుతుంది. తత్ఫలితంగా, క్షీణించి పోయేటటువంటి, వీరాశాపూరితమైన ధోరణి పెరిగేందుకు తోడ్పడి, పార్టీలోని మరియు విప్లవ సంస్థలలోని కొన్ని శాఖలు, కొంతమంది సభ్యులు రాజకీయంగా దిగజారి పోవటానికి దోహదకారి అవు తుంది.

ఉదారవాదం అనేక విధాలుగా తలెత్తుతుంది.

ఒకవ్యక్తి తప్పు చేసినట్లు స్పష్టంగా తేలిపోయినప్పటికీ, ఆ వ్యక్తి తన పాత పరిచయస్తుడనో, తన పట్టణవాసుడనో, పాఠశాల మిత్రుడనో, దగ్గరి స్నేహితుడనో, తాను ప్రేమించే వాడనో, తన పాత సహచరుడనో, తన క్రింద లోగడ పనిచేసిన వాడనో, ఆ వ్యక్తితో సూత్రబద్ధమైన చర్చలకు దిగకుండా స్నేహ, సామరస్యాలను కాపాడుకొనేందుకై పరిస్థితులు గాడి తప్పటానికి అవకాశమివ్వడం. అందరితోను మంచిగా వుండాలనే తత్వంతో విషయాన్ని సమగ్రంగా పరిశీలించక పైపైన తడమటం. తత్ఫలితంగా సంస్థకూ, ఆ వ్యక్తికి కూడా నష్టం జరుగుతుంది. ఇది మొదటి తరహా ఉదారవాదం.

సంస్థకు, చురుకుగా తన నిర్మాణాత్మకమైన సూచనలను తెలియపరచకుండా చాటు మాటున బాధ్యతారహితమైన విమర్శలు చేయటం, ఇతరులకు ముఖాముఖిని ఏమిచెప్పకుండా చాటుమాటున చాడీలు చెప్పటం, సమావేశంలో ఏమి చెప్పకుండా, ఆ తర్వాత చెవులు కొరకటం. సమిష్టి జీవన సూత్రం పట్ల లెక్క లేకుండా విశృంఖలమైన సొంత పద్ధతితో వ్యవహరించటం. ఇది రెండో తరహా ఉదారవాదం.

తనమీద వ్యక్తిగతంగా ప్రభావం చూపని విషయాలను గాలికి వదలి వేయడం, తప్పు అని స్పష్టంగా తెల్సిన విషయాన్ని గురంచి కూడా సాధ్యమైనంత తక్కువగా మాట్లాడటం, లౌక్యంగా వుండటం, మరియు 'కేవలం మందలింపులు రాకుండా వుండటానికై అతిజాగ్రత్తగా వుండటం. ఇది మూడవ తరహా ఉదారవాదం.

ఆదేశాలను అమలు జరపకపోవటం, సొంత అభిప్రాయాలను అన్నింటికను మిన్నగా గౌరవించుకోవటం సంస్థలో ప్రత్యేకమైన స్థానం కొరకు డిమాండ్ చేయడం, కాని ఆ సంస క్రమశిక్షణను నిరాకరించడం. ఇది నాలుగో తరహా ఉదార వాదం.

ఐక్యత మరియు అభివృద్ధి కొరకు, పనిలో అభివృద్ధి కొరకు, పనిసరిగా జరగడానికై చర్చలలోకి దిగటం ద్వారా తప్పుడు భావాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికి బదులు, వ్యక్తిపరమైన దాడులకు పాల్పడటం, గిల్లికజ్జాలు పెట్టుకోవటం, వ్య క్తిగత ద్వేషాన్ని వెళ్ళగక్కడం లేక కక్ష సాధింపు కోరటం, ఇది ఐదో తరహా ఉదారవాదం.

తప్పు అభిప్రాయాలను వింటూ వాటిని ఖండించకుండా వదలి వేయటం, విప్లవ ప్రతిఘాతుక భావాలను విని కూడా రిపోర్టు చేయ్యక పోగా, ఏమి జరగనట్లు వాటిని సహించి పూరుకొనటం. ఇది ఆరో తరహా ఉదారవాదం.

ప్రజల మధ్య వుంటూ కూడా ప్రచారం, ఆందోళన కార్యక్రమాలు చేయక పోవటం, సభలలో మాట్లాడక పోవటం, వారి గురించి పరిశోధనలు, పరిశీలనలు చేయకపోగా వారి బాగోగులను గురించి పట్టించుకొనకుండా వారి మానాన వారిని వదలి వేయటం. తాను కమ్యూనిస్టుననే సంగతిని మరచి, కమ్యూనిస్టు కాని మామూలు వ్యక్తిలాగే ప్రవర్తించడం. ఇది ఏడో తరహా ఉదారవాదం.

ఒకవ్యక్తి, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమైన చర్యలను చేయడం చూచి కూడా ఆగ్రహపడక పోవటం, ఆ చర్యలకు బాధ్యుడైన వ్యక్తికి ఆ పనులకు పాల్పడకుండా నచ్చచెప్పడం గాని ఆపడం గాని చేయక పోవటం లేక ఆ విషయాలు ఆ వ్యక్తికి వివరించక పోవటం, ఆ వ్యక్తి తన పనులు కొనసాగనివ్వటానికి అనుమతి నివ్వటం. ఇది ఎనిమిదో తరహా ఉదారవాదం.

ఒక ఖచ్చిత పైన ప్లాను, డైరెక్షనూ లేకుండా ఏదో అర్ధమనస్కంగా పని చేయటం, ఏదో చెసినట్లు చెడిపోయినట్లు పనిచేస్తూ విషయాలు గాడి తప్పటానికి అవకాశమివ్వటం, పూజారిగా వున్నంత కాలం ఆ తలా, ఈ తలా అనే తేడా లేకుండా శఠగోపురం పెట్టటమే తనపని అన్న చందంగా వ్యవహరించటం. ఇది తొమ్మిదో తరహా ఉదారవాదం.

విప్లవానికి ఘనమైన సేవ చేసినట్లుగా తనకు తాను భావించడం, పెద్ద అనుభవజ్ఞుడనని గర్వపడటం, పెద్దపనులు విర్వహించటం చేతగాక పోయినా చిన్న పనులు స్వీకరించడానికి నిరాకరించడం, పనిలో బిర్లక్ష్యంగాను, అధ్యయనంలో వెనకపడటం. ఇది పదోతరహా ఉదాడి వాదం.

తన తప్పులేమిటో తనకు తెలిసి వుండి గూడా వాటిని సరిదిద్దు కొనటానికి ప్రయత్నించక పోవటం, స్వవిషయంలో ఉదారవాద వైఖరిని కలిగివుండటం. ఇది పదకొండో తరహా ఉదారవాదం.

ఇలాగే ఇంకా అనేకం పేర్కొనవచ్చు. అయితే ఈ పదకొండు ముఖ్య మైనవి. ఇవన్నీ ఉదారవాద రూపాలే.

విప్లవ సంస్థలలో ఉదారవాదం చాలా ప్రమాదకరమైంది. అది తొలిచివేసే స్వభావం గలది. ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంది. సంఘీభావాన్ని పాడుచేస్తుంది. కార్యశూన్యతను ప్రవేశ పెడుతుంది. తగాదాలను సృష్టించుతుంది. పకడ్బందీయైన నిర్మాణమూ, ఖచ్చితమైన క్రమశిక్షణా విప్లవ కార్యకర్తలకు లేకుండా చేస్తుంది. విధానాలు పూర్తిగా అమలు జరగకుండా ఆటంకంగా తయారౌతుంది. పార్టీ నాయకత్వాన గల సంస్థలకు తాను నడిపించు ప్రజలతో సంబంధం లేకుండా దూరంచేస్తుంది. ఆది అతి తీవ్రమైన తప్పుదోరణి.

పెటీ బూర్జువా స్వార్ధపూరిత మనస్తత్వం నుండి ఉదారవాదం ఉద్భవిస్తుంది. అది సొంత ప్రయోజనాలకు ప్రథమ స్థానమిచ్చి ఎంచుకొంటుంది. విప్లవ ప్రయోజనాలను రెండో స్థానానికి నెడుతుంది. ఆ విధంగా సిద్ధాంతంలోనూ రాజకీయంగానూ, నిర్మాణంలోనూ ఉదారవాదానికి దోవతీస్తుంది.

ఉదారవాదులు మార్క్సిస్టు సూత్రాలను వొట్టిపిడి సూత్రాలుగా ఎంచుతారు. మార్క్సిజాన్ని వారు అంగీకరించుతారు. అయితే దాన్ని ఆచరించడానికి గానీ, పూర్తిగా ఆచరించటానికి గానీ సిద్ధంకారు. తమ ఉదారవాదం స్థానంలో మార్క్సిజాన్ని వుంచటానికి వారు సిద్ధంకారు. ఆలాంటి వారికి వారి మార్క్సిజమూ వున్నది, కాని వారి ఉదారవాదం గూడా వున్నది. వారు మార్క్సిజం మాట్లాడుతూ ఉదారవాదాన్ని ఆచరిస్తారు. వారు యితరులకు మార్క్సిజం వర్తింపజేస్తూ తమకు మాత్రం ఉదారవాదాన్ని వర్తింప జేసుకొంటారు. ఈ రెండు వసువులనూ వారు తమవద్ద ఎల్లప్పుడూ నిల్వ చేసుకొని వుంటూ ఎప్పుడు ఏది అవసరమైతే దాన్ని వాడుతూంటారు. కొంతమంది మనస్సులు ఆ విధంగా పని చేస్తుంటాయి.

అవకాశ వాదం యొక్క మరో రూపమే ఉదారవాదం. అది మార్క్సిజంతో మౌలికంగానే భేదిస్తుంది. ఆది వ్యతిరేక స్వభావం గలది. ఆచరణలో శత్రువుకు సహాయపడే ప్రభావం దానికుంది. అందువల్ల ఉదారవాదం మన మధ్య జీవించి ఉండాలనే మన శత్రువు కోరుకుంటాడు. దాని స్వభావం అలాంటిది గాబట్టి విప్లవకారుల శ్రేణులలో దానికి స్థానం

(మిగతాది 26వ పేజీలో)

## చైనా విప్లవనేత, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ మావో 44వ వర్ధంతి సందర్భంగా జిల్లాల్లో నివాళులు

మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు, నవ చైనా నిర్మాత కామ్రేడ్ మావో 44వ వర్ధంతి సందర్భంగా తే. 09-09-2020 రాష్ట్ర వ్యాపితంగా పలుచోట్ల నివాళులు అర్పిస్తూ సభలు, సమావేశాలు జరిగాయి.

విజయవాడలో కామ్రేడ్ మావో 44వ వర్ధంతి సభ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆటోనగరులో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి కె.పొలారి, ఇఫ్టూ నగర నాయకులు దాది శ్రీనివాసరావు, హమాలీ ముఠా కార్మిక నాయకులు చెల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో మావో 44 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో మావో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ మాట్లాడారు.

విశాఖలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి వై.కొండయ్య, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, అరుణోదయ రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు కె.నిర్మల తదితరులు నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మావో 44వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ ధర్మాన్న భవన్‌లో నివాళులర్పించారు. మావో చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు చెప్పారు.

కన్నాపురంలో కామ్రేడ్ మావో 44వ వర్ధంతి సందర్భంగా కన్నాపురంలోని కామ్రేడ్ ధర్మన్న స్మారక భవనంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు వి.సద్గురు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు పి.శ్రీనివాస్ మాట్లాడారు.

ఏలూరులో సెప్టెంబర్ 9 జనచైనా అధినేత కామ్రేడ్ మావో 44 వ వర్ధంతి సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో జరిగిన సభలో సిపిఐ (ఎం.ఎల్) జిల్లా నాయకులు యు.వి మాట్లాడారు. నగర నాయకులు బద్దా వెంకట్రావు, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, సిహెచ్.నూకరాజు, మజ్జి శ్రీను, కోరాడ అప్పారావు, సింహాచలం, కొండా తదితరులు పాల్గొన్నారు.



















## సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకురాలు, శ్రీకాకుళోద్యమ యోధురాలు కామ్రేడ్ పైలా చందమ్మకు విప్లవ జోహార్లు!



సీనియర్ విప్లవ కమ్యూనిస్టు, శ్రీకాకుళోద్యమ యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ గారు నిన్న (23-9-2020) రాత్రి 7 గం॥కు విశాఖలో అమరులయ్యారు. ఆమె గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. కోవిడ్-19 కూడా సోకడంతో విశాఖలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

కామ్రేడ్ చంద్రమ్మ శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటంలో 16 వ ఏటనే పాల్గొన్నారు. దళ సభ్యురాలిగా వుంటూ విప్లవోద్యమ కృషి చేసారు. తనతోపాటు దళంలో పనిచేసిన కామ్రేడ్స్ పోలీసు ఎన్కౌంటర్లలో చనిపోయినా చంద్రమ్మ సంకల్పం చెక్కు చెదరలేదు. ఉక్కు మహిళగా ముందుకు సాగారు. ఉద్యమ క్రమంలోనే కామ్రేడ్ చంద్రమ్మకి పైలా వాసుదేవరావు గారితో వివాహమైంది. పోరాటం తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న స్థితిలో కామ్రేడ్ చంద్రమ్మ తనకు పుట్టిన బిడ్డను (నేడు ప్రముఖ జర్నలిస్ట్ అత్తలూరి అరుణ) పొత్తిళ్లలోనే పార్టీ నిర్ణయం మేరకు వేరే వాళ్లకు ఇచ్చివేసారు.శ్రీకాకుళ సాయుధ పోరాటాన్ని రాజ్యం తీవ్ర నిర్బంధంతో ఎన్‌కౌంటర్లు, అరెస్టులుతో అణిచివేయడానికి పూనుకుంది. ఆ స్థితిలో దెబ్బతిన్న ఉద్యమాన్ని పునర్నిర్మించడానికి చంద్రమ్మ ఇతర కామ్రేడ్స్‌తోపాటు తన వంతు కృషి చేసారు. ఈ క్రమంలోనే అరెస్టయ్యి విశాఖ సెంట్రల్ జైలులో సుమారు 14 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. జైలు నుండి విడుదలైన తర్వాత శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా ఉద్దానం ఏరియాలో రైతు-కూలీలు, ఆదివాసీల, మత్స్యకారుల సమస్యలపై ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నడిపారు. జీడీ పిక్కలకు మద్దతు ధర కోసం పోరాడటమేగాక, జీడిపిక్కల పరిశ్రమలలోని కార్మికుల సమస్యలపై కూడా ఆందోళనలు చేశారు.

ప్రజాపంథా, జనశక్తి, న్యూడెమోక్రసీ పార్టీలలో శ్రీకాకుళం జిల్లా నాయకురాలు గానూ, అఖిల భారత రైతు-కూలీ సంఘం నాయకురాలుగాను బాధ్యతలు నిర్వహిస్తూ విప్లవోద్యమ నిర్మాణ కృషిచేశారు. ప్రస్తుతం సి.పి.ఐ (ఎం.ఎల్) రైజింగ్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 72 సంవత్సరాల వయసులో 55 సంవత్సరాల జీవితాన్ని విప్లవోద్యమం కోసం వెచ్చించి చివరి వరకూ ఆశయ సాధనకై అంకితమైన ధన్యజీవి కామ్రేడ్ చంద్రమ్మ. కామ్రేడ్ పైలా చంద్రమ్మకు అరుణారుణ జోహార్లు!

**24.9.2020, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఆం.ప్ర.రాష్ట్ర కమిటీ**

## బూటకపు స్వాతంత్ర్యాన్ని నిరసిస్తూ నిడదవోలులో సదస్సు



సి.పి.ఐ. (ఎం.ఎల్) న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో "భారత స్వాతంత్ర్య పరిణామాలు" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో సి.పి.ఐ. (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఇ.గ్రీష్మకుమార్, ఐ.ఎఫ్.టి.యు అధ్యక్షులు తీపర్తి వీర్రాజు తదితరులు మాట్లాడారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## కరోనా కారణంగా సంక్షోభంలో పడిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి!

# యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చొద్దు!

## ప్రభుత్వరంగాన్ని ప్రైవేటురంగానికి అప్పగించొద్దు!

# 2020 సెప్టెంబర్ 5న దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించండి!

**- ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ పిలుపు**

కరోనా విపత్తు కారణంగా కార్మిక జీవితాలు సక్షోభంలో పడ్డాయి. దేశవ్యాపితంగా నగరాలలో, పట్టణాలలో, పారిశ్రామికవాడలలో, ప్రాజెక్టుల నిర్మాణప్రాంతాల్లో పనిచేస్తూ వచ్చిన నిర్మాణరంగ కార్మికులందరూ లాక్‌డౌన్ కారణంగా పనులు కోల్పోయారు. నేటికీ కూడా అందరికీ పనులు దొరకటం లేదు. వారిని వారు నివశిస్తున్న ప్రాంతాల నుండి గెంటివేశారు. దానితో నడుచుకుంటూనే వారి గ్రామాలకు చేరుకున్నారు. ఆ క్రమంలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. ఒక ప్రణాళిక లేని లాక్‌డౌన్ విధించిన కారణంగా వలస కార్మికులందరూ బాధితులుగా మారారు. అప్పటికే గ్రామాల్లో నివశిస్తున్న శ్రామికులకు, లాక్‌డౌన్ కారణంగా తిరిగి గ్రామాలకు చేరుకున్న శ్రమజీవులకు కూడా బతకడానికి పని లభించని పరిస్థితి దాపురించింది. మార్కెట్‌యార్డుల్లో, రవాణాకేంద్రాల్లో అప్పటివరకు కళాసీలుగా, హమాలీలుగా బతుకులీడ్చుకొచ్చిన కార్మికులందరూ పనులు కోల్పోయారు. ఏ ఆదాయం లేకుండా మిగిలారు. సరుకులు మార్కెట్‌కు వస్తేనే ఉపాధి. కానీ వాటిని నిలుపుదల చేసారు. కాబట్టి కూలీ లేని పరిస్థితి ఏర్పడింది. ఆటోరిక్షా కార్మికులు పనులు కోల్పోయి, తాముంటున్న ఇళ్ళకు అద్దెలు కట్టుకోలేని పరిస్థితి, తాము చేసిన ఫైనాన్సు అప్పులకు నెలావారీ కిస్తీలు కట్టలేని పరిస్థితి, తినటానికి తిండి దొరకని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వాయిదాల చెల్లింపులను మాత్రమే పొడిగించి, ప్రభుత్వం ఆ కాలానికి కనీసం వడ్డీని కూడా మాఫీ చేయలేదు. స్వయంఉపాధి ద్వారా జీవిస్తున్నవారు కూడా తమ ఉపాధిని కోల్పోయారు.

అసంఘటితరంగం మీద ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది కార్మికులు గత 5 నెలల కాలంగా తమ బతుకులు కోల్పోయి దుర్భరమైన జీవన పరిస్థితల నెదుర్కొంటున్నారు. దేశంలో దాదాపు 11 కోట్ల మంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలు లాక్‌డౌన్ కారణంగా మూతపడటంతో వారందరూ పనులు కోల్పోయి, దారుణపమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ఇప్పటికీ కూడా వాటిలో ఇంకా చాలా పరిశ్రమలు తిరిగి ప్రారంభం కాలేదు. దానితో కార్మికులంతా పనుల్లేకుండా అయిపోయారు. కొన్ని పరిశ్రమల, షాపులు-దుకాణాల యజమానులు మార్చి, ఏప్రిల్ నెల జీతాలను కూడా చెల్లించని దృష్టాంతాలు ఉన్నాయి. కొంతమందికి నాలుగోవంతు వేతనాలే చెల్లించారు.

కొన్ని అంచనాల ప్రకారం ఇప్పటికే ఉన్న నిరుద్యోగ సైన్యంలోకి మరో 12.2 కోట్ల మంది నిరుద్యోగులు చేరినట్లుగా తెలుస్తున్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ) అంచనాల ప్రకారం 40 కోట్లమంది పేదరికంలోకి నెట్టబడ్డారు. అయితే ఇదే సమయంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి పెద్దఎత్తున మినహాయింపులు ఇచ్చింది. లక్షల కోట్ల రూ॥లు వారికి ధారాదత్తం చేసింది. కానీ ఉపాధి కోల్పోయిన, వేతనాలు లభించకపోయిన కార్మికుల బతుకుల అసరాలు గురించి కనీసం పట్టించుకోలేదు. ***అందుకే రాబోయే 6 నెలలపాటు నెలకు 10 వేల రూ॥ల చొప్పున కార్మికుల బ్యాంకు ఖాతాలలోకి నగదు జమ చేయాలని ఐ.ఎఫ్.టి.యు డిమాండ్ చేస్తున్నది.***

వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులలో లాక్‌డౌన్ భయోత్పాతాన్ని సృష్టించింది. కానీ ప్రభుత్వాలు కరోనా విపత్తును ఒక అవకాశంగా తీసుకొని తన ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ఎజెండాను చాలా దూకుడుగా ముందుకు తెచ్చారు. అందులో కార్మిక చట్టాల తిరోగమన సవరణ కూడా ఉంది. కేంద్ర కార్మికమంత్రి 2020వ సంవత్సరాన్ని కార్మిక చట్టాల సవరణ సంవత్సరంగా ప్రకటించాడు. ఆ సవరణలన్నీ కార్మికవర్గ హక్కులని హరించేవే. యాజమాన్యాలు తమ శ్రమదోపిడీని యధేచ్ఛగా కొనసాగించడానికి అవకాశం కల్పించేవి. చాలా కాలం క్రితమే ఈ తిరోగమన సంస్కరణల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, గత 6 సంవత్సరాల కాలంలో 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చటం ద్వారా ఊపందుకున్నాయి.

వేతనాల కోడ్‌ని గత సంవత్సరం ఆగస్టులోనే నోటిఫై చేసారు. దానిని ఆచరణలోకి తేవడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూల్స్ తాలుకా డ్రాఫ్టుని విడుదల చేసింది. వేతనకోడ్‌గానీ, రూల్స్‌గానీ ఏవీ కూడా కార్మికుల కష్టాలను తీర్చేవిగా లేకపోగా యాజమాన్యాలకు మరింత దోచుకోవటానికి అవకాశం కల్పించేవిగా ఉన్నాయి. కనీస వేతనాన్ని నిర్ణయించటానికి చేసే లెక్కల్లో, ఆహారానికి-బట్టలకు ఎంత కేటాయించారో దానిలో ఇంటి అద్దెకు 10 శాతమే కేటాయించి అత్యంత లోపభూయిష్టంగా రూపొందించారు. కార్మిక అధికారులు నిర్వహించాల్సిన తనిఖీలను రద్దుచేసారు. కార్మిక అధికారులను ఇకనుండి ఫెసిలిటేటర్లు (సులభతరం చేయువారు)గా పిలుస్తారు. పని స్థలాలను కార్మిక అధికారులు తనిఖీ చేయకుండా యాజమానులే తమ స్వంత ధృవీకరణతో ఆన్‌లైన్ ద్వారా పంపవచ్చు. యాజమానులు వారి ఉల్లంఘనలను వారే కప్పిపుచ్చుకొనే అవకాశం కల్పించారు. ఉల్లంఘనలకు ఎలాంటి ఫెనాల్టీ (అపరాధ రుసుం) చెల్లించనక్కర్లేదు. జైలు శిక్షలు అసలే వుండవు.

పారిశ్రామిక సంబంధాలు కోడ్‌గా తెస్తున్న కోడ్ కార్మిక చట్టాల సవరణలో చాలా ముఖ్యమైనది రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టనున్నారు. ప్రపంచ బ్యాంకు, దేశంలోని కార్పొరేట్‌శక్తులు, బహుళజాతి కంపెనీలు చాలా కాలంగా పారిశ్రామిక సంబంధాలలో మార్పులు చేయమని కోరుతూ వచ్చారు. ఇప్పటికే కార్మిక, పారిశ్రామిక చట్టాలున్నప్పటికీ శ్రామిక మార్కెట్‌ని స్వేచ్ఛగా దోచుకుంటునారు. రానున్న మార్పులతో వారి దోపిడి మరితంగా పెంచుకోనున్నారు. ఇప్పుడు రానున్న పారిశ్రామిక సంబంధాల (ఐ.ఆర్) కోడ్ అలాంటి స్వేచ్ఛను యజమానులకు కల్పిస్తుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లుగా, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకు 100కు పైబడి కార్మికులు వున్న సంస్థలు వారిని తొలగించేటపుడు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలనే నిబంధనను 300కు పైబడి కార్మికులను అని మార్పు చేసాయి. పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే సునాయాసంగా కార్మికులను తొలగించవచ్చు. పరిశ్రమలను వారికి నచ్చినట్లు మూసేసుకోవచ్చు. అంతేగాకుండా గోస్లో, మూకుమ్మడి క్యాజువల్ సెలవులను సమ్మెగా పరిగణించినట్లుగానే, మరికొన్ని చట్టపరమైన పోరాటరూపాలను కూడా సమ్మెగా పరిగణించేటట్లు మార్చారు.

కాంట్రాక్టు కార్మిక చట్టంతోపాటు 13 చట్టాలను వృత్తి సంబంధ భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్‌గా మార్చారు. ఇదీ కూడా కార్మికుల ప్రయోజనాలు కల్పించడం కంటే, యజమానులకు లాభాలు చేకూర్చడంపైనే దృష్టి సారించింది. రికార్డుల నిర్వహణా బాధ్యతను ఇప్పటివరకు కాంట్రాక్టు కార్మిక చట్టం యజమానిపైనా, కాంట్రాక్టర్‌పైనా

(మిగతాది 16వ పేజీలో )

## జంగారెడ్డిగూడెం డివిజన్‌లో మృత్యుకూపాలుగా మారిన రహదారుల మరమ్మత్తులకై సాగిన ఆందోళనోద్యమం

పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారులు మరియు ఏజేన్సీ పరిధిలోని రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా తయారైంది. వర్షాకాలం వస్తే వరి మళ్ళ తీరు మారుతున్నాయి. వేసవి కాలం వస్తే దుమ్ము దూళీలతో సుడిగాలులు వచ్చినప్పుడు తారు రోడ్లు పరిస్థితి అత్యంత దారుణంగా మారుతున్నది. నిలువు లోతు గోతుల మయమైన రోడ్ల వల్ల ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురై వందలాది మంది వికలాంగులుగా మారి మూలన పడుతున్నారు. కొంతమంది ప్రాణాలు పోయి వారి కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయి. కానీ ఈ రోడ్లకు పాలకులు నిధులు కేటాయించకుండా కనీసం మరమత్తులు (ప్యాచీవర్క్) కూడా చేయకుండా చేతులెత్తేశారు. ధ్వంసమైన రోడ్లను బాగు చేస్తామని, రహదారుల సౌకర్యాన్ని మెరుగు పరుస్తామని హామీలిచ్చి, అధికారం చేతికొచ్చిన తర్వాత వాటిని అటుకు ప్రజలకి ఎగనామం పెట్టారు. ఇచ్చిన హామీలన్నీ బూటకంగా మారాయి.

ధ్వంసమైన రోడ్లను బాగుచేయాలని, ఏజేన్సీలోని కొండ కాల్వలకు లోలెవల్, హైలెవల్ వంతెనలు నిర్మించాలని ఆర్డిఒ, ఎమ్మార్వో, ఐ.టి.డి.ఏ పి.ఓ లకు అనేక మార్లు వినతి పత్రాలు సమర్పించినా, సమస్యను పరిష్కారించక పోవడంతో అఖిల పక్షం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న జంగారెడ్డిగూడెం ధర్మన్న మెమోరియల్ హాలులో దశల వారి కార్యచరణ రుపొందించుకోవడం జరిగింది. ఆందోళనా కార్యక్రమంలో భాగంగా తే. 7-09-2020న జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం, గోపాలపుం, కొయ్యలగూడెం, టి.నర్సాపురం మండల కేంద్రాలలో తాశీల్దారు కార్యాలయాల ముందు ధర్నాలు జరిపి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. జాతీయ రహదారుల దిగ్బంధనం కార్యక్రమంలో బాగంగా తే. 10-09-2020న జీలుగుమిల్లి హైవేపై, జంగారెడ్డిగూడెం హైవేపై, కొయ్యలగూడెం హైవేపై రాస్తా రోఖో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జీలుగుమిల్లి నుండి ఏజేన్సీ మీదుగా పోలవరం వరకు తే. 12-09-2020న జీలుగువమిల్లి, విప్పలపాడు, రామరావు సెంటర్ దొరమామిడి, బుట్టాయిగూడెం, నందాపురం, కన్నాపురం, దొండపూడి సెంటర్లలో నిరశన ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది.

C.PI (M-L) న్యూడెమోక్రసీ, C.P.M,U. C.P.M ఉమ్మడి కార్యాచరణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో 50మంది నుండి 125మంది వరకు ప్రజలు పాల్గొన్నారు. ఐక్య కార్యచరణ ఫలితంగా రోడ్ల మరమత్తులకు రోడ్లు కొలతలు వేశారు. వేసిన కొలతల రోడ్లకు నిధులు వెంటనే మంజూరు చేయాలని, మరమత్తు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.







## రాష్ట్రంలో దళితులపై పెచ్చుపెరిగిన దాడులు, హత్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు

రాష్ట్రంలో దళితులపై దాడులు పెచ్చు పెరుగుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కోడలి గ్రామ దళితుడు ఇండుగమిల్లి వరప్రసాద్ కు శిరోముండనం చేయడం, మధురపూడి దళిత బాలికను 12 మంది నిర్బంధించి వారాల తరబడి అత్యాచారం చేయడం, అనంతపురం జిల్లాలో భూమి తగాదాలో దళితులను చంపడం, గుంటూరు జిల్లాలో అప్పు తీర్చలేదని ఎస్టీ మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపడం, పులగుర్తలో ఎరుకల ఇళ్లను ప్రొక్లైన్‌తో ధ్వంసం చేయడం తదితర ఘటనలు వరుసగా సాగాయి. కానీ ప్రభుత్వం దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించడం లేదు. దళితులపై, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళనలు జరిగాయి.

**కాకినాడ :** దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా ఆగస్ట్ 15 బూటకపు స్వాతంత్రాన్ని నిరసిస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, దళిత, పౌరహక్కుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తే. 15-8-2020న తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ .కె .ఎమ్. ఎస్ నేతలు వి. రాజబాబు, పీ బసవయ్య, దళిత నేత తలారి రాజు, పీ.వై.ఎల్ జిల్లా నాయకులు మల్లవరపు రాజు పి.డి.ఎం నేత గంగరాజు, ఐ.ఎఫ్.టి.యు నేతలు మాగాపు రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**కొవ్వూరు :** తే. 13-8-2020 స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద రాష్ట్రంలో దళితులపై జరుగుతున్నటువంటి దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సి.ఎల్.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు నక్క వెంకటరత్నం, పీ.ఓ.డబ్ల్యూ నాయకురాలు ఈమని మల్లిక, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఈమని గ్రీష్మ కుమార్, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు మహర్షి, పీవోడబ్ల్యూ నాయకురాలు పి.నాగమణి, కె.సుశీల, ఐ.ఎఫ్.టి.యు నాయకులు చీర అప్పారావు పిడిఎస్యు నాయకులు బి.మహేంద్ర, హర్షవర్ధన్ పాల్గొని ప్రసంగించారు

**తిరుపతి :** ఏరిపేడు మండలం, చింతలపాలెం, మరాఠి కాలనీలో షికారిబబ్లు హత్యాఘటనపై తే. 14-8-2020న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వెంకటరత్నం జిల్లా నాయకులు ఆర్.వెంకయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటయ్య, పీడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సాధిక్, దశరథరయ్యలు పర్యటించి, స్థానిక షికారిలను, బబ్లు కుటుంబ సభ్యులను పరామర్శించి జిల్లా కలెక్టర్ వెంటనే పునుకొని, గిరిజనులైన షికారీల పట్టా భూమిని వారికి స్వాధీనం చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.


కాకినాడ


కొవ్వూరు


చిత్తూరు జిల్లా

# సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజాస్వామికవాది ప్రశాంత్ భూషణ్‌కి మద్దతుగా ఆందోళన

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజాస్వామికవాది ప్రశాంత్ భూషణ్‌కు కోర్టు ధిక్కార నేరం కింద తే.20-8-2020 సుప్రీంకోర్టు శిక్ష విధించదానికి వ్యతిరేకంగానూ, సుప్రీంకోర్టు తన తీర్పును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాపితంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు జరిగాయి.

కాకినాడలో ఐ.ఎఫ్.టి.యు, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్, పి.డి.ఎం, దళిత, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా నాయకులు వి.రాజబాబు, బసవయ్య, దళిత నేతలు తలారి రాజు, కోటి చిన్నరాజు, నాయకులు మాగాపు రాజు, అంజి, భైరవ స్వామి, పి.వై.ఎల్ జిల్లా నాయకులు మల్లవరపు రాజు, పి.డి.ఎం నేత గంగరాజు, జె.చంటి పాల్గొన్నారు. విజయవాడలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ఎమ్.ఆంజనేయులు, విరసం నాయకులు అరసవల్లి కృష్ణ, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ, ఇఫ్టూ-పి.ప్రసాదరావు పాల్గొన్నారు. ఏలూరులో ఐ.ఎఫ్.టి.యు, పి.డి.ఎస్.యు.ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రశాంత్ భూషణ్ ఫోటోలతో, ప్లేకార్డులతో నినాదాలు చేశారు. విశాఖలో పౌర, ప్రజా సంఘాలు, న్యాయవాద సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎ.పి.సి.యల్.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.పి.సుబ్బారావు, ఐ.యఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వేంకటేశ్వర్లు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు పూర్ణిమ, సీపీఐ నగర కార్యదర్శి పైడిరాజు, సిపిఐ (యం.యల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వై కొండయ్య, ఎ.ఐ.టి.యు.సి నాయకులు వామన మూర్తి, పి.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షులు యస్.వెంకట లక్ష్మీ, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కె నిర్మల, ఎ.ఐ.టి.యు.సి రెహమాన్, ఐ.యఫ్.టి.యు పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి, కొవ్వూరులలో కూడా ఆందోళనా కార్యక్రమాలు జరిగాయి. సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియ కమిటీ ప్రశాంత్ భూషణ్‌కి శిక్షని ఖరారు చేయడాన్ని ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసింది.


విజయవాడ


ఏలూరు


కాకినాడ


కొవ్వూరు



రాజమండ్రి





విశాఖపట్నం

(14వ పేజీ తరువాయి)

ఇరువురిపైనా ఏదైతే బాధ్యతను మోపిందో, దానిని ఈ కోడ్‌లో రద్దుచేసారు. ***సారాంశంలో, 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్‌లుగా మార్చటం ద్వారా యాజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చేవిగానూ, కార్మిక హక్కులపై దాడి చేసేవిధంగానూ ఉన్నాయి. ప్రభుత్వం చేస్తున్న సులభతర వ్యాపారం అనే నినాదానికి అనుగుణ:గా ఈ మార్పులున్నాయి. అందువల్ల దేశంలో బిజెపి ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు కార్మికవర్గానికి వినాశకారిగా ఉన్నాయి కాబట్టి, 2020 ని కార్మికవర్గ పోరాటాలను తీవ్రపరిచే సంవత్సరంగా పరిగణించాలి.***

దేశ ప్రజల ఆర్థిక వనరులు, ప్రభుత్వ ఆస్తులు డిస్కౌంట్ రేట్లలో అమ్మకానికి సిద్ధం చేసారు. దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధివైపు నడిపించటానికీ, ఉపాధి అవకాశాలను కల్పించటానికీ, ప్రతీ దాంట్లోకి విదేశీ పెట్టుబడిని ఆహ్వానించాలని పాలకులు అంటున్నారు. ఆత్మ నిర్భర్ (స్వావలంభన) గురించి పెద్దగా గావుకేకలు ఒకవైపు పెడుతూనే, మరొకవైపు విదేశీ పెట్టుబడికి, మీకేమీ భయమక్కర్లేదనీ, మీ మీదనే ఆధారపడ్డామని భరోసాని పాలకులు ఇస్తున్నారు. ప్రజల ఆస్తులు ఏవైతే ప్రభుత్వరంగం రూపంలో ఉన్నాయో, వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడానికి పూనుకుంటున్నారు. ప్రపంచబ్యాంక్, విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులు వ్యాపారాలను గానీ, ఆర్థిక వ్యవస్థ పగ్గాలను గానీ ప్రభుత్వ చేతుల్లో వుండరాదని చేస్తున్న వాదనకు అనుగుణంగా ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందుకే ప్రభుత్వ ఆస్తులనన్నింటినీ పళ్ళెంలో పెట్టి వాళ్ళకు అప్పజెప్పుతున్నారు. ప్రభుత్వం ఇప్పుడు ఆ పనినే చేస్తున్నది. మే నెలలో ఆర్థిక మంత్రి ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన సందర్భంలో ఒక ప్రకటన చేసారు. వ్యూహేతర ప్రభుత్వరంగ పరిశ్రమలను, వ్యూహాత్మక ప్రభుత్వరంగ పరిశ్రమలలోని నాలుగింటిని మినహాయించుకొని మిగతా వాటినన్నింటినీ ప్రైవేటీకరిస్తామని ప్రకటించారు.

రైళ్ళు, రైలు మార్గాలు ప్రైవేటీకరణ వేటుకు బలి అయ్యాయి. లాభాలను సమకూర్చిపెట్టే బిపిసిఎల్, సెయిల్, షిప్పింగ్ కార్పొరేషన్ తదితర సంస్థలు ప్రైవేటీకరణకు గురిఅవుతున్నాయి. కానీ స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు వీటిని కూడా ఎందుకు అప్పజెప్పుతున్నారు? అవి ఏమన్నా నష్టాల్లో ఉన్నాయా? లాభాలలో వున్న ప్రభుత్వ రంగ కంపెనీలను కూడా ప్రైవేటీకరణ చేస్తున్నరంటే లాభనష్టలతో వారికి నిమిత్తం లేదని అర్థం. ప్రభుత్వం దృష్టిలో గొప్ప వజ్ర, వైడూర్యాలుగా పరిగణించే బిపిసిఎల్, మహారత్న కంపెనీ ఏరకంగా ప్రైవేటీకరించబడ్తుంది? సంవత్సరానికి 35 వేల కోట్ల రూ॥లు లాభాలు గడిస్తూ, సం॥నికి 19,603 కోట్ల రూ॥లను పన్నులుగానూ, 9వేల కోట్ల రూ॥లను డివిడెండ్లుగా ప్రభుత్వానికి ముట్టజెప్పుతున్న ఈ కంపెనీని ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. అదే సందర్భంలో ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లక్షా నలభై కోట్ల రూ॥లకు పైగా మినహాయింపులు ఇచ్చింది. ***ప్రభుత్వరంగ సంస్థల యొక్క ఈ ప్రైవేటీకరణ ప్రజల ఆస్థులను లూటీ చేయడమే. ఆ సంస్థల్లో కాంట్రాక్టీకరణ ద్వారా కార్మికులపై దోపిడి సాగిస్తూ రెండు విధాలుగా దోపిడీ సాగిస్తున్నది.***

- ***దేశ సంపదను బడా పెట్టుబడీ దారులకు కట్టబెట్టే ఈ క్రమాన్ని ప్రతిఘటించాలి.***
- **మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి!**
- **కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్‌లుగా మార్చడాన్ని నిరసించండి!**

**భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ** ***తే.27-08-2020***

# కేంద్రప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు – జిల్లాల్లో అమలు

కరోనా సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని కేంద్రప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలు చేపట్టడాన్ని నిరసిస్తూ, సెప్టెంబర్ 5న దేశ వ్యాపిత ఆందోళనకు ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు ఇచ్చింది. ఈ పిలుపుననుసరించి రాష్ట్రంలోని ఇఫ్టూ జిల్లా, నగర కమిటీల ఆధ్వర్యంలో కార్మికవర్గం ధర్నాలు నిర్వహించారు. ఆయా చోట్ల ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను మార్చడం, రైతు వ్యతిరేక బిల్లులు తీసుకొనిరావడం, విద్యుత్ బిల్లు 2020 తెచ్చి సబ్సిడీలను రద్దు చేయపూనుకోవడం, విద్యా రంగంలో తిరోగమన మార్పులు చేయడం , ఉద్యోగుల ముందస్తు రిటైర్మెంట్ పాలసీ వంటి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూనే మరోప్రక్క కార్పొరేట్లకు వేలకోట్ల రాయితీలను కేంద్రం అందిస్తున్న వైనాన్ని ఖండించారు. ప్రభుత్వాలు తమ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు. కరోనా విపత్తుకు గురై ఉపాధి కోల్పోయిన ప్రతి కార్మిక కుటుంబానికి నెలకు 10 వేల రూపాయిల చొప్పున కరోనా భృతి ఇవ్వాలని, కరోనా వ్యాక్సిన్ వచ్చే వరకు ఫైనాన్స్ బాకీల చెల్లింపులకు మారిటోరియం ప్రకటించడం తోపాటు వాటిపై వడ్డీలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీరించరాదని కోరారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై నిరంతరం కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు.



తిరుపతి



డోన్



ఎమ్మిగనూరు



గుంతకల్



విజయవాడ



నూజివీడు



అన్నవరం



ఏలూరు



తాడేపల్లిగూడెం



జంగారెడ్డిగూడెం



బుట్టాయగూడెం



కన్నాపురం



కొవ్వూరు



రాజమండ్రి



కాకినాడ (మిగతా ఫొటోలు 18వ పేజీలో)

## పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఐక్య ఆందోళన

పారిశ్రామిక ప్రమాదాలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగాయి. విశాఖపట్నం లో వరుసగా ఆరు ప్రమాదాలు జరిగాయి. కార్మికులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. విజయవాడ స్వర్ణ ప్యాలెస్ ప్రమాదంలో కూడా పది మంది చనిపోయారు. ప్రభుత్వాల వైపు నుంచి తీవ్ర వైఫల్యం జరుగుతుంది. ప్రమాదాలు జరిగిన తర్వాత నష్టపరిహారాలు ప్రకటించడం మాత్రమే కాకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు ఆందోళనా కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి.

ఈ రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఆగస్టు 13న విజయవాడ, ఏలూరు, విశాఖ, విజయనగరం తదితర నగరాలలో ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలకు యాజమాన్యాల లాభాపేక్ష, నిర్లక్ష్యం కారణమని విమర్శించారు. అటువంటి యాజమాన్యాలపై హత్యయత్నంతో సమానమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా ప్రమాద కరమైన పరిశ్రమలను జనావాస ప్రాంతాలకు దూరంగా తరలించాలని కలుష్యకారక పరిశ్రమలను మూసివేయించాలని కూడా డిమాండు చేశారు. ఈ మేరకు ఫ్యాక్టరీ ఇన్స్పెక్టరీ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు.


విశాఖపట్నం


విజయనగరం



ఏలూరు


విజయవాడ

## సి.ఎన్.జి గ్యాస్ పై పెంచిన వ్యాట్ టాక్సును రద్దుకై ఇఫ్టూ ఆటో కార్మికుల ధర్నా



మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ పై వ్యాట్ టాక్స్ 10 శాతం అదనంగా పెంచడాన్ని నిరసిస్తూ తే.15-9-2020న విజయవాడలో ఇఫ్టూ అద్వర్యంలో జరిగిన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం IFTU అధ్యక్షులు దాది శ్రీనివాసరావు అన్నారు. IFTU నాయకులు ముని శంకర్, ఏ.కామేశ్వరరావు, రఫీ, యాదగిరిలతో పాటు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

(ఫొటోలు 18వ పేజీ తరువాయి)


విశాఖ సిటీ



విశాఖ-గాజువాక



కొత్తవలస



విశాఖ-మధురవాడ



విశాఖ-నాయుడుతోట



విశాఖ-పాపయ్యపాలెం



నెల్లిమర్ల



సాలూరు


శ్రీకాకుళం

# క్విట్ ఇండియా రోజు ఆగస్టు 9న సేవ్ ఇండియాగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుననుసరించి వివిధ జిల్లాలో జరిగిన ఆందోళనలు

కరోనా వైరసతో దేశమంతా కల్లోలమయంగా తయారయ్యింది. సాధారణ, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి అకస్మాత్తుగా తలక్రిందులుగా మారింది. 50 కోట్ల మంది ప్రజలు అత్యంత పేదరికంలోకి నెట్టబడ్డారు. లాక్ డౌన్ కాలంలో మూసివేసిన సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలలో 35 శాతం వరకు ఇప్పటికి మొదలు కాలేదు. కొత్తగా 25 కోట్ల మంది కార్మికులు, ఉ ద్యోగ వర్గాలు నిరుద్యోగులుగా మారారు. స్వయం ఉపాధి పొందే ఆటో, మోటారు, హమాలీ, బి.వో.సి తదితర కార్మికుల పరిస్థితి అత్యంత దయానీయంగా తయారైంది. లాక్ డౌన్ కాలానికి యాజమాన్యాలు జీతాలు చెల్లించపోయినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వ్యవసాయ కార్మికులకు, ఉపాధి హామీ పనులు నత్తనడకన నడుస్తున్నాయి.

గతంలో నష్టాల పేరుతో చాపక్రింద నీరులా ప్రైవేటీకరణ చర్యలను కేంద్రం చేసేది. కార్పొరేట్ల సేవ కారణంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. దీనిని చక్కదిద్దే పేరుతో, నిధుల సమీకరణ కోసమంటూ బాహటంగానే లాభాలు వస్తున్న పి.ఎస్.యూ లను అదే కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్నది. కార్పొరేట్లకు నిధులు మళ్ళించే లక్ష్యంతో పెట్రో, డీజిల్ రేట్లను ప్రభుత్వ పన్నులతో వాస్తవ ధర కంటే రెట్టింపు చేసింది. రోజురోజుకు ధరలు పెంచుతూపోతున్నది. ఈ నేపధ్యంలో జాతీయ కార్మిక సంఘాల పిలుపుపై ఆగస్టు 9న ఈక్రింది డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాపితంగా IFTU, CITU, AITUC తదితర సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ఆందోళనలతో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్లు :

1) ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. 2) కరోనా నివారణ చర్యలతో పాటు ఆటో, మోటారు, హమాలీ, షాపు వర్కర్స్, క్వారీ & క్రషర్స్ తదితర అసంఘటితరంగ పేద కార్మిక కుటుంబాలకు రూ.10/-వేల చొప్పున 6 నెలలు అందించాలి. 3) 8 గంటల పనిని 12 గంటలుగా మార్పులు, తదితర కార్మిక చట్టాల సవరణలను రద్దు చేయాలి. 4) స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 4వ తరగతి జీతభత్యాలు అందించాలి. 5) పారిశ్రామిక ప్రమాదాలను జరగకుండా ప్రభుత్వం ఫ్యాక్టరీస్ ఇన్ స్పెక్టర్ వ్యవస్థను పటిష్టపరచాలి. ప్రమాదాలను హత్యా నేరాలుగా గుర్తించి నేరస్థ యాజమాన్యాలకు కఠిన శిక్షలు విధించాలి. 6) వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే మూడు బిల్లులను ఉపసంహరించాలి. 7) ఆటో,మోటారు లారీ రంగాల కార్మికుల ఋణ వాయిదాల చెల్లింపులకు మరో 6 నెలలు మారిటోరియం ఇచ్చి, వడ్డీలను పూర్తిగా మాఫీ చేయాలి. ప్రభుత్వ టాక్స్ లను ఈ ఏడాది రద్దు చేయాలి. 8) ఇసుక పాలసీ, కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలి. 9) పెట్రో, డీజిల్ ధరలు తగ్గించాలి. వాటిని జి.ఎస్.టి పరిధిలోకి తీసుకొనిరావాలి. 10) లాక్ డౌన్ కాలానికి కార్మికులకి వేతనాలు చెల్లించాలి, ఉద్యోగాల నుండి తొలగింపులను ఆపాలి. 11) ఉపాధి హామీ పనులను, కూలి రేటును రెట్టింపు చేయాలి. పట్టణాలలో కూడా ఉపాధి హామీ పనులు అమలు చేయాలి. 12) పి.యం కేర్ ఫండ్ ను కరోనా నివారణా చర్యలకై రాష్ట్రాలకు విడుదల చేయాలి.

**భారత కార్మిక సంఘాల సమాఖ్య – ఆం.ప్ర.**



కాకినాడ


సాలూరు



పార్వతీపురం



విశాఖపట్నం


మధురవాడ


పెందుర్తి



గాజువాక



నెల్లిమర్ల


తిరుపతి



ఏలూరు

(మిగతా ఫోటోలు 20వ పేజీలో)

# వై.ఎస్.ఆర్ కడప జిల్లాలోకి తొలిసారిగా ఇఫ్టూ ప్రవేశం – జనరల్‌బాడీలో కమిటీ ఎన్నిక






ఈ రోజు 2020 ఆగస్టు 25న వై ఎస్ ఆర్ కడప జిల్లా, కడప ప్రెస్ క్లబ్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా ఆవిర్భావ సభ జరిగింది, గతంలో అనేక సంవత్సరాల పాటు కార్మిక రంగంలో పని చేసిన అనుభవజ్ఞులైన నాయకులు, కార్యకర్తలతో పాటు కార్మికులు కూడా ఈ సభకు హాజరయ్యారు. ఈ సభకు కడప జిల్లా సీనియర్ కార్మిక నాయకులు డబ్ల్యూ. రాము గారు అధ్యక్షత వహించారు. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె. పోలారి, రాష్ట్ర కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, అనంతపూర్ జిల్లా ఐ.ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉపేంద్ర, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ సభ్యులు, అంగన్వాడీ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు జి.భారతి, ఆశా వర్కర్స్ ఫెడరేషన్ చిత్తూర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జె.గంగాదేవి, మధ్యాహ్న భోజన నాయకులు పి. సత్తార్, ఏ.ఐ.ఎం.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకటరత్నం, ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు రామిసెట్టి వెంకయ్య, కడప జిల్లా ఆశా, అంగన్వాడీ నాయకురాలు జె. గంగావతి, భవన నిర్మాణ రంగ జిల్లా నాయకుడు రాధాకృష్ణ, అడ్వకేట్ చిన్నప్ప సభను ఉద్దేశించి మాట్లాడారు.

అంచనాలకు మించి జిల్లాలో వివిధ కేంద్రాల నుంచి, సుదూర ప్రాంతాల నుండి కూడా సభకు హాజరయ్యారు. ఆశా రంగం నుండి 28మందిబీ అంగన్వాడీ రంగం నుండి 12 మందిబీ భవన నిర్మాణ కార్మికులు 46 మంది (వీరిలో కూడా మహిళలు గణనీయంగా హాజరయ్యారు) చొప్పునబీ మరి కొందరు కార్మిక శ్రేయోభిలాషులతో కలిపి మొత్తం సుమారు 90 మంది వరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ ఇఫ్టూ ఉద్యమ చరిత్రని వివరించారు. దేశంలో కార్మికవర్గంపై ఫాసిస్టు దాడులు పెరుగుతున్న నేపథ్యం లో కడప జిల్లా కార్మికోద్యమ శ్రేణులు సమరశీల కార్మిక సంఘమైన ఐ.ఎఫ్.టి.యూ. సంస్థలో చేరడం అభినందనీయమన్నారు. ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి ఆర్ హరికృష్ణ మాట్లాడుతూ తాము రెండున్నర ఏళ్ల క్రితం ఇఫ్టులో చేరిన తరువాత తమ జిల్లాలో జరిగిన కృషిని, అభివృద్ధిని తెలియజేసారు. ఇఫ్టూ నిబంధనావళిని, ప్రణాళికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి వివరించారు. హాజరైన కార్మికులు ఇఫ్టూ ప్రణాళిక, నిబంధనావళిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఇఫ్టూ రాష్ట్ర కమిటీ నిర్ణయాల వెలుగులో కడప జిల్లా ఐ ఎఫ్ టి యు హడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనరుగా డబ్ల్యూ.రాము, సభ్యులుగా జె.గంగావతి, ఎస్.రాధాకష్ణ, చిన్నప్పలతో అడ్‌హక్ కమిటీ ఎన్నికైనది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

(19వ పేజీ ఫొటోలు కొనసాగింపు)

## భావన నిర్మాణ కార్మికులు ఐ.ఎఫ్.టి.యులో చేరిక



పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరు పల్లిలో భవన నిర్మాణ కార్మికులు IFTUలో చేరిక. ప్రగతిశీల భవననిర్మాణ కార్మిక సంఘం , కోరు పల్లి శాఖ ఏర్పాటు. గౌరవ అధ్యక్షులుగా తీపర్తి వీర్రాజు, ప్రెసిడెంట్ గా కోల దుర్గారావు, సెక్రటరీగా కోమల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఈమని గ్రీష్మ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా మిద్దె వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా కట్టా దుర్గా ప్రసాద్, ట్రెజరర్‌గా రేలంగి సత్య నారాయణ, కార్యవర్గ సభ్యులుగా కండెం చినబాబు, చిలకా వెంకన్న, ఈరి శ్రీనివాస్, ఊబా రామకృష్ణలతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది.



రాజమండ్రి




కొవ్వూరు




తాడేపల్లిగూడెం




విజయవాడ




గుంటూరు



గుంతకల్

## ఎ.ఐ.కె.ఎస్.సి.సి పిలుపు – సెప్టెంబర్ 14న కేంద్ర విద్యుత్ సంస్కరణలు, ఉచిత విద్యుత్ రద్దుకి వ్యతిరేకంగా సాగిన ఆందోళనలు



అనంతపురం



కూడేరు




చిత్తూరు



మదనపల్లె




తొట్టంబేడు



కాకినాడ



ఏలూరు




జంగారెడ్డిగూడెం




కొయ్యలగూడెం




కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు ఉచిత విద్యుత్ స్థానంలో మోటర్లకు మీటర్లను బిగించి, నగదు బదిలి పథకాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి (ఎ.ఐ.కె.ఎస్.సి.సి) మరియు అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఎ.ఐ.కె.ఎం.ఎస్) సెప్టెంబర్ 14న దేశవ్యాపిత ఆందోళనకు పిలుపు నిచ్చాయి. ఈ పిలుపులో బాగంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళన కార్యక్రమాలు జరిగాయి.

ఏలూరులో జరిగిన ధర్నాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధానకార్యదర్శి యు.వెంకటేశ్వరరావు(యు.వి), వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎం.యూ) జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఐ.ఎఫ్.టి.యు. జిల్లా సహాయ కార్యదర్శి బద్దా వెంకట్రావు, సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి మావూరి శ్రీనివాసరావు మరియు సి.ఐ.టి.యు, ఐ.ఎఫ.టి.యు. జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పోలవరంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో తాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకుడు మంద్రు ముసలారెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి పి.శ్రీనివాస్ మాట్లాడారు. పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కుర్సం లతతోపాటు ముప్పై మంది రైతు కూలీలు హాజరైనారు.

కొయ్యలగూడెంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో తాశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకుడు వి.సద్గురు, నాయకులు కటారి వెంకటేశ్వరరావు, కెచ్చల ముక్కారెడ్డి పి.వై.ఎల్ నాయకులు జి.లక్ష్మినారాయణ, పి.వై.ఎల్ డివిజన్ కార్యదర్శి జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

జంగారెడ్డిగూడెంలో ఆర్డీఒ కార్యాలయం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.వి.రమణ, పట్టాన కార్యదర్శి యు.ఏసుబాబు, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ్మోహన్, సి.ఎల్.సి నాయకులు భాష శ్యాం, ఐ.ఎఫ్.టి.యు నాయకులు వి.శ్రీను, కె.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పి.వెంకట నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు రత్నం, జిల్లా కమిటీ సభ్యులు వల్లూరి రాజబాబు, జి.సూరిబాబు, పీ.వై.ఎల్ నాయకులు మల్లవరపు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో జిల్లా కలెక్టరేట్ వద్ద ఎ.ఐ.కె.ఎమ్.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో జిల్లా గౌరవాధ్యక్షులు పాటూరు వెంకటరత్నం, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటాచలం, పీ.ఓ.డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, గణపతి తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడులో ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షులు రామిసెట్టి వెంకయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటయ్య, నాయకులు మోహన్‌నాయుడు, వెలమ ప్రసాద్, గిరిబాబు, దశరధయ్య, చిన్నబ్బి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రమణా రెడ్డి, జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, నారాయణ, అక్కులప్ప, రామలింగారెడ్డి, శంకర ముత్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9 ఆదివాసీ దినం సందర్భంగా ఆదివాసీ హక్కుల పరిరక్షణకై ప్రతినబూనుతూ సాగిన కార్యక్రమాలు

ఆదివాసి దినోత్సవం సందర్భంగా అటవి పైన పూర్తి హక్కు అటవి సంపదపైన పూర్తి అధికారం ఆదివాసులకే వుండాలని మరియు వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు కట్టపెట్టే పాలకవర్గాల కుట్రలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించి రైతాంగాన్ని రక్షించుకోవాలని కార్పోరేట్ సంస్థలను తరిమికొట్టాలని ఎ.ఐ.కె.ఎస్.సి.సి-ఎ.ఐ.కె.ఎం.ఎస్ ఇచ్చిన పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా జిల్లాల్లో ఆందోళనా కార్యక్రమాలు జరిగాయి.

గురుగుమిల్లి : పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం గురుగుమిల్లి గ్రామంలో, మరియు పోలవరం మండలం చింతపల్లిలో సభలు జరిగాయి. ఈ సభలలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జాతీయనాకులు టి.సుధాకర్, జిల్లా సహాయకార్యదర్శి పి.శ్రీనివాస్ పీ.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లత, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, అరుణోదయ జిల్లా నాయకుడు ఎన్.ముక్కారెడ్డి పి.వై.ఎల్ డివిజన్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, డివిజన్ నాయకుడు జి.లక్ష్మిణారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. చింతపల్లిలో ఎనిమిది గ్రామాలకు చెందిన 150మందితో ప్రదర్షణ నిర్వహించడం జరిగింది.

కొవ్వూరు : ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా రాజ్య హింసకు వ్యతిరేకంగా పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది ఈ ఆందోళన కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు జి.శ్రీను, గోవింద్, పిడిఎస్‌యు నాయకులు మహర్షి, ఐ.ఎఫ్.టి.యు నాయకులు గునప రెడ్డి, శ్రీధర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు

విజయనగరం జిల్లా : ఆగస్ట్ 9 ప్రపంచ ఆదివాసీ దినం సందర్భంగా ఆదివాసీ హక్కుల పరిరక్షణకై పోరాటానికి దీక్ష బూనుదమని ఇచ్చిన పిలుపులో భాగంగా విజయనగరం జిల్లా ఏజెన్సీ గ్రామాలైన అడ్డతీగ, బట్టివలస, బంజుకుప్ప, చినకేర్జిలలో ఆదివాసీలు తమ సమస్యలపై నినదిస్తూ ప్రదర్శనలు చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం దరఖాస్తూ చేసిన ఆదివసీలందరికి పోదు భూములపై పట్టలివ్వాలని, 2018 జాతీయ అటవీ విధానాన్ని రద్దుచేయాలని, ఏజెన్సీలోని ఆదివాసీ యువకులందరికీ ఏజెన్సీ సర్టిఫికేట్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రామంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, పీడక చిరంజీవులు, పి.ఓ.డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు పి.నూకమ్మ తదితరులు పాల్గొన్నారు.


అడ్డతీగ


బట్టివలస


చినకేర్జిల


బంజుకుప్ప


కొవ్వూరు


గురుగుమిల్లి

## ఉమర్ ఖలీద్ అరెస్టు, సీతారాం ఏచూరి, యోగేంద్ర యాదవ్, ప్రొ.జయతీఘోష్ తదితరులను ఎన్.ఐ.ఏ కేసుల్లో ఇరికించడంపై నిరసనలు

ఢిల్లీలో మత ఘర్షణలకు కారణమైన సంఘపరివార శక్తులను వదిలిపెట్టి కుట్రతో ఢిల్లీ జె.ఎన్.యు మాజీ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్‌ను అక్రమ అరెస్టుని మరియు సి.పి.ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కా॥ సీతారాం ఏచూరి, రైతాంగ ఉద్యమ నాయకుడు యోగేంద్ర యాదవ్, ప్రొఫెషర్ జయతీఘోష్‌లను ఎన్.ఐ.ఏ కేసుల్లో ఇరికించడాన్ని ఖండిస్తూ తే.15-9-2020న విశాఖలోని జి.వి.ఎం.సీ గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేసారు. తే.14-9-2020న నెల్లూరు జిల్లా కావలిలో వివిధ ప్రజా సంఘాలు, ముస్లిం సంఘాల నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. తే.17-9-2020న ఏలూరులో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సి.పి.ఐ, సి.పి.ఎంల ఆధ్వర్యంలో " మతోన్మాదం " దిష్టి బొమ్మను దగ్ధం చేసారు.


ఏలూరు


విశాఖపట్నం

## కూలీ రేట్లు పెంచుకున్న పూర్ణోదయ ట్రేడర్స్ కార్మికులు

ఏలూరులోని పూర్ణోదయ ట్రేడర్స్ పాత ప్లాస్టిక్ కంపెనీలో సుమారు 50 మంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారు. వేతన ఒప్పందం కాలపరిమితి ముగియడంతో కొత్త ఒప్పందం కోసం యజమానికి ఐ.ఎఫ్.టి.యు.కి మధ్య చర్చలు జరిగి తే. 10-08-2020న ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం అన్ని పనులకు ప్రస్తుతం యిస్తున్న కూలిరేట్లపై 20శాతం పెంచటానికి ఉభయులూ అంగీకరించారు. దీనితోపాటు రెగ్యులర్ గా పనిచేసే కార్మికులందరికీ ఈ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించేందుకు అంగీకరించారు.

## మెరుగైన వేతన ఒప్పందం సాధించుకున్న యార్డ్ హమాలీ కార్మికులు

నిమ్మకాయల వర్తక సంఘం వారితో జరిగిన చర్చలలో ప్యాకింగ్, మోత, లోడింగ్, గ్రేడింగ్, తోలకం తదితర పనులకు గాను కూలి రేట్లు పెంచుతూ ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు పొందుతున్న కూలిరేట్లపై 15 శాతం నుంచి 20 శాతం వరకు వివిధ కేటగిరీల వారీగా కూలి రేట్లు పెరిగాయి. ఒప్పందం జరిగిన సందర్భంగా తే. 14-08-2020 మార్కెట్ యార్డ్ లో యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు(యు.వి) మాట్లాడారు.

# ఏ.ఐ.కె.ఎస్.సి.సి పిలుపులో భాగంగా ఆగస్టు 9 రైతు విముక్తి దినంగా పాటిస్తూ రాష్ట్రంలో జరిగిన ఆందోళనలు


పార్వతీపురం


కోరుకొండ


గండికోట


కొయ్యలగూడెం


కన్నాపురం


చింతపల్లి

" కార్పొరేట్లను తరమండి! - రైతాంగాన్ని కాపాడండి! " అనే నినాదంతో 9 ఆగస్టును రైతు విముక్తి దినంగా ప్రకటించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ (ఏ.ఐ.కె.ఎస్.సి.సి) ఆగస్టు 5 నుండి 9 వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళన చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలు చోట్ల ఆందోళన కార్యక్రమాలు జరిగాయి.

తూర్పు గోదావరి జిల్లా : తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో తహిసల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం 5-8 -2020న ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. వెంకట నాయుడు జిల్లా నాయకులు చొంగా సూర్యనారాయణ డివిజన్ కమిటీ జె. నాగన్న డి. వెంకన్న, అబ్రహం పీ.ఓ.డబ్ల్యు జిల్లా కార్యదర్శి పి.నాగరత్నంలు పాల్గొన్నారు.

గండికోట : తే. 08.08.2020న ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవిపట్నం మండలం గండికోట గ్రామంలో ప్రదర్శన సభ జరిగింది. ఈ సభ లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట నాయుడు., ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు, ఎస్.భాస్కర్, పాలివు రామారావు, పి.పల్లయ్య దొర, వై.లక్ష్మీ తదితరులు మాట్లాడారు.

పశ్చిమ గోదావరి జిల్లా : కొయ్యలగూడెం మండలం కన్నాపురంలో కామ్రేడ్ ధర్మన్న స్మారక భవనంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.సద్గురు పి.వై.ఎల్ డివిజన్ కార్యదర్శి జి.ప్రసాద్ అరుణోదయ జిల్లా నాయకుడు ఎన్.ముక్కారెడ్డి ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు పిచ్చయ్య పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా : 9-8-2020న విజయనగరం జిల్లా పార్వతీపురంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఏ.పి.రైతు సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నాలో పి.రమణి, ఎన్.జయలక్ష్మి (ఏ.ఐ.కె.ఎం.ఎస్), జి.సరేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు (ఐ.ఎఫ్.టి.యు) మరియు ఇతర సంఘాలు నాయకులు శ్రీరామ్మూర్తి, వెంకటరమణ, కుమార్ సంగం తదితరులు పాల్గొన్నారు.

# ఉమా జ్యూట్ మిల్లు యాజమాన్యం విధించిన అక్రమ లాకౌట్ ని నిషేధించి, మిల్లుని ప్రభుత్వం వెంటనే తెరిపించాలి!

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం తుమ్మికాపల్లి పంచాయతీ పరిధిలోగల ఉమా జ్యూట్ మిల్లు 2019 ఏప్రిల్ 18నుండి మూతపడింది. యాజమాన్యం సాగిస్తున్న చట్ట విరుద్ధ చర్యలపై, యూనియన్ ని విచ్చిన్నం చేయడానికి పూనుకుంటున్న చర్యలపైన భవిష్యత్ కార్యాచణ రూపొందించుకోవడం కొరకు యూనియన్ జనరల్ బాడీ జరిగింది. ఈ జనరల్ బాడీకి రెండు యూనియన్ల అధ్యక్షులు వై.కొండయ్య అధ్యక్షత వహించగా ప్రధానకార్యర్శి ఐ.యఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు ప్రసంగించారు. యూనియన్ కి యాజమాన్యానికి మధ్య ఒక అవగాహన ఏర్పడి, 2019 ఏప్రిల్ 25 నాటికే మిల్లు తెరవాలని నిర్ణయించు కున్నప్పటికి యాజమాన్యం కౌంటర్ డిమాండ్లను పెట్టి మిల్లు మూతను కొనసాగిస్తున్నదని, అందుకు ప్రభుత్వం మిల్లు మూతను అప్రకటిత లాకౌట్ గా పరిగణించి నిషేధించి, మిల్లును తక్షణం తెరిపించాలని డిమాండ్ చేశారు. యూనియన్ల ఆఫీస్ బేరర్లు టి.రామసత్యం, కె.నాగభూషణం, వెంకట్రావు, త్రిమూర్తులు, శ్రీను, దర్గా, జిల్లా కమిటీ సభ్యులు దన్నిన శ్రీను, చింతల లక్ష్మీ, ఎ.ఐ.కె.యం.యస్ జిల్లా కార్యదర్శి యం. దేముడు బాబు, అరుణోదయ రాష్ట్ర నాయకురాలు కె నిర్మల, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు యస్.వెంకట లక్ష్మి, ఎ.పి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు కె.పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ జనరల్ బాడీకి 250 మందికి పైగా కార్మికులు హాజరయ్యారు.


ఉమా జూట్ మిల్లుల జనరల్‌బాడీ సమావేశం



## కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన నిర్మాణరంగ కార్మికులను నెలకు 10 వేల రూ॥లు 6 నెలలపాటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జె.ఏ.సి పిలుపులో భాగంగా రాష్ట్రంలో తే.12-8-2020న జరిగిన ఆందోళనల దృశ్యాలు



డోన్


అనంతపురం



విజయవాడ


ఏలూరు


నిడదవోలు


తాడేపల్లిగూడెం



కాకినాడ


విశాఖ సిటీ


పెందుర్తి(విశాఖ)

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై తే.18-8-2020న జె.ఏ.సి ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర మంత్రుల ఇళ్ళ ముట్టడి కార్యక్రమాల దృశ్యాలు


విశాఖ జోన్ 6



విశాఖపట్నం


ఏలూరు


మధురవాడ (విశాఖ)


కొవ్వూరు


కాకినాడ

## విజయవాడ స్వర్ణప్యాలెస్ ప్రమాద మరణాలు రాజకీయహత్యలే

**- న్యూడెమోక్రసీ**

విజయవాడలోని రమేష్ హాస్పిటల్ యాజమాన్యం అక్రమంగా స్వర్ణా ప్యాలెస్ లాడ్జిలో నిర్వహిస్తున్న కోవిడ్ సెంటర్లో జరిగిన ప్రమాదంలో 10 మంది కోవిడ్ బాధితులు మృతి చెందారు.

కరోనాను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ హాస్పిటల్స్ సాగిస్తున్న దోపిడీని, కోవిడ్ రోగులను ప్రాణాలను బలిగొన్న తీరును నిరసిస్తూ తే.9-8-2020న విజయవాడ లెనిన్ సెంటర్లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పి.ప్రసాద్ మాట్లాడుతూ జరిగిన మరణాలను ప్రమాద మరణాలుగా కాకుండా రాజకీయ హత్యాలుగా కేసులు నమోదు చేసి రమేష్ హాస్పిటల్, స్వర్ణ ప్యాలెస్ యాజమాన్యాలు అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చమని చెప్పడం ఒక ప్రహసనంగా మారిందని స్వర్ణ ప్యాలెస్ దుర్ఘటన రుజువు చేస్తున్నదన్నారు. ప్రమాదం సందర్భంగా మృతుల బంధువులు రాకముందే ప్రభుత్వం 50 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి అసలు నేరాన్ని కప్పి పెట్టడానికి దోషులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడటమే కాకుండా ఆరోగ్యశ్రీ



షరతులకు మించి ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ గంగాభవాని, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 5న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా న్యూఢిల్లీ, ఒడిషాలలో జరిగిన ఆందోళనా కార్యక్రమాలు






## సెప్టెంబర్ 14న ఏ.ఐ.కె.ఎస్.సి.సి ఇచ్చిన పిలుపులో భాగంగా న్యూఢిల్లీలో జంతర్ మంతర్, పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన రైతాంగ నిరసలు




## సెప్టెంబర్ 3న కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా పంజాబ్‌లోనిఅమృతసర్‌లో నిరసనలు




## సెప్టెంబర్ 17న ఉపాధి హామీ కూలీల సమస్యలపై హర్యానాలో జరిగిన ప్రదర్శనలు





## ఆగస్టు 25న పంజాబ్‌లోని జలంధర్, దోబాలలో ఫాసిస్టు అఫెన్సివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన




## మేనేజ్‌మెంట్ డైట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని పిడిఎస్‌యు డిమాండ్



## ఆగస్టు 9న ఏ.ఐ.కె.ఎస్.సి.సి పిలుపులో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని జలాల్‌పూర్, జాగ్లీసార్‌పూర్‌లలో జరిగిన నిరసన ప్రదర్శనలు





## డిగ్రీ విద్యార్థుల పరీక్షల సమస్యలపై రాయలసీమ యూనివర్శిటీ అధికారులను నిలవేసిన పిడిఎస్‌యు



**ఏ.ఐ.కె.ఎస్.సి.సి పిలుపు**

**రైతు విద్రోహకర మోడీ వ్యవసాయ సంస్కరణల చట్టాల్ని తిప్పికొట్టండి!**

**వ్యవసాయాన్ని పెద్ద కంపెనీల నుండి కాపాడండి!! రైతాంగాన్ని రక్షించండి!**

**దేశ వ్యాపితంగా బంద్‌లు, ప్రతిఘటనా ఆందోళన కార్యక్రమాలకు ఎఐకేయస్ సీసీ పిలుపు**

**2020 సెప్టెంబర్ 25 జిల్లా కలెక్టరు కార్యాలయాల వద్ద ధర్నా, బిల్లుల ప్రతులు తగుల బెట్టుట, మండల, డివిజను కేంద్రాలలో ధర్నాలు, రాస్తారోఖోలు, జాతీయ రహదారులపై ఉ.11.30 నుండి 12.30 గం.ల వరకు రాస్తారోఖోలు**

కార్పొరేట్లకు వ్యవసాయాన్ని కట్టబెట్టే (1) వ్యవసాయోత్పత్తులు ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ బిల్లు 2020, (2) కంట్రాక్టు వ్యవసాయ బిల్లు 2020, (3) అత్యవసర సరుకుల నిల్వల పరిమితి రద్దు బిల్లులను రద్దు చేయాలి. కేంద్ర విద్యుత్ సంస్కరణల బిల్లు రద్దు చేయాలి. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టబద్ధ హక్కు చట్టం చేయాలి.

**అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ** (AIKSCC)

# తీర ప్రాంత ప్రజల జీవనాన్ని విధ్వంసానికి గురిచేసే భావనపాడు పోర్టు నిర్మాణాన్ని రద్దుచేయాలి!
## ప్రజలు చిరకాలంగా కోరుతున్న ఫిషింగ్ హార్బర్, జట్టీల నిర్మాణాన్ని చేపట్టాలి!

ఏ పాలకపార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజల సంక్షేమం కంటే బహుళజాతి సంస్థల, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే పరమావధిగా పాలన సాగుతున్నది. అభివృద్ధి పేరుతో దేశంలోని సహజ సంపదలను దోపిడీ వర్గాలకి కట్టబెట్టి ప్రజల జీవితాలను విధ్వంసానికి గురిచేసే వినాశకర విధానాలను అమలు జరుపుతున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాని ఈ విధ్వంసకర అభివృద్ధికి ఒక నమూనాగా పాలకులు ఎంచుకొని తీరప్రాంతాన్ని, పచ్చని పంట భూములను నాశనం చేసి పర్యావరణాన్నేగాక, జీవవైవిధ్యాన్ని, ప్రజల సహజ జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకర రసాయన, మందుల పరిశ్రమలు, అణు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లతో మొదలైన ఈ వినాశనాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు *'భావనపాడు గ్రీన్‌ఫీల్డు పోర్టు'* పేరుతో మరోసారి తీరప్రాంత ప్రజల బ్రతుకులను బుగ్గిచేయడానికి సిద్ధమయ్యారు.

జిల్లాలోని తీరప్రాంత గ్రామాలైన భావనపాడు-దేవునల్తాడల మధ్య 2,217 ఎకరాల భూములను సేకరించి (వీటిలో జిరాయితీ భూములు 1789 ఎ॥లు, ప్రభుత్వ భూములు 697 ఎ॥లు), వాటిలో రూ॥ 3,669.95 కోట్ల ఖర్చుతో భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టును నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో 500 ఎకరాల్లో పోర్టు నిర్మాణం చేపట్టి క్రమంగా మిగిలిన 1,717 ఎకరాల్లో విస్తరిస్తామని చెప్పింది. 30 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మొత్తం 14 బెర్తులు నిర్మిస్తామని, తొలి దశలో 5 బెర్తులు నిర్మించి పోర్టుని ప్రారంభిస్తామని ప్రభుత్వం చెపుతోంది. ఈ పోర్టు నిర్మాణాన్ని ప్రధాని మోడీకి అత్యంత ఆప్తమిత్రుడు అయిన ఆదానికి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం మంతనాలు జరిపింది. కారణాలు ఏమైనా ఇప్పుడు ప్రభుత్వమే నిర్మాణానికి సిద్ధమై ' భావనపాడు పోర్టు అభివృద్ధి కార్పొరేషన్ (బి.పి.డి.సి.ఎల్) ' ని ఏర్పాటు చేసి, దీని ద్వారా నిర్మాణం చేపడతామని ప్రకటించింది. కానీ అన్ని చట్టపర నిబంధనలను ఉల్లంఘించి ఈ పోర్టు నిర్మాణానికి పూనుకున్నది. ప్రజాభిప్రాయ సేకరణ జరిపి స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అధికార పార్టీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక మంత్రి అధికారులతో శ్రీకాకుళంలో సమవేశం నిర్వహించారు. దీనికి తమ రాజకీయ అనుకూలురును పిలిచి వారితో ' మమ ' అనిపించేసి అదే ప్రజాభిప్రాయంగా చిత్రిస్తున్నారు. ఇది చట్ట విరుద్ధమైన చర్య.

ఎప్పటిలాగానే రాజకీయ దళారులు రంగంలోకి దిగి ఈ పోర్టు గురించి తెగ ప్రచారం చేస్తూ, పోర్టు వల్ల శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి మూడు పువ్వులు, ఆరు కాయలు వర్ధిల్లుతుందని ప్రకటనలు, ప్రచారం చేస్తున్నారు. ఈ దళారులే గతంలో సోంపేట, కాకరాపల్లి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల గురించి ప్రచారం చేసి అభివృద్ధి గురించి కోడై కూసారు. తర్వాత వాస్తవాలు తెలుసుకున్న అక్కడి ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించి తమ రక్తతర్పణతో ప్లాంట్‌లను రద్దుచేసే వరకు పోరాడారు. కానీ ఇప్పుడు మరల మరో ప్రమాదం భావనపాడు పోర్టు రూపంలో తీరప్రాంత ప్రజలకు సంభవిస్తోంది.

నిజానికి స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఫిషింగ్ హార్బర్ మరియు జట్టీల నిర్మాణం కోరుతున్నారు. కానీ పాలకులు ప్రజలకి అవసరమైన ఈ డిమాండ్లను ప్రక్కనబెట్టి ప్రజలు కోరని, వారి అభివృద్ధికి ఏరకంగానూ ఉపయోగపడని భావనపాడు పోర్టును రంగంలోకి తెచ్చారు. ఈ పోర్టు వల్ల స్థానిక ప్రజలకేగాక జిల్లా అభివృద్ధికి కూడా జరిగే మేలేమీ లేదు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ పోర్టు నిర్మించబడుతున్నది. ప్రజలకి మిగిలేది విధ్వంసం మాత్రమే. దీనివల్ల భావనపాడు, మర్రిపాడు, దేవునల్తాడ లాంటి గ్రామాల ప్రజలు తమ భూములను, నివాసాలను కోల్పోయి పూర్తిగా తమ జీవనాన్ని కోల్పోతారు. వందల సంవత్సరాలుగా ఆ గ్రామాలతో, ఆ మట్టితో వున్న తమ అనుబంధాన్ని కోల్పోతారు. తరతరాలుగా ప్రజల మధ్య ఏర్పరచుకున్న అనుబంధాలు, ఆత్మీయతలు, సామూహిక జీవన భద్రతలను కోల్పోవడమేగాక, తమ ప్రాంతం, తమ గ్రామం, తమ ప్రజలు అనే భావనలకి దూరమై ఏ ముక్కు మొహమూ తెలీని క్రొత్త ప్రాంతాలకి వలసలు పోయి దుర్భర జీవితాలని గడపాల్సిన పరిస్థితి వస్తుంది. దేశంలో ఏ పోర్టు చరిత్ర చూసినా ఎక్కడా నిర్వాశితుల జీవితాలు బాగుపడలేదు. సంవత్సరాలు గడుస్తున్నా వారి సమస్యలు పరిష్కరించబడలేదు. విశాఖలోని గంగవరం పోర్టు నిర్వాశితులే దీనికి ఉదాహరణ. అక్కడి నిర్వాశిత మత్స్యకారులు ఆ పోర్టు వల్ల సర్వం నష్టపోయి ఇప్పుడు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు.

భావనపాడు పోర్టులో బొగ్గు, వివిధ ప్రమాదకర రసాయనాల ఎగుమతి, దిగుమతుల వల్ల విపరీతంగా గాలి, నీరు కాలుష్యమై ప్రజలు ముఖ్యంగా సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండలాల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. అంతేగాక ప్రస్తుతం ' నాన్ మేజర్ పోర్టు ' గా నిర్మిస్తున్నామని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ భవిష్యత్‌లో అవసరాలు తీరటం లేదనే పేరుతో దీన్ని బాగా విస్తరించి మరిన్ని గ్రామాలని నిర్వాశితం చేసే ప్రమాదం వుంది. గతంలో గంగవరం పోర్టు విషయంలో ఇలాగే చిన్న పోర్టు అని చెప్పి అక్కడి ప్రజలను వంచించారు. కానీ తర్వాత పాలకులు దీన్ని విస్తరించడానికి పూనుకున్నారు. అతికొద్ది మంది కార్పొరేట్ వర్గాల కోసం, వేల మంది ప్రజల జీవనాన్ని విధ్వంసం చేసేందుకు సిద్ధమై ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన భావనపాడు పోర్టుని వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమించాలి.

ప్రజా జీవన వినాశనకరమైన భావనపాడు పోర్టు నిర్మాణాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చిరకాలంగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని మాత్రమే నిర్మించాలని కోరుతున్నాం.

**శ్రీకాకుళం - పార్వతీపురం ఏరియా కమిటీ,**
**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

(12వ పేజీ తరువాయి)

వుండరాదు.

నెగెటివ్ స్వభావం కల ఉదారవాదాన్ని అధిగమించడానికై పాజిటివ్ తత్వంకల మార్క్సిజాన్ని మనం ఉపయోగించాలి. కమ్యూనిస్టు అయినవాడు విశాల మనస్కుడై వుండాలి. అతడు చురుకుగాను, దృఢ విశ్వాసం కల్గినవాడై వుండాలి. విప్లవ ప్రయోజనాలను తన ప్రాణంగా ఎంచుకోవాలి. విప్లవ ప్రయోజనాలకు తన స్వంత ప్రయోజనాలను లోబరుచుకొని వ్యవహరించాలి. ఎల్లప్పుడూ ప్రతిచోటా అసలు సిద్ధాంతానికి కట్టుబడి వుండాలి. తప్పు భావాలకూ, చర్యలకు వ్యతిరేకంగా నిర్విరామమైన పోరాటాన్ని సాగించాలి. ఆ విధంగా పార్టీ సమిష్టి జీవితాన్ని దృఢ పర్చటానికి, పార్టీకి ప్రజలకు మధ్య సంబంధాలను గట్టి పరచటానికి కృషి చేయాలి. వ్యక్తికన్నా పార్టీని గురించి, ప్రజలను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి. తన సొంతం కన్నా ఇతరులను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఆ విధంగా మాత్రమే అతడు కమ్యూనిస్టుగా పరిగణింపబడతాడు.

మనలో కొందరు ప్రదర్శించే ఉదారవాద ధోరణులను వ్యతిరేకించటానికి, విశ్వాసంగల, నిజాయితీగల చురుకైన కమ్యూనిస్టులందరు ఐక్యం కావాలి. ఆ విధంగా వారిని సరైన దారిలోకి మరల్చాలి. సిద్ధాంత రంగంలో మనం నిర్వహించ వలసిన కర్తవ్యాలలో ఇది ఒకటి.

# ప్రజాస్వామ్యంలో అసమ్మతిని తెలపడం కోర్టు ధిక్కారం కాదు

ధిక్కార స్వరం భిన్నాభిప్రాయాలు వ్యక్తీకరణ తత్వం ఈనాటిది కాదు రాచరిక కాలం నుంచి ఉన్నది. రాచరిక వ్యవస్థలో రాజు సర్వాధికారి. రాజు ఆజ్ఞలు, ఆదేశాలు, శాసనాలను పౌరులు అమలు చేయాల్సిందే. వాటిని ధిక్కరించిన వారికి మృత్యువే మిగిలేది. అయినా ప్రజల కష్టాలు కన్నీళ్ళు అధిగమించి రాజు విధించే నిర్బంధం వ్యతిరేకిస్తూ కొంతమంది తమ స్వరాన్ని వినిపించేవారు. ధిక్కారస్వరం వలనే ప్రజల్లో చైతన్యం పెరిగి రాజు చేసే తప్పులను ఎండగట్టి రాజరికానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు తీసుకురాగలిగారు. బానిసత్వానికి వ్యతిరేకంగా స్పార్టకస్ నాయకత్వంలో బానిసలు తిరుగుబాటు చేశారు. బానిస యజమానుల బానిసత్వం నుండి బానిసలు విముక్తి చెందినారు. భూస్వాముల జమీందార్ల దోపిడీకి వ్యతిరేకంగా రైతులు దిక్కార స్వరంతో తిరుగుబాటు చేసిన ఫలితంగా జమిందారీ వ్యవస్థ పతనమైనది. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా బ్రిటిష్ ఆధిపత్యాన్ని ధిక్కరిస్తూ జాతీయోద్యమంలో జాతి యావత్తు తిరగబడటం వలనే భారతదేశం నుండి బ్రిటిష్ వారిని పారద్రోలినారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపించడం ద్వారానే బ్రిటిష్ వారిని పారద్రోలగలిగారు.

తర్వాత భారత రాజ్యాంగం రాసుకున్నాం. భారతదేశంలో బ్రిటీష్ న్యాయాధికారం, అధికార చట్టాలు అధికార మార్పిడికి పూర్వమే ఉన్నాయి. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడినా, ఉద్యమించిన జైలులో నిర్బంధించి ఉరితీసే వారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ లాంటి వీరులను అలాగే ఉరి తీశారు. బ్రిటీష్‌వారు నాడు ఏ నల్ల చట్టాలతోనైతే ఉద్యమకారులను, పౌరులను అణచివేసారో అవే చట్టాలు అధికార మార్పిడి జరిగిన తర్వాత కూడా అవే నల్ల చట్టాలు కొనసాగతున్నాయి. ప్రశ్నించేవారిని నిర్బంధిస్తున్నాయి. నాటి కాంగ్రెస్ నుండి నేటి బిజెపి పాలకుల వరకు ప్రజల హక్కులపై దాడి సాగుతూనే వుంది. నేడు కేంద్రంలోని మనువాద ఆరెస్సెస్–బిజెపి ప్రభుత్వం అన్ని ముసుగులూ చించేసి దేశంలో ఫాసిస్టు పాలన వైపు అడుగులు వేస్తున్నది.

ప్రజాస్వామ్య పాలన కొనసాగించకుండా కోర్టుధిక్కరణ, రాజద్రోహం, ఊపా లాంటి చట్టాలను రాజ్యం అమలు చేయడం అప్రజాస్వామికమేగాక, ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమే. దేశాన్ని ప్రజాస్వామ్య సమాజంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అన్ని వ్యవస్థలతో పాటు న్యాయవ్యవస్థకు కూడా ఉన్నది. కానీ రాజ్యం స్వభావం ఏ వ్యవస్థలో అయినా ఆ రాజ్యం యొక్క విధానాలతో ముడిపడి ఉంటుంది. శాసనకర్తలు రూపొందించిన చట్టాలను న్యాయస్థానం అమలు చేయాలి. ఆ చట్టాల పరిధిలోనే తీర్పులు వెలువరించాలి. సామాజిక దృక్పథంతో ఉన్న న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణయ్యర్, జస్టిస్ ఓ చిన్నపరెడ్డి లాంటి కొద్దిమంది మాత్రం ప్రజలు ప్రజాస్వామిక ఆకాంక్షలను ఆకళింపు చేసుకుని తీర్పులు ఇచ్చారు. ప్రస్తుత సామాజిక రాజకీయ పరిస్థితులు అలాంటి వారిని కూడా మౌనంగా ఉండే విధంగా చేసింది. ఫాసిస్టుల పడగ నీడ, మనువాద భావజాలం న్యాయవ్యవస్థ పైన కూడా పడింది అని పరిశీలకులు గాఢంగా నమ్ముతున్నారు. అందుకే పౌర, ప్రజాస్వామిక హక్కులకి ప్రమాదం కలిగించే తీర్పులు వెలువడుతున్నాయి అని నమ్ముతున్నారు. ఆదివాసీలు, దళితులు, మైనార్టీలకు శ్రామికులకీ సంబంధించిన కేసులలో తీర్పులు వారు జీవించే హక్కులకు భంగం కలిగించేవిగా వెలివడటం యాధృచ్ఛికం కాదని మేధావులు భావిస్తున్నారు. దానికి కారణం వ్యవస్థలో లోపాలేనని, బూర్జువా కోర్టులలో ప్రజలకు న్యాయం అందని ద్రాక్ష పండులా మారిందని వారు ఆవేదన చెందుతున్నారు. కోర్టు తీర్పును మార్క్సిస్టు దృక్పథంతో విమర్శ చేసిన కేరళ మాజీ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌కి సుప్రీంకోర్టు నాడు కోర్టుధిక్కార శిక్ష విధించటం జరిగింది. అప్పుడు జస్టిస్ హిదయతుల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు.

ప్రస్తుత రాజ్యం అవినీతి, అక్రమాలు దోపిడీ స్వభావాన్ని కలిగి వుండి కార్పొరేట్ వర్గాల చేతుల్లో వుంది. కనుక ఈ రాజ్య స్వభావం న్యాయ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలపైన కూడా పడుతుంది. రాజ్యం విధానాలు రూపొందిస్తే న్యాయవ్యవస్థ ఆ విధానాలు చట్టాలు వెలుగులోనే తీర్పులు చెప్పాలి. ప్రస్తుత రాజ్య పాలకులకు మనువాద సంస్కృతిని దేశ ప్రజలలో వ్యాప్తిచేసి, దాని చాటున కార్పొరేట్ వర్గాలకు దోపిడీకి దేశ వనరులను దోచిపెట్టే స్వభావం ఉన్నది. దీనికోసం పీడిత వర్గాలైన ఆదివాసీలు, మహిళలు, దళితులు, మైనార్టీలపై నిత్య నిర్బంధం అమలు చేస్తూ వారి హక్కులను కాలరాస్తున్నది. జమ్మూకాశ్మీర్ ప్రజల జీవించే హక్కులను సహితం కాల రాసింది. వాటిని ప్రశ్నించే ప్రజలతో పాటు మేధావులను సహితం అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి జైలులో నిర్బంధిస్తున్నారు. భీమా కోరెగావ్ కేసు పేరుతో ప్రజలకి, ప్రజా ఉద్యమాలకి అండగా వుండే వరవరరావు, ప్రొ.సాయిబాబా, సుధాభరద్వాజ్, ఆనంద్ తేల్‌తుంబ్డే లాంటి ప్రజాస్వామికవాదులను, మేధావులను ఎన్.ఐ.ఏ అక్రమ కేసులలో ఇరికించి నెలల తరబడి జైళ్ళలో నిర్బందిస్తున్నది. తాజాగా ఢిల్లీలో మతకలహాలకు కారకులైన సంఘపరివార్, బిజెపి మతోన్మాద శక్తులను వదిలేసి వాటి వ్యతిరేకంగా ప్రజాగళం విప్పిన సి.పి.ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, యోగేంద్ర యాదవ్, జయతిఘోష్ తదితరులను కూడా ఎన్.ఐ.ఏ కేసులలో ఇరికించింది. ఉమర్ ఖలీద్‌ని అరెస్టు చేసి నిర్బంధించింది. ఇది రాజ్యాంగంలోని సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం.

ఈ విషయాల్లో న్యాయస్థానాలకి వచ్చిన వారి హక్కులను కాపాడటంలో కోర్టుల న్యాయబద్ధంగా వ్యవహరించాలి. ఆచరణలో దీనికి విరుద్ధంగా జరుగుతున్నది. ఉదాహరణకి సి.ఎ.ఎ, ఎన్.ఆర్.సిలకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసనలు చేసిన వారిపై ఒక ఆరెస్సెస్ ఉన్మాది పోలీసుల సమక్షంలో బహిరంగంగా తుపాకి పట్టి కాల్పులు జరిపితే కోర్టు బెయిల్ ఇచ్చి బయటకి వదిలింది. కానీ ఈ ఘటనని ఖండించి మతఘర్షణలను వ్యతిరేకించిన వారినే ప్రభుత్వం కుట్రతో ఘర్షణలకు కారకులుగా చిత్రించి అరెస్టు చేస్తే కోర్టులు వారికి బెయిల్ ఇవ్వకుండా జైళ్ళలో మగ్గబెడుతున్నాయి. అందుకే ప్రజాస్వామిక సమాజం నిర్మాణం కోసం ప్రస్తుత వ్యవస్థ లోపాలను ధ్వంసం చేసి ప్రక్షాళన చేయకుండా ప్రజా న్యాయ వ్యవస్థను రూపొందించడం సాధ్యం కాదు. వ్యవస్థలో ఉన్నటువంటి అవినీతి అక్రమాలు అన్యాయాలను ప్రశ్నించే పౌరులు పై నిర్బంధంతో పాటు న్యాయ వ్యవస్థ యొక్క తీర్పులు ప్రభావంతో కూడా అణచివేయబడ్డతారు. ఇది చారిత్రక సత్యం. ఏ వ్యవస్థ అయినా ఆ వ్యవస్థ పాలనలో ఉన్నటువంటి రాజ్యం స్వభావం, సంస్కృతి రాజ్యంలోని అన్ని రంగాలపైనా ఉంటుంది. న్యాయవ్యవస్థలో ప్రజా న్యాయం వెతుక్కోవడం నేతిబీరలో నెయ్యిని వెతికినట్లు అవుతుంది. ఒక్క ప్రశాంత్ భూషణ్‌నే కాదు ఇంకా చాలామంది ప్రశాంత్ భూషణ్, నంబూద్రిపాద్, జస్టిస్ కర్ణన్ లాంటి వారు దేశంలో న్యాయ వ్యవస్థ అన్యాయ తీర్పులకు బలి కావాల్సిన పరిస్థితే నేడు నెలకొని వుంది. వ్యవస్థ సమూలంగా మారినపుడు మాత్రమే పౌరులకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్రాలు, భావప్రకటన స్వేచ్ఛ లభిస్తాయి. ప్రజాధిక్కార స్వరాలు, రాజ్య వ్యతిరేక సామాజిక తిరుగుబాట్ల వలననే సమాజాలు అభివృద్ధి చెందాయిని చరిత్ర రుజువు చేసింది. కనుక న్యాయ వ్యవస్థలోని మేధావులు నిజమైన న్యాయం అమలు జరగాలంటే అలాంటి చారిత్రక పాత్ర పోషించాల్సిన అవసరం వుంది.

## కామ్రేడ్ ఈసం రాములుకి విప్లవ జోహార్లు!



సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఈసం రాములు అనారోగ్యంతో మృతి చెందారు. కా॥ రాములుకి విప్లవ జోహార్లు తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం.

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఏ.పి

# కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ఉద్యోగ వర్గాల వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలి!

మొండివాడు రాజుకంటే బలవంతుడు అంటారు. మరి ఆ రాజే మొండి వాడు అయితే ! అందునా ఆ మొండి రాజు నిరంకుశుడైతే ఇక ఆ దేశ ప్రజల పరిస్థితి ఎలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. సరిగ్గా మన దేశంలో అన్ని వర్గాల ప్రజలు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

మోదీ ఫాసిస్టు తరహా పాలనలో కార్మికులు, రైతులు, శ్రామికులు అందరూ అధోగతికి దిగజార్చబడుతున్నారు. కనీస ప్రజాస్వామిక హక్కులను కూడా కాలరాస్తున్నారు. మేధావులను, ప్రజాస్వామిక వాదులను, ఉద్యమకారులను అక్రమ కేసులలో ఇరికించి నిరంకుశంగా నిర్బంధిస్తున్నారు. దేశం మొత్తాన్ని బంధిఖానాగా మార్చేస్తున్నారు.

44 కార్మిక చట్టాలను తొలగిస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ప్రణాళికను వేగవంతం చేశారు. రోజుకు 8 గంటల పనిస్థానంలో 12 గంటల పనిదినం చేయాలంటున్నారు. 100 మంది కార్మికులు ఉన్న పరిశ్రమలలో కార్మికులను తొలగించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. కొత్త లేబర్ కోడ్ ప్రకారం ఆ సంఖ్యను 300లకు పెంచారు. అంటే 300 లోపు కార్మికులు ఉన్న పరిశ్రమల యజమానులు తమ ఇష్టానుసారం కార్మికులను తొలగించుకోవచ్చును. ఉద్యోగ భద్రతలేని కార్మికులు తమ జీతభత్యాల బేరసారాలలో ఓడిపోవడం ఖాయం. అంతే కాదు ఇప్పటివరకు పరిశ్రమలలో ప్రమాదాలకు యజమానులు బాధ్యులుగా ఉన్నారు. అలాంటి చట్టాలు ఉన్నా ప్రమాదాలు ఎక్కువగానే జరుగుతున్నాయి. అయినా యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకున్నా దాఖలాలు లేవు. కానీ రేపటి లేబర్ కోడ్ ప్రకారం ప్రమాదాలకు కార్మికులను కూడా బాధ్యులను చేస్తున్నారు. ప్రమాదానికి కార్మికుడు లేదా కార్మికులు బాధ్యులని తేలితే అట్టి కార్మికులపై చర్యలు ఉంటాయి. 10వేల రూపాయిలు ఫెనాల్టీ విధించవచ్చు. ఇకపై యజమానులు ఎప్పుడు ప్రమాదాలకు బాధ్యత వహించే పరిస్థితి రాదు. ప్రతి పారిశ్రామిక ప్రమాదానికి కార్మికులను బాధ్యులుగా చేసి దోషులుగా నిలబెట్టడం నిత్యకృత్యం అయిపోతుంది. ఇలాంటి కార్మిక వ్యతిరేక నాలుగు స్మృతులలో (కోడ్‌లలో) మిగిలిన మూడు బిల్లులను సెప్టెంబర్ 22న పార్లమెంటులో ప్రతిపక్షాలు లేకుండానే మోదీ ప్రభుత్వం ఆమోదించింది. రైతు వ్యతిరేక వ్యవసాయ బిల్లులను ఎలా అప్రజాస్వామికంగా, నిరంకుశంగా ఆమోదించుకున్నారో అదే పద్ధతిలో లేబర్ కోడ్‌లను ఆమోదించడానికి బిజెపి ప్రభుత్వం సన్నాహాలు చేసుకుంటున్నది. కరోనా పేరుతో కార్మిక చట్టాల సస్పెండ్ కు రాష్ట్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల బలవంతపు రిటైర్మెంట్‌కు చట్టాలు తెస్తున్నారు. ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయకపోగా ఉన్న ఉద్యోగులను ఇలా ముందస్తు రిటైర్మెంట్ పేరుతో ఇళ్లకు సాగనంపడానికి చట్టాలు చేస్తున్నారు.

రైతులను కార్పొరేట్లు దోచుకునేందుకు వీలుగా రెండు ఆర్డినెన్సులను 20-9-2020న రాజ్యసభలో కూడా ఆమోదించారు. రైతాంగం, ప్రతిపక్ష పార్టీలు ఎంతగా నిరసన వ్యక్తం చేసి, ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. మూజువాణి ఓటుతో ఆర్డినెన్సులను పాస్ చేయించుకున్నారు. కార్పొరేట్లకు రైతులను బందీలుగా చేయడానికే ఈ వ్యవసాయక బిల్లులు తెచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఉంటే కూడా వాటి ప్రకారం కొనే నాధుడే లేదు. మద్దతు ధరలను అందించాల్సిన ప్రభుత్వం వ్యాపారస్తుల దోపిడీని అరికట్టకుండా చోద్యం చూస్తున్నది. మరి ఇప్పుడు వ్యవసాయక బిల్లుల ప్రకారం రైతు పంటకు రైతే ధర నిర్ణయించుకునే హక్కును ఈ బిల్లులు కల్పిస్తాయని అంటున్నారు. ఒక బలమైన క్రూరమృగం లాంటి కార్పొరేట్ శక్తులకు లేగదూడలు వంటి రైతులకు సమాన పోటీ అంటూ ప్రభుతం మోసపు మాటలు చెపుతున్నది. సమానమైన ఆటస్థలం అంటూ బక్కరైతును, బలిసిన కార్పొరేట్ కు పోటీ పెట్టి రైతులను కార్పొరేట్లకు ఆహారంగా మోడీ ప్రభుత్వం అందించపూనుకున్నది.

నూతన విద్యా విధానం పేరుతో విద్యా ప్రైవేటీకరణ చేస్తున్నారు. సామాజిక విద్యను దూరం చేస్తూ విద్యా కాషాయికరణకు పునుకుంటున్నారు. రిజర్వేషన్లను దూరం చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాష్ట్రాల హక్కులను హరిస్తూ మోడీ ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సంస్కరణల బిల్లు-2020 మొత్తం విద్యుత్ రంగాన్ని కార్పొరేటీకరించడానికే. పేదలకు, రైతులకు ఇస్తున్న సబ్సిడీలను రద్దుచేయడమే దీని ప్రధాన లక్ష్యం. అలాగే సహజవాయువు, డీజిల్, పెట్రోల్ కంపెనీలతో పాటు విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా ప్రైవేటీకరించి కార్పొరేట్లకు అప్పగిస్తుంది.

కేంద్ర ప్రభుత్వానికి గత ఏడాది 13,500 కోట్ల రూపాయాలను డివిడేండ్లుగా అందజేసిన ఎల్.ఐ.సితో పాటు ఆదాయాలు ఆర్జిస్తున్న రైల్వే, ఇస్రో, కోల్, గ్యాస్, పెట్రోలియం వంటి 33 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మకానికి అంతర్జాతీయ విఫణిలో పెడుతున్నారు. రైల్వే ప్రవేటీకరణను దృష్టిలో ఉంచుకొని ప్రయివేటు సంస్థలకు కోట్ల లాభాలను ముందస్తు గ్యారంటీ చేయడానికి ఢిల్లీ,ముంబాయి వంటి నగరాలలో రైల్వే ట్రాకుల వెంబడి ఉండే మురికి వాడలను తొలగించుటకు సుప్రీంకోర్టు తీర్పు పేరుతో ప్రభుత్వాలు రంగం సిద్ధం చేస్తున్నాయి. మహా నగరాలలో భూముల ధరలకు రెక్కలు రావడంతో మురికి వాడల బడుగు జీవులకు జీవన్మరణ సమస్యగా మారింది. ఒక పథకం ప్రకారం పదవీ విరమణకు ఒక్క రోజు ముందు సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్ మిశ్రా 48,000 వేల కుటుంబాలు ఉన్న మురికి వాడలను తొలగించాలని తీర్పు ఇవ్వడం కార్పొరేట్ల కుట్ర అనడానికి సందేహ పడనక్కరలేదు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ, సహజ న్యాయానికి విరుద్ధమైన తీర్పులు బిజెపి ప్రభుత్వంలో ఎక్కువ కావడం చూస్తున్నాము. కాశ్మీరులో 370 ఆర్టికల్ రద్దుపై కానీ, ఆ రాష్ట్రంలో మిస్సింగ్ కేసులపై దాఖలు చేసిన హెబిబియస్ కార్పస్ పిటీషన్లను నెలలు తరబడి వాయిదాలు వేయడం న్యాయవిరుద్ధమే. ఈ రోజుకి సంవత్సరం దాటినా కాశ్మీరు రాష్ట్రం మొత్తం నిర్బంధ శిబిరంగా ఉంది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి లాంటివారు ఇంకా నిర్బంధంలోనే ఉన్నారంటే ప్రభుత్వ ఫాసిస్టు పోకడలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రభుత్వం యొక్క ఈ విధానాలను వ్యతిరేకించే శక్తులపై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారు. బెయిల్స్ రాకుండా చేసి జైళ్ళలో మగ్గబెడుతున్నారు. భీమాకోరెగావ్ కేసు ఉదంతం, తాజాగా ఢిల్లీ అల్లర్ల కేసులో బాధితులను, సిఎఎ, ఎన్.ఆర్.సి ఉద్యమకారులను ఇరికించడం ఇందుకు తాజా ఉదాహరణ. భీమాకోరేగావ్‌లో దళితుల సభపై ఆరెస్సెస్ మూకలు దాడి చేసి ఇద్దర్ని చంపి, మొత్తం దుకాణాలను , దళితుల ఇండ్లను ధ్వంసం చేస్తే ఆ ఆరెస్సెస్ దుండగులపై కేసు పెట్టలేదు సరిగదా కోరేగావ్ సభలో వక్తలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇచ్చినందున అవతలి వారు రెచ్చిపోయారని ఉపన్యాసం ఇచ్చిన నాయకులపై కేసులు పెట్టారు. అక్కడితో ఆగకుండా మోదీపై హత్యాయత్నం అనే కుట్రను జతపర్చి ఈ కేసును విస్తరించి పదుల సంఖ్యలో మేధావులను,రచయితలను, కళాకారులను అరెస్టు చేసి నల్లచట్టం ఉపాను మోపి సంవత్సరాల తరబడి బెయిలు రాకుండా నిర్బంధంలో ఉంచుతున్నారు. మరో ఉదంతం ఢిల్లీ అల్లర్ల కేసు. ఇందులో కూడా భీమాకోరేగావ్‌లో అమలు చేసిన కుట్ర పద్ధతిని ప్రభుత్వం అనుసరిస్తున్నది. మార్చినెలలో ఢిల్లీలో జరిగిన అల్లర్లలో హిందుత్వ మూకలు ఎలా స్వైర్య విహారం చేసాయో సోషల్ మీడియాతో పాటు ప్రధాన మీడియాలో కూడా చూసాము. అలాంటి ఆరెస్సెస్ శక్తులకు కొందరు పోలీసులు ఎలా సహకారం అందించారో కూడా చూపించారు. ఢిల్లీ అల్లర్లకు కారణమైన అసలు దోషులను మోదీ, అమిత్షా ద్వయం బాహాటంగా వదిలేసింది. కరోనా లాకుడౌను కాలాన్ని అవకాశంగా తీసుకొని బాధితులనే నేరస్థులుగా చిత్రించి అరెస్టులు చేస్తున్నారు. ముఖ్యంగా పౌరసత్వం ప్రశ్నార్థకం చేసిన ఎన్.ఆర్.సి, సి.ఏ.ఏ వ్యతిరేక ఉద్యమ నాయకులను టార్గెట్ చేసుకొని వారిని ఢిల్లీ అల్లర్ల కేసులలో ఇరికిస్తున్నారు.

ఈ కరోనా కాలంలో పై నిర్బంధ చర్యలు సాగిస్తూనే మరో వైపు

( మిగతాది 4వ పేజీలో )

# వ్యవసాయాన్ని కార్పొరేట్ల నుండి కాపాడండి! రైతాంగాన్ని రక్షించండి!

**రైతాంగం ప్రజా ప్రతినిధులైన పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సభ్యులు,**
**జిల్లా, మండల పరిషత్ సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు ఎ.ఐ.కె.ఎస్.సి.సి. విజ్ఞప్తి!**
**కంపెనీలకు వ్యవసాయాన్ని కట్టబెట్టే మోడీ ప్రభుత్వ 3 ఆర్డినెన్సులు 1) పంటల కొనుగోళ్లకు కార్పొరేట్లకు స్వేచ్ఛా వాణిజ్యం, 2) కంపెనీలకు కంట్రాక్టు వ్యవసాయం, 3) వ్యవసాయోత్పత్తుల నిల్వలపై పరిమితి రద్దు: వ్యవసాయదారులపైనా, గృహ వినియోగదారులపైనా ఛార్జీల భారం పెంచే కేంద్ర విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలి!**

## పార్లమెంటు సమావేశాలు 14.9.2020న ప్రారంభమవుతున్న సందర్భంగా ఆందోళనా కార్యక్రమాలు

**సెప్టెంబర్ 10 నుండి గ్రామాలలో సభలు, సమావేశాలు, మండల, డివిజను కేంద్రాలలో ధర్నాలు, 14న జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నాలు, పార్లమెంటు దగ్గర జంతర మంతర్ వద్ద ధర్నా, రైతు వ్యతిరేక కేంద్ర ఆర్డినెన్సులు, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లుల ప్రతులను కార్యక్రమాలలో తగుల బెట్టండి!**
**ప్రజా ప్రతినిధులకు మెమోరాండం యిచ్చి, ప్రకటనలు చేయించండి!**

దేశం ఒక వైపున కరోనా మహమ్మారినీ, మరోవైపున దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక సంక్షోభంలోకి అంతకంతకూ కూరుకు పోతున్న స్థితిని ఎదుర్కొంటున్న అసాధారణ స్థితిలో వుంది. దేశానికి జీవనాధారంగానూ, ఆశాకిరణంగానూ వున్న వ్యవసాయ రంగం, ముఖ్యంగా రైతాంగంపై మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరిట పెద్ద ఎత్తున దాడిని ప్రారంభించింది. "రైతాంగం ఆదాయం పెంచే" పేరిట, వ్యవసాయాన్ని కార్పొరేట్ల దోపిడీకి గేట్లు బార్లా తెరవటానికి పూనుకుంది. సెప్టెంబర్ 14న ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో 3 ఆర్డినెన్సులను ఆమోదించబోతోంది. రైతాంగం అత్యంత ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కోబోతున్నది. కార్పొరేట్ల నుండి "వ్యవసాయాన్ని కాపాడండి, రైతాంగాన్ని రక్షించండి" అనే నినాదంతో ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టాలని రైతాంగం, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న తదితర శ్రమజీవులందరికీ, ప్రజా ప్రతినిధులందరికీ ఎ.ఐ.కె.యస్.సి.సి పిలుపు నిస్తోంది.

ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం, పరిశ్రమలకు ముడిసరుకులు అందిస్తున్న వ్యవసాయరంగం సంక్షోభంలో వుంది. కోవిడ్-19, లాక్ డౌన్ల వల్ల పరిస్థితి మరింతగా దిగజారింది. మార్కెట్లు మూతబడ్డాయి. ఎగుమతులు స్తంభించి పోయాయి. వీటికి తోడు, వడగండ్ల వాన, అకాల వర్షాలు. ప్రభుత్వం సేకరించినవి మినహా, మిగిలిన పంటల ధరలు తగి, నష్టపోయాయి. నష్టపోయిన వారిని ఆదుకొనుటకు ఏ ప్రభుత్వమూ పూనుకోలేదు. ఆర్భాటంగా ప్రకటించిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీలో మోడీ మొండి చేయి చూపించాడు. కరోనా మహమ్మారిని అవకాశంగా తీసుకుని, కార్పొరేట్లకు వ్యవసాయాన్ని కట్ట బెట్టటానికి 3 ఆర్డినెన్సులు కేంద్రం తెచ్చింది. విద్యుత్ పంపిణీని ప్రైవేటుపరం చేసే కేంద్ర విద్యుత్ బిల్లును తెచ్చింది. ఒక వైపున కరోనా విపత్తు అంతకంతకూ పెరుగు తుండగా, అందుకవసరమైన చర్యలు తీసుకోకుండా, వ్యవసాయరంగాన్ని ప్రత్యేకంగా రైతాంగాన్ని కార్పొరేట్ రంగానికి దారాదత్తం చేయటానికి పెద్ద ఎత్తున దాడిని ప్రారంభించింది. ఇది రైతాంగానికి పెనంపై నుండి పొయ్యిలో పడేసినట్లుగా మారుతోంది.

### రైతుల నోట్లో మట్టి కొట్టు - కార్పొరేట్లకు కట్ట బెట్టు

" భారత దేశం స్వావలంబన (ఆత్మనిర్భర్ భారత్)లో భాగంగా రైతుల ఆదాయాన్ని పెంచటానికి" వ్యవసాయ రంగంలో సంస్కరణలలో భాగంగా మోడీ ప్రభుత్వం 3 ఆర్డినెన్సులు-1) వ్యవసాయ మార్కెటు కమిటీల చట్టం నిర్వీర్యం చేస్తూ, రైతులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం యిచ్చే పేరిట పంటల కొనుగోలుకు బహుళజాతి సంస్థలు, భారత బడా కార్పొరేట్లకు అవకాశం కల్పించింది. ఇది వ్యవసాయ పంటల కొనుగోలుపై కార్పొరేటురంగ గుత్తాధిపత్యం ఏర్పడి, వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. కార్పొరేట్ల దోపిడికి హద్దు వుండదు. పైగా, ఇదంతా రైతు ఆదాయం పెంచటానికేనని చెప్పటం, "తాటి చెట్టు ఎందుకు ఏక్కావు అంటే, దూడ మేత కోసం అన్నట్లుగా వుంది. " దీనిలో కనీస మద్దతు ధరలకు కొనాలనే హామీ లేనందున రైతులకు రక్షణ లేదు. గత ఖరీఫ్, రబీలలో అన్ని పంటల ధరలు మార్కెట్లో కనీస మద్దతు ధరల కంటే బాగా తగ్గాయి. ఈ విధానం అమలు జరిగిన సామ్రాజ్యవాద దేశాలన్నింటిలో చిన్న, సన్నకారు, మధ్య తరగతులు నాశనమయ్యారు. 2) కంపెనీలతో మధ్యవర్తుల ద్వారా కాంట్రాక్టు వ్యవసాయం రైతాంగం పాలిట వినాశకరంగా మారుతుంది. రైతు యిష్టం వచ్చిన పంట కాకుండా, కార్పొరేట్లు నిర్దేశించిన వారికి లాభం వచ్చే పంటలు పండించాలి. చివరికి, ప్రజలు, జంతువులు, పక్షులు, తదితర జీవరాశి జీవితాలకూ, ఆరోగ్యాలకూ ప్రమాదం కలిగించే, పర్యావరణాన్ని విధ్వంసం చేసే జన్యు మార్పిడి (జి.యం.) పంటలు పండించాల్సి వస్తుంది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ యంత్రాలు, వారే సరఫరా చేస్తారు. తిరిగి పంటలు వారికే అమ్మాలి. రైతు నిస్సహాయ స్థితిని వుపయోగించుకొని, ఒప్పందంలో బేరసారాలలో కంపెనీలదే పైచేయి. ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలు సోకి నాణ్యత లోపించినా, ధర నిర్ణయంలో కంపెనీలదే యిష్టారాజ్యం. కంపెనీలతో కంట్రాక్టుల వల్ల, ప్రపంచంలో చేదు అనుభవాలే కోకొల్లలు. 3) అత్యవసర సరుకులు - ఆహార ధాన్యాలు, పప్పులు, వంట నూనెగింజలు, నూనెలు, చక్కెర, ఆలుగడ్డలు, ఉల్లిపాయలపై పరిమితిని రద్దు చేసింది. కంపెనీలు, ఎగుమతిదార్లు పెద్ద ఎత్తున పంటలను మార్కెట్లో కుమ్మక్కు అయ్యి తక్కువ ధరలకు కొని, పెద్ద ఎత్తున నిల్వచేసి, తర్వాత కృత్రిమంగా ధరలు పెంచి, దోచుకుంటారు. ఇది దొంగ నిల్వలు పెంచుకోటానికీ, బ్లాక్ మార్కెటింగుకూ చట్టబద్ధత కల్పిస్తుంది. పై 3 ఆర్డినెన్సుల వల్ల, కనీస మద్దతు ధరల విధానము, ప్రభుత్వ సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థల రద్దుకు దారి తీస్తుంది. ఒక వైపున గిట్టుబాటు ధర లభించక రైతాంగం, మరోవైపున ధరలు పెరిగి, వినియోగదారులూ నష్టపోతారు. పంటల మార్పిడి జరిగి, దేశంలో ఆహార సంక్షోభం తీవ్రమయ్యే ప్రమాదం వుంది.

వాస్తవంగా, వ్యవసాయం రాష్ట్రాల పరిధిలో వున్నప్పటికీ, రాష్ట్రాలతో సంబంధం లేకుండానూ, కనీసం సంప్రదించకుండానూ వీటిని కేంద్రం విడుదల చేసింది. అంతేకాక, పార్లమెంటులో కూడా చర్చించలేదు.

### ప్రజలపై భారం - కార్పొరేట్లకు వరం

సమాజ జీవితంలో విద్యుత్ ఒక తప్పనిసరి అవసరంగా మారింది. విద్యుత్ ఉత్పత్తి యిప్పటికే ప్రైవేటు పరమైంది. ఇప్పుడు సరఫరా, పంపిణీలను కూడా ప్రైవేటు పరం చేయటానికి కేంద్రం విద్యుత్ సవరణ

(తరువాయి 30వ పేజీలో)

(29వ పేజీ తరువాయి )

బిల్లును తెచ్చింది. దీనివల్ల, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రద్దు అయి, మీటర్లు వస్తాయి. స్లాబుల పద్ధతి రద్దయి, ఛార్జీలు ఎక్కువగా పెరుగుతాయి. దీనివల్ల, వ్యవసాయరంగంతో సహా, అన్ని తరగతుల గృహ వినియోగదారులపై చాలా ఎక్కువగా భారం పడుతుంది. కేంద్రం విధానం అనుసరించి, అందరికీ ఒకే విధంగా ఛార్జీలు వుండాలి. పరిశ్రమలకు యూనిట్ రేటు తగ్గి, క్రాస్ సబ్సిడీలు క్రమంగా రద్దు అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ నగదు బదిలీ ద్వారా వ్యవసాయదారులు, గృహ వినియోగదారులకు ముందుగానే అంచేయాలి. అందువల్ల పై 3 ఆర్డినెన్సులు, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని కోరుతూ గ్రామ, మండల, జిల్లా ప్రజా పరిషత్లు, రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాలు ఆమోదించాలి. ఇందుకు ప్రజా ప్రతినిధులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**గిట్టుబాటు ధరలు – మోడీ మహా మోసం**

వ్యవసాయ రంగంలో సంక్షోభానికి గిట్టుబాటు ధర లభించక పోవటమే మూల కారణంగా పేర్కొని, మొత్తం ఉత్పత్తి ఖర్చులపై +50 శాతం అదనంగా మద్దతు ధర సి2+50 గా నిర్ణయించాలని 2006 సం.లో యం.యస్. స్వామినాథన్ నాయకత్వాన " వ్యవసాయదారుల కమీషను " సిఫారసు చేసింది. దీనిని నాడు అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం అమలు చేయలేదు. బీజేపీకి ఓటు వేసి, అధికారంలోకి తెస్తే, స్వామినాథన్ కమీషను సిఫారసు అమలు చేస్తామని తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొని మోడీ ప్రచారం చేశాడు. 2018 నుండి అమలు చేస్తున్నట్లుగా ప్రచారం సాగిస్తున్నారు. వాస్తవంగా మోడీ ఉత్పత్తి ఖర్చుల నుండి కొన్నింటిని తగ్గించి, సి2+50 కాకుండా ఎ2+ఎఫ్ఎల్+50ని అమలు చేస్తున్నారు. ఇది మోడీ రైతాంగాన్ని చేస్తున్న మహామోసం. ఉదా: 2020-21 ఖరీఫ్‌లో 1 క్వింటల్ వరిధాన్యం ఉత్పత్తికి రూ. 2529లు ఖర్చు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసి, కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ అంచనాకు 50 శాతం కలిపితే, 1 క్వింటల్ రూ. 3784 వుండాలి. అయితే, కేంద్రం రూ. 1886లు మాత్రమే నిర్ణయించుట వల్ల, రూ. 1896లు, 1 ఎకరాకి (20క్విం.గా అంచనా వేస్తే) దాదాపు రూ. 40 వేలు నష్టపోతున్నాడు. అంతేకాక, యం.యస్.పి. నిర్ణయించుటకు ఏర్పర్చిన 12 ప్రాతిపదికలు హేతు విరుద్ధంగా వున్నాయి. పారిశ్రామిక సరుకులపై ప్రభావం, సాధారణ ధరలపై ప్రభావం, జీవన ప్రమాణంపై ప్రభావం, ప్రజా పంపిణీ సరుకుల ధరలపై ప్రభావం – వీటికీ యం.యస్.పీకీ సంబంధం ఏమిటి? ఉత్పత్తి ఖర్చులతో సంబంధం లేకుండా, యం.యస్.పీ.ని తక్కువగా నిర్ణయించుట జరుగుతోంది. మద్దతు ధరలు నిర్ణయించే విధానాలు పరిశీలనకు ఏర్పరచిన రమేష్ చంద్ కమిటీ, లోపాలను ఎత్తి చూపి చేసిన 23 సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. సామ్రాజ్యవాద దేశాల సంస్థ (ఓఈసీడీ), భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధనా సంస్థ (ఐసీఆర్ఐఈఆర్)లు 2000-2016 సం.ల మధ్య భారత వ్యవసాయాన్ని పరిశీలించి, 17 సం. కాలంలో రూ. 45 లక్షల కోట్లు భారత రైతాంగం – ఏడాదికి రూ. 2.64 కోట్లు ప్రభుత్వాల విధానాల వల్ల నష్టపోయిందనీ, దేశం రైతాంగానికి కాక, రైతాంగమే దేశానికి 14 శాతం నెగటివ్ సబ్సిడీ యిస్తున్నారనీ, 2018లో యిచ్చిన నివేదికలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాద దేశాలలో (ఓఈసీడీ) దేశాలు 2018 సం.లో 246 బి. డాలర్లు (రూ. 1845 లక్షల కోట్లు) సబ్సిడీగా సగటున 40 శాతం యిచ్చాయి. జపాను 65 శాతం, యూరపు యూనియన్ 49 శాతం సబ్సిడీగా యిస్తోంది. ఇంత భారీగా సబ్సిడీ యిస్తున్న దేశాలతో, మన రైతాంగం ఎలా పోటీ పడుతుంది? పై దేశాలలో ఉత్పాదక రేటు 2,3 రెట్లు ఎక్కువగా వుంది. అంతేకాక, దేశంలో 1970-2015-45 సం.ల కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు 120-150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల జీతాలు 280-320 రెట్లు పెరగగా, గోధుమ, వరిధాన్యం ధరలు 19 రెట్లు మాత్రమే పెరిగాయి. గత 10 సం.ల కాలంలో రైతుల ఆదాయాలు పెరగలేదు. అతి తక్కువ జీతం వచ్చే అటెండర్ నెల జీతంలో మూడో వంతు కూడా రైతుల సగటు నెల ఆదాయం లేదు. రైతులకు గిట్టుబాటు మద్దతు ధర కనీస ఆదాయం వచ్చేటట్లుగా నిర్ధారించుట చట్టబద్ధ హక్కుగా వుండాలి. వ్యవసాయ పంటలన్నింటికీ నిర్ణయించే న్యాయమైన ధర మార్కెటులో పొందే హక్కు వుండాలి. యం.యస్.పీ. కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయుట నేరంగా పరిగణించాలి.

**పంటలకు నష్టపరిహారం – పాలక వర్గాల మొండి చేయి**

"మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు"గా, సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగంపై "లాక్ డౌన్" పిడుగులా పడింది. కూరగాయలు, పండ్లు, పూలు, పాలు, కోళ్లు, చేపలు, తదితర రంగాల రైతులు మార్కెటు సౌకర్యం లేక నష్టపోయారు. అంతేకాక, అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల నష్టపోయారు. ప్రభుత్వం సేకరించినవి మినహా, మిగిలిన పంటల ధరలు తగ్గాయి. ఆ విధంగా దేశంలో కనీసం రూ. 2 లక్ష కోట్లు నష్టపోయారని అంచనా. నష్టపోయిన రైతులను ఆదుకొనుటకు ఏ ప్రభుత్వమూ పూనుకోలేదు. ఆర్భాటంగా ప్రకటించిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీలో మోడీ మొండి చేయి చూపించాడు.

**పోడు భూముల నుండి గెంటివేతను ఆపాలి! 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు యివ్వాలి!**

అటవీ ప్రాంతాలలో ఆదివాసీలు, సాంప్రదాయంగా నివాసం వుంటున్న ఆదివాసేతరులు సాగు చేసుకుంటున్న భూములు 10 ఎ. వరకు పట్టాలు యివ్వాలని 2006 ఎఫ్ఆర్ఏ నిర్దేశిస్తోంది. చట్టం చేసి, 14 సం?లు దాటినప్పటికీ, దేశంలో ఎక్కడా సక్రమంగా అమలు జరుగలేదు. అనేక చోట్ల, హక్కు పత్రాలు యిచ్చిన భూముల్లోకి కూడా సాగు చేయనీయకుండా అడ్డుకుంటూ, తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. లక్షలాది ఎ.ల సాగు భూములకు హక్కు పత్రాలు యివ్వకుండా హరితహారం, లేక "కాంపా" చట్టం ఏదో ఒక పేరున గెంటి వేయటాన్ని ఆపు చేసి, సాగు చేసుకుంటున్న భూములన్నింటికీ హక్కు పత్రాలు యివ్వాలి.

**ఉపాధి హామీ పథకం క్రింద పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి!**

వ్యవసాయం సంక్షోభంలో వుండి, పని దినాలు తగ్గిన నేపథ్యంలో వ్యవసాయ కూలీలు, సన్న, చిన్న కారు రైతులకు పని దినాలు కల్పించి వీరిని ఆదుకొనుటకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం (మగ్రేగా) ప్రజల పోరాటాలు, వత్తిడి ఫలితంగా 2006లో ప్రారంభమై, గత 14 సం?లుగా అమలు జరుగుతోంది. దీని ద్వారా కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని నిర్దేశించారు. అయితే, ఏడాదికి సగటున 50 శాతం కూడా పని కల్పించలేదు. 1 రోజుకు వేతనం రూ.202కు యిటీవల కేంద్రం పెంచింది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తున్న కనీస వేతనాల కంటే, 25 నుండి 100 శాతం వరకు తక్కువగా వుంది. గ్రామాలలో కూలీలకు తోడు, కోట్లాది మంది వలస కార్మికులు తిరిగి వచ్చారు. అందువల్ల, పని దినాలు ఏడాదికి 200కు పెంచాలి. ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం అమలు చేయాలి. కచ్చా ఇళ్లు కల వారందరికీ, నీరు, గ్యాస్, విద్యుత్, మరుగుదొడ్డి సౌకర్యాలతో పక్కా ఇళ్లు అందరికీ 2022 వరకు నిర్మిస్తామని 2015 సం.లో మోడీ ప్రకటించాడు. రాష్ట్రంలో కేసీఆర్ వాగ్దానం చేసిన రెండు పడక గదుల ఇళు పగటి కలగా వున్నాయి. రాష్ట్రంలో 2014లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో 12,22,039 కుటుంబాలు ఇళ్లు లేనివి లేక, పక్కా ఇళ్ల లేనివి వున్నాయని తేలింది. కేసీఆర్ గద్దెనెక్కిన తర్వాత ఒక్క కుటుంబానికి కూడా ఇంటి స్థలం ఇవ్వలేదు. కనుక ఇళ్ల నిర్మాణాన్ని పీయం ఆవాస్ యోజన పథకంతో జోడించి పూర్తి చేయాలి. గ్రామీణ శ్రామికులకు ఉపాధి కల్పించి, ఆదాయాలు పెంచటానికి వ్యవసాయాధార పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పాలి. ఇది రైతుల ఆదాయం పెరగటానికి కూడా తోడ్పడుతుంది.

(తరువాయి 31వ పేజీలో)

(32వ పేజీ తరువాయి)

బ్రిటీష్ వలసవాదుల నుండి, భారత పాలకవర్గాలకు అధికార మార్పిడి జరుగుతున్న నేపథ్యంలో కొత్త రాజ్యాంగం ద్వారా దళితుల ప్రయోజనాలు సాధించడానికి కాంగ్రెస్‌తో సహకార వైఖరిని ఎంచుకున్నాడు. అప్పటికే దళితులలో గణనీయమైన పలుకుబడి కలిగిన అంబేద్కర్‌ను రాజ్యాంగ ముసాయిదా సంఘానికి ఛైర్మన్‌గా కాంగ్రెస్ ఎన్నుకుంది. ఆ తరువాత నెహ్రూ మంత్రివర్గంలో ఆయన న్యాయశాఖామంత్రి అయ్యారు. ఆ మంత్రివర్గంలో అంబేద్కర్‌కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. హిందూకోడ్ బిల్లులను ఆమోదించకుండా కాంగ్రెస్‌లో ఫ్యూడల్, అభివృద్ధి నిరోధకశక్తులు అడ్డుకోవడంతో, దానికి నిరసనగా 1951లో అంబేద్కర్ మంత్రివర్గం నుండి వైదొలగారు. ఈ రకంగా కాంగ్రెస్ రాజ్యాంగ ముసాయిదా సంఘం ఛైర్మన్ పదవిని కట్టబెట్టి, అంబేద్కర్ ప్రతిపక్షంలో లేకుండా చేసి, అతని మేధస్సును భారత దళారీ పాలకవర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఉపయోగించుకుంది.

అధికార మార్పిడి తరువాత భారత సామాజిక వ్యవస్థలో అనేక మార్పులు సంభవించాయి. కుల సమీకరణలు గణనీయమైన మార్పులకు లోనయ్యాయి. వలస పాలకులు తీసుకు వచ్చిన జమిందారీ, రైత్వారీ రెవెన్యు సెటిల్‌మెంట్లు, రవాణా, రక్షణ, విద్య, నేర, పౌర చట్టాలు కులవ్యవస్థను ప్రభావితం చేసి, సమాజంలోని దాని పాత్రను మార్చివేసాయి. వలస పాలన అనంతరం వాటి కొనసాగింపుగా జమిందారీ రద్దు చట్టాలు పాక్షికంగా అమలుచేయడం, ప్రజా పోరాటవెల్లువ కొట్టిన దెబ్బలు వలన ఒకప్పటి పైకులాలైన జమిందార్లు, బడా భూస్వాములు కొంత బలహీన పడ్డారు. వారి స్థానంలో శూద్ర కులాలుగా, వ్యవసాయ కులాలుగా వున్న మధ్యస్థ కులాలైన పాటేదార్, మరాఠా, జాట్, యాదవ, వెల్లార్, లింగాయత్, నాయర్, రెడ్డి, కమ్మ, వెలమల నుండి భూస్వాములుగా, ధనిక రైతులుగా బలపడ్డారు. గ్రామీణ ప్రాంతంలో ఒకప్పటి బ్రాహ్మణ, రాజ్‌పుట్/క్షత్రియ, భూమిహార్లతోపాటు వీరు కూడా గ్రామీణ సంపదలో ఎక్కువ భాగాన్ని తమ దోపిడీ పద్ధతుల ద్వారా గ్రామీణ ప్రజల నుండి కొల్లగొడుతున్నారు. అంతేకాకుండా 1960 దశకంలో పాలకులు తీసుకువచ్చిన " హరిత విప్లవం, క్షీర విప్లవం "ల వలన పాత, క్రొత్త భూస్వాములు, ధనిక రైతులు క్రింది కులాల శ్రమను దోపిడీ చేయడం ద్వారా మరింత ధనికులయ్యారు. శ్రమ దోపిడీ ద్వారా పోగుపడిన సంపదను పట్టణాల్లో వివిధ రూపాల్లో పెట్టుబడులుగా కుమ్మరించారు. అలాగే ప్రభుత్వ బ్యాంకుల ద్వారా, పంచాయితీలు, సమితులు, సొసైటీలు, జిల్లా పరిషత్‌ల ద్వారా ఎక్కువ సంపదను కొల్లగొట్టడంలో వీరే అగ్రగణ్యులు. సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే భారత దళారీ పాలకులు అనుసరించిన అభివృద్ధి నమూనా కూడా వీరు మరింత బలపడటానికి తోడ్పడింది. ఈ రకంగా గ్రామీణ ప్రాంతాలలో కొత్తరూపాలలో వైరుధ్యాలు తీవ్రమయ్యాయి. సంక్షోభాలు తీవ్రమయ్యాయి. వామపక్ష, ప్రగతిశీల ఉద్యమాలు బలహీనంగా వున్న చోట పైకులాలు, క్రింది కులాల మధ్య ఘర్షణలుగా వ్యక్తీకరించబడ్డాయి. ఈ వైరుధ్య ప్రతిబింబాలే 1968 తంజావూరులో కీలన్వేణి మొదలుకొని బీహార్‌లో బిల్చీ, మహారాష్ట్రలో మరట్వాడా, ఆంధ్రలో కారంచేడు, చుండూరు, లక్షింపేట వరకు పైకులాల భూస్వామ్య, పెత్తందారీ వర్గాలు దళితులను అణచివేయడానికి అతి కిరాతకమైన దాడులకు పాల్పడ్డాయి. అధికారంలో ఎవరున్నా పైకులాల భూస్వాములకు రక్షణగా కొమ్ముకాసారు. అందుకే ఘటనలకు కారకులైన హంతకులు శిక్షలు లేకుండా తప్పించుకుంటున్నారు.

నేడు అధికారంలో నున్న మనువాద బ్రాహ్మణీయ ఫాసిస్టుశక్తులు ప్రజల మధ్య చీలికలు తీసుకువస్తున్నాయి. దళితులపై, ఆదివాసీలపై, మైనారిటీలపై, మహిళలపై దాడులకు పూనుకుంటున్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన జాతీయోద్యమ ఆకాంక్షలు, ప్రజల ఆకాంక్షలను ఒక మేరకైనా దృష్టిలో పెట్టుకొని ఉనికిలోనికి వచ్చిన భారత రాజ్యాంగాన్ని మార్చి, మనువాద హిందూత్వ రాజ్యాంగ వ్యవస్థగా మార్చడానికి కాషాయశక్తులు పూనుకుంటున్నాయి. ప్రపంచీకరణ ద్రవ్య పెట్టుబడికి కావలి కుక్కలుగా వున్న ఈ మనువాద ఫాసిస్టుశక్తులు దేశ సహజ సంపదలను, ప్రకృతి వనరులను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు టోకుగా, కారుచౌకగా అప్పగిస్తున్నాయి. మరోప్రక్క అర్ధ భూస్వామ్య సంబంధాలను, ఫ్యూడల్ భావజాలాన్ని అన్ని రంగాలలో చొప్పించడానికి పూనుకుంటున్నాయి. వాటికి ఆటంకంగా వున్న ప్రజాస్వామిక వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయి. ఇటువంటి చర్యలను ప్రశ్నిస్తున్న, నిజమైన ప్రత్యామ్నయం, విలువల కొరకు నిలబడుతున్న విప్లవ, ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులను భౌతికంగా నిర్మూలించడం, ఉపా వంటి చట్టాల క్రింద జైళ్ళలో నిర్బంధించడం వంటి దుశ్చర్యలకు పూనుకుంటున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాలలో దళితులపై దాడులు పెచ్చు పెరుగుతున్నాయి. సీతానగరం మండలంముని కోడలి గ్రామ దళితుడు ఇందుగమిల్లి వరప్రసాద్ కు శిరోముండనం చేయడం, మధురపూడి దళిత బాలికను 12 మంది నిర్బంధించి వారాల తరబడి అత్యాచారం చేయడం, చెయ్యేరులో దళితులపై దాడి చేసి కొట్టి చంపడం, అనంతపురం జిల్లాలో భూమి తగాదా లో దళితులను చంపడం, గుంటూరు జిల్లాలో అప్పు తీర్చలేదని ఎస్టీ మహిళను ట్రాక్టర్ తో గుద్ది చంపడం వంటి అనేక ఘటనలు జరిగాయి. కానీ ప్రభుత్వం దోషులను అరెస్టు చేసి శిక్షించడం లేదు.

కావున మనువాద హిందూత్వ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా గరిష్ట స్థాయిలో విప్లవ, ప్రగతిశీల, బహుజనశక్తులు ఐక్యమై విశాల ప్రాతిపదికగా బలమైన ప్రజా ఉద్యమం నిర్మించాల్సిన తక్షణ ఆవశ్యకత వుంది.

***సెప్టెంబర్ 24న జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినం సందర్భంగా అటువంటి ప్రజా ఉద్యమ పునర్నిర్మాణం కొరకు ప్రతినబూనుదాం. అందుకొరకు సెప్టెంబర్ 24 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాపితంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు జరిపాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.***

ఉద్యమాభివందనాలతో

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,**
**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ**

(30వ పేజీ తరువాయి)

## రైతాంగం, కౌలు, పోడు సాగుదారులంతా రైతులే!

రైతాంగం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేసే వారందరినీ వ్యవసాయదారులుగా వ్యవసాయదారుల కమీషను (స్వామినాథన్) నిర్వచించింది. దీనిని 2007 సం.లో పార్లమెంటు ఆమోదించింది. అయితే, భూమిపై పట్టా హక్కు కలిగివున్న వారిని మాత్రమే వ్యవసాయదారులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, రైతు పథకాలు నేడు అమలు చేస్తున్నాయి. రైతాంగానికి వర్తిస్తున్న బ్యాంకుల అప్పులు, పి.యం. కిసాన్, రైతు బంధు, భీమా, నష్టపరిహారం, సబ్సిడీలు, చివరికి ఆత్మహత్యలు జరిగినప్పుడు యిచ్చే పరిహారం, ప్యాకేజి వీరందరికి కూడా అమలు చేయాలి.

– కరోనా సంక్షోభ కాలంలో ఒక్కొక్కరికి నెలకు 15 కి.గ్రా. బియ్యం , 1 కి.గ్రా. నూనె, పప్పు, చక్కెర ఉచితంగా యివ్వాలి. ప్రతి కుటుంబానికి నెలకు రూ. 10,000 ఆర్థిక సహాయం చేయాలి.

– డీజిలుపై పన్నులు తగ్గించి, 1 లీ. సగం ధరకు యివ్వాలి.

కరోనా, ఆర్థిక సంక్షోభాల నుండి దేశాన్ని వ్యవసాయమే ఆదుకొంటోంది. ఈ స్థితిలో దేశం అభివృద్ధి చెందటానికి, దేశ జనాభాలో సగం పైగా వున్న రైతాంగంతో సహా, వ్యవసాయాధారిత ప్రజల ఆదాయం పెంచాలి. సమస్యల పరిష్కారానికీ, దేశాభివృద్ధికీ వ్యవసాయాభివృద్ధి ముఖ్యమైనది. అందువల్ల, పై డిమాండ్ల బలపర్చుట దేశ భక్తులందరి గురుతర బాధ్యత. పై డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ కరోనా జాగ్రత్తలు పాటిస్తూ, విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలి.

**అఖిల భారత రైతాంగ పోరాట సమన్వయ కమిటీ (ఏ.ఐ.కె.ఎస్.సి.సి)**
**ఆంధ్రప్రదేశ్**



# జ్యోతిబాపూలే-సత్యశోధక్ సమాజ్ 148వ ఆవిర్భావదినం సందర్భంగా
# దళితులు, ఆదివాసీలు, మత మైనారిటీలు, మహిళలు, బుద్ధిజీవులపై మనువాద ఫాసిస్టు శక్తులు సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా
# సెప్టెంబర్ 24 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాపితంగా సభలు, ర్యాలీలు జరపండి!

మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లా తోటమాలి కుటుంబంలో 1827లో ఏప్రిల్ 11న జన్మించారు. తరతరాలుగా మనువాద బ్రాహ్మణీయ భావజాలం నిచ్చెన మెట్ల కులవ్యవస్థ రూపంలో క్రింది కులాలపైన, మహిళలపైన జరుపుతున్న వివక్షతను, దాష్టికాన్ని పూలే చిన్నతనం నుండే చూసి చలించిపోయాడు. విద్యార్థిదశ నుండే ఇటువంటి రుగ్మతలపై పోరాడాలని నిర్ణయించుకున్నాడు. అందుకొరకు హిందూ ధర్మశాస్త్రాలను లోతుగా అధ్యయనం చేసాడు. అందులో వున్న అమానవీయమైన కట్టుబాట్లు క్రింద కులాలను, మహిళలను భూమి నుండి, ఇతర హక్కుల నుండి దూరంచేసే దుర్మార్గాలను ప్రచార బృందాలతో పాటల ద్వారా, నాటికల ద్వారా విస్తృతంగా ప్రజల మధ్యకు తీసుకెళ్ళారు. మూఢ విశ్వాసాలను, ఆచారాలను బహిర్గత పర్చడానికి, వాటికి అతీతంగా ప్రజలను సంఘటితపర్చడానికి సత్యశోధక్ సమాజ్‌ను 1873 సెప్టెంబర్ 24న స్థాపించారు. బాలికలకు, దళితులకు విద్యను ప్రారంభించారు. తన సహచరి సావిత్రిబాయిని అందుకు ప్రోత్సహించారు. ఆ క్రమంలో అనేక ఆటంకాలను, అవమానాలను ఎదుర్కొన్నారు. చివరకు హిందూ బ్రాహ్మణీయవాదుల ఒత్తిడితో తండ్రి ఆగ్రహానికి గురై ఇంటి నుండి బహిష్కరించబడ్డారు. అయినప్పటికీ పట్టువదలకుండా చివరికంటా కుల వివక్ష, కులపీడన, హిందూ బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా చివరి వరకూ ధృడంగా నిలబడ్డారు. 1870లలో పశ్చిమ భారతంలో బ్రాహ్మణ హిందూ ఆధిపత్య పునరుద్ధరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పూణే పట్టణం కేంద్రంగా సత్యశోధక్ సమాజ్ పనిచేయడం ప్రారంభించింది. కేవలం కలపీడన, కులవివక్షత వంటి అంశాలకే పరిమితం కాకుండా భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగాన్ని కూడగట్టింది. నూలు మిల్లు యజమానుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులను వారి హక్కుల కొరకు సంఘటితం చేసింది. రైతాంగంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించారు. అందుకొరకు స్వంతంగా భూమిని కొనుగోలు చేసారు. పూలే 1890 నవంబర్ 28న మరణించారు. భారతదేశంలో హిందూధర్మ సూత్రాల అసంబద్ధతను ప్రశ్నించిన చార్వకులు, లోకాయితల వారసత్వాన్ని స్వీకరించి స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రభోధించారు. ఆ రకంగా సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా సాంఘీక పోరాటాలకు గట్టి పునాదుల వేయడంలో పూలే ప్రముఖ పాత్ర పోషించారు. అందుకే ఆ తర్వాత సాంఘీక అసమానతలపైన శంఖారావం పూరించిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ పూలేని తన రాజకీయ గురువుగా ప్రకటించుకున్నారు.

పూలే మరణాంతరం తన అనుచరులు సత్యశోధక్ సమాజ్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళడానికి పూనుకున్నారు. మహారాష్ట్రలో అనేక జిల్లాల్లో భూస్వాములు, వడ్డీవ్యాపారులు, పూజారులు-ఈ ముగ్గురికీ, బహుజనులకు మధ్య వైరుధ్యంగా పేర్కొంటూ అనేక గ్రామాలలో సత్యశోధక్ శాఖలను ఏర్పాటుచేసి బహుజన రైతులను సమీకరించారు. 1919లో సతారలోని బ్రాహ్మణ భూస్వాములపై రైతాంగం తమంతట తాము తిరుగుబాటు చేసారు. గ్రామీణ ప్రాంతాలలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, రైతాంగంలో ప్రజాస్వామిక చైతన్యం రగిలేలా సమాజ్ కృషిచేసింది.

ఈ కాలంలో అప్పటి మద్రాసు రాష్ట్రంలో బ్రాహ్మణ కులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా బ్రాహ్మణేతర ఉద్యమం ముందుకు వచ్చింది. కుల వ్యత్యాసాలు సమసిపోతే తప్పా భారతదేశ రాజకీయాభివృద్ధి సాధ్యం కాదన్న దృక్పధం ముందుకు వచ్చింది. మహిళల చదువు, వివాహాలలో సంస్కరణలు, అంటరానితనానికి వ్యతిరేకంగా, సాంప్రదాయక అసమానతలకు వ్యతిరేకంగా క్రింది కులాలు పెద్దఎత్తున కదిలారు. ఈరకంగా పెరియార్ నాయకత్వంలో బ్రాహ్మణేతర ప్రయోజనాలకే పరిమితం కాకుండా, బ్రాహ్మణీయ హిందూమతం మీద పూర్తిస్థాయిలో దాడిచేసే మిలిటెంట్ ఉద్యమం నడిచింది. అంతేకాకుండా నాస్తిక దృక్పధంతో మతం మీద, మూఢ నమ్మకాల మీద, కులవిభజన, పైకులాలకు హక్కుల మీద మిలిటెంట్ దాడులు చేసారు. తక్కువ కులాల్లో ఆత్మగౌరవం, సమానులమన్న భావనలను మేల్కొలపాలని పెరియార్ కోరుకున్నారు. బ్రాహ్మణేతర ఉద్యమం నడిపినందుకు, సోవియట్ బోల్షివిజాన్ని ప్రచారం చేసినందుకు బ్రిటీష్ వలసపాలకుల అణచితేతకు పెరియార్ గురయ్యారు. పెరియార్ ఆత్మగౌరవ ఉద్యమం ఫ్యూడల్ భూసంబంధాలపై దాడిని ఎక్కుపెట్టి వాటిని మార్చడానికి తనదైన పద్ధతిలో కృషిచేసింది.

మహారాష్ట్రలో 1920లలో అంటరాని వాళ్ళలో అధికశాతం వున్న మహర్ల పునాదిగా స్వతంత్ర దళిత ఉద్యమం ముందుకు వచ్చింది. ఈ ఉద్యమం నుండి ఎదిగివచ్చిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా, సాంఘీక సమానత్వం కొరకు తన జీవితాంతం కృషి చేసాడు. దళితులు తమ ఆత్మగౌరవాన్ని పెంపొందించుకొని, సొంత నాయకత్వం కలిగి వుండాలని ఆశించారు. ప్రగతిశీలశక్తులు, క్రింది కులాల యువకుల సహకారంతో అంబేద్కర్ నడిపిన మహద్ సత్యగ్రహ పోరాటం దళితులలో చైతన్యాన్ని రగిలించడానికి, ప్రేరేపితులను చేయడానికి తోడ్పడింది. పై కులాల వాళ్ళు చెరువును దళితులు ఉపయోగించకుండా కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందారు. అయినప్పటికీ ఆ సందర్భంగా జరిగిన ప్రచారం, ప్రజా సమీకరణ, మనుస్మృతిని తగులబెట్టడం వంటి చర్యలతో సమాజంలో పెద్ద కలకలం సృష్టించింది. ఆ తర్వాత ఆలయప్రవేశం కార్యక్రమాలు, నాసిక్ సత్యాగ్రహాలు సుధీర్ఘకాలం జరిగాయి. అయితే ఇవి విజయవంతం కాలేదు. ఈ అనుభవాలతో హిందూ సమాజాన్ని సంస్కరించలేమని సమానత్వం కొరకు, రాజకీయ హక్కుల కొరకు, రక్షణ కొరకు పోరాటమే శరణ్యమని అంబేద్కర్ భావించారు. అప్పటి నుండి దళితులకు రిజర్వేషన్లు, ప్రత్యేక నియోజకవర్గాలు కోసం ఉద్యమించారు. 1928లో సైమన్ కమీషన్ ముందు తన వాదన వినిపించారు. వలస పాలకులు రాజ్యాంగ సంస్కరణల కొరకు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో దళితుల ప్రతినిధిగా 1930, 1931లలో పాల్గొన్నారు. ఈ కాలంలో గాంధీ – అంబేద్కర్‌ల మధ్య తీవ్రమైన విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత వారి మధ్య రాజీగా పూనా ఒప్పందం జరిగింది. 1930లలో రైతాంగ, శ్రామిక వర్గాల ప్రజా ఉద్యమాలు చోటు చేసుకున్నాయి. స్వరాజ్యానికి మద్దతు ఇచ్చిన ముఖ్యమైన దళిత నాయకులలో అంబేద్కర్ మొదటివారు. స్వతంత్ర కార్మిక పార్టీ (ఐ.ఎల్.పి)ని స్థాపించి 1937లో బొంబాయి రాష్ట్ర శాసనసభలో 14 స్థానాలు గెలిచారు. ఈ కాలంలో విస్తృతంగా సాగిన వర్గపోరాటాలకు దళిత ఉద్యమం దగ్గరై కార్మిక పోరాటాలకు, ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాలకు స్వతంత్ర కార్మిక పార్టీ మద్దతునిచ్చింది. అలాగే అది, 1937 నుండి రెండేళ్ళపాటు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క భూస్వాముల, పెట్టబడిదారుల అనుకూల ధోరణిని బట్టబయలు చేసింది. ఈరకంగా ఐఎల్‌పి కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు దగ్గర అయింది. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా అంబేద్కర్ 1942లో వైస్రాయ్ మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా చేరినప్పటికీ, అధికార మార్పిడి సమయంలో మాత్రం అంబేద్కర్‌ను బ్రిటీష్ వలసపాలకులు విస్మరించారు.

(తరువాయి 31వ పేజీలో)